మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | సోమవారం | 03.08.2026 | సంపుటి : 01 | సంచిక : 212 | పేజీలు : 12 | వెల : 2/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RAJANNA SIRICILLA | MONDAY | 03.08.2026 | Volume : 01 | Issue :212 | Pages : 12 | Cost : 2/- |


Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006

# 4 ఏపీ, ఆస్ట్రేలియా మధ్య ఒప్పందాలు

**ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు**

**లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు**



**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

**1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**
మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని

మిగతా 2లో.

## వికసిత భారత్ కోసం
# డ్రగ్స్‌కు దూరం
.. యువతకు ప్రధాని మోదీ పిలుపు

**వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం**

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు**

**దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని**



**ఢిల్లీ :**
దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు.

మిగతా 2లో.



# యుద్ధానికి బ్రేక్..

**ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్**

**ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్**

**ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు**

**హర్మూజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు**

**ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి**

**అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక**

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి

మిగతా 2లో.

# రాష్ట్రాలకు ఫండింగ్
## ఏపీకి 4,597, తెలంగాణకు 2,370 కోట్లు

**ముందే పన్నుల వాటా నిధులు.. కేంద్రం సర్ప్రైజ్**

**అడగకుండానే లక్ష కోట్లకు పైగా విడుదల**

**ఉత్తరాదికి పెద్దమొత్తంలో దక్కిన నిధులవాటా**

**అత్యధికంగా యూపీకి 19,208, బీహారు 10,845 కోట్లు**




**ఢిల్లీ :**
రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని సర్ప్రైజ్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమేలక్ష్యంగా భారీ ఆర్థిక సాయాన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతోసంబంధం లేకుండా, ఒకేసారి ఏకంగా 71,09,019 కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులురాష్ట్రాలకు అందుతాయి. అయితే, ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పదిరోజుల ముందే ఈ భారీ అడ్వాన్స్ను కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో

మిగతా 2లో.

## వైసీపీ ఎమ్మెల్యే
# విరూపాక్షి అరెస్ట్..

**ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**టీడీపీ కార్యకర్త ఇంటిపై దాడి చేశారన్న ఆరోపణలు**

**ఎమ్మెల్యేతో పాటు మరో 14 మందిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు**

**ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట నిందితుల హాజరు**

**అక్రమ అరెస్ట్ అంటూ వైసీపీ ఆరోపణ.. ఖండించిన ప్రభుత్వం**



2లో.



2లో.

## దేశంలో రుతుపవనాల
# వింత పోకడ..

**ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!**

**దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు**

**జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు**

**పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం**

**ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ**

**ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం**

# తక్కువ ధరకే బియ్యం..

**సామాన్యులకు ఊరటనిస్తూ ప్రభుత్వ బియ్యం అమ్మకాలు**

**విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**రైతు బజార్లు, మిల్లుల్లో కేజీ రూ. 50, రూ. 52కే బియ్యం**

**త్వరలో కందిపప్పు, పామాయిల్ కూడా తక్కువ ధరకే**

2లో.





2లో.

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

**మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు**

**సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్**

**ప్రభుత్వం తరఫున జగన్మాతకు పట్టువస్త్రాలు, బోనం సమర్పణ**

**ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క**

# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

**మొదటిపేజీ తరువాయి**

నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు.
దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.
ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్..

**మొదటిపేజీ తరువాయి**

సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హార్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.
మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

# లష్కర్ బోనాల్లో సీఎం రేవంత్ రెడ్డి..

**మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు**

**హైదరాబాద్**



సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ ఉత్సవాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని, అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన జగన్మాతకు బోనం, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లష్కర్ బోనాల జాతరలో భాగంగా ఆలయానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మహంకాళి అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీఆర్ఎస్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా పాల్గొన్నారు. వారు కూడా అమ్మవారికి పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వీరితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఈ వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆలయ పరిసరాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రాష్ట్రాలకు ఫండింగ్

**మొదటిపేజీ తరువాయి**

మౌలిక సదుపాయాల కల్పన,రోడ్లు, ప్రాజెక్టులు వంటి 'క్యాపిటల్ ఎక్స్ పెండిచర్' పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తుపంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. చేతిలో సరిపడా నిధులు ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి
పనుల్లో మరింత అగ్రెసివ్గా ముందుకెళ్తాయని కేంద్రం భావిస్తోంది.

**యూపీకి అత్యధిక నిధులు!**

కేంద్రం విడుదల చేసిన మొత్తంలో జనాభా, ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా 3 19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బిహార్కు 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 78,010 కోట్లు కేటాయించారు. అలాగే పశ్చిమ బెంగాల్ కు 37,866 కోట్లు, మహారాష్ట్రకు 37,022 కోట్లు లభించాయి.
ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు..
దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్కు 4,597 కోట్లు దక్కగా, తెలంగాణ రాష్ట్రానికి 2,370 కోట్లు కేటాయించారు. కర్ణాటకకు 4,504 కోట్లు, తమిళనాడుకు 4,466 కోట్లు అందాయి. రాజస్థాన్ ఖాతాలో 76,460 కోట్లు, ఒడిశాకు 4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు 7365 కోట్లు, గోవాకు 398 కోట్లు, నాగాలాండ్కు 3524 కోట్లు కేటాయించారు.

**ఏమిటీ ట్యాక్స్ డెవల్యూషన్ ?**

దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో 'ట్యాక్స్ డెవల్యూషన్' అంటారు.
ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్ నిర్వహణకు, ప్రజారోగ్య, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులే ప్రాణాధారం. కాగా, ఆగస్టు 10న యథావిధిగా ఇచ్చే క్రమబద్ధమైన నెలవారీ పన్నుల వాటాను కేంద్రం వేరేగా విడుదల చేయనుంది. ఒకే నెలలో రెండుసార్లు నిధులు అందుతుండటంతో రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులు చాలావరకు తొలగిపోనున్నాయి.

# తక్కువ ధరకే బియ్యం..

**విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ**




రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు, తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ బియ్యం విక్రయాలను ఆదివారం ప్రారంభించింది. విజయవాడలోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు స్వయంగా బియ్యాన్ని అందజేశారు. ఈ పథకం కింద బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ. 52కు, బీపీటీ రా రైస్‌ను కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి ఒక వ్యక్తి 10 కిలోల వరకు బియ్యం కొనుగోలు చేయవచ్చు. బహిరంగ మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ. 65 వరకు పలుకుతున్న ఈ రకం బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ధరకే అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ప్రజలకు కష్టం రాకముందే వారిని ఆదుకునే ప్రభుత్వం మాది. మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించి, సామాన్యుడిపై భారం పడకుండా తక్కువ ధరకే బియ్యం అందించాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తికి రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించి సహకరించడం అభినందనీయం" అని తెలిపారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నూపుర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచ్చితంగా రూపొందించి సహకారం అందిస్తుంది.

**2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం**

రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.

**3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్**

మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

**4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం**

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ) మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.
ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశంలో రుతుపవనాలవింత పోకడ..

**ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!**

**హైదరాబాద్**

దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి.వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది.ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

# వైసీపీ ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్..

**ఆలూరు**

కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీడీపీ కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై అధికార వైసీపీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే బి. విరూపాక్షిని, ఆయన కుమారుడు చంద్రశేఖర్‌ను పోలీసులు శనివారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. ఆయనతో పాటు మరో 13 మందిని కూడా అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారందరినీ ఆదివారం ఆలూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదుట హాజరుపరిచారు.

## అసలేం జరిగింది?

చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో శనివారం రాత్రి టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాడులు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. టీడీపీ కార్యకర్త శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎమ్మెల్యే విరూపాక్షితో సహా మొత్తం 15 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీసుల కథనం ప్రకారం..

వైసీపీ నేత గిరి, టీడీపీ నేతలైన గురునాథ్, శివ, నాగరాజు మధ్య మొదలైన వాగ్వాదం ఘర్షణకు దారితీసింది. గిరి ఫోన్ చేయడంతో ఎమ్మెల్యే విరూపాక్షి సుమారు 10 కార్ల కాన్వాయ్‌తో గ్రామానికి చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలోనే ఆయన అనుచరులు టీడీపీ నేత నాగరాజు ఇంట్లోకి చొరబడి దాడికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన మహిళ సుచిత్రపై కూడా చేయి చేసుకున్నారని, మరో నేత కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారని పోలీసులు తెలిపారు. దళిత వ్యక్తి ఇంటిపై దాడి చేసి, ఆయన భార్యపై చేయి చేసుకున్న ఘటన కావడంతోనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు వివరించారు.

## అక్రమ అరెస్ట్ అంటున్న వైసీపీ

అయితే, ఈ అరెస్టును వైసీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇది కక్షపూరితమైన, అక్రమ అరెస్ట్ అని ఆరోపించారు. తమ పార్టీ నేత గిరి ఇంటిపై టీడీపీ నాయకులే మొదట దాడికి ప్రయత్నించగా, ఎమ్మెల్యే విరూపాక్షి అక్కడికి విచారణకు వెళ్లారని తెలిపారు. ఆ సమయంలో టీడీపీ కార్యకర్తలు రాళ్లు రువ్వడంతో ఎమ్మెల్యే సోదరుడు శ్రీరామకు గాయాలయ్యాయని చెప్పారు. తాము ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు, అర్ధరాత్రి ఎమ్మెల్యేను, ఆయన కుమారుడిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే ఇంటిలోని సీసీటీవీ హార్డ్ డిస్క్‌లను కూడా పోలీసులు తీసుకెళ్లారని వారు పేర్కొన్నారు.

## ఫ్యాక్ట్ చెక్ తో బదులిచ్చిన ఏపీ ప్రభుత్వం

ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అక్రమ అరెస్టు అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యం అని ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన విడుదల చేసింది. "ఎస్సీ వర్గానికి చెందిన ఒక వ్యక్తి ఇంటిపై దాడి చేసి అతని భార్య పై దౌర్జన్యం చేసి ఆమె వస్త్రాలు చించిన కేసులో ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. వాస్తవం ఏమిటంటే.. ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం సంగాల గ్రామంలో ఒక పార్టీ నాయకుడు గిరి (యాదవ్), మరొక పార్టీ నాయకులైన గురునాథ్ (యాదవ్), శివ, నాగరాజు (ఎస్సీ మాదిగ) లను అసభ్య పదజాలంతో మాట్లాడారు. ఎందుకు అలా మాట్లాడావని నాగరాజు ప్రశ్నించినందుకు గిరి ఎమ్మెల్యే విరూపాక్షికి ఫోన్ చేయగా, ఆయన తన అనుచరులతో కలిసి సుమారు 10 కార్లలో అక్కడకు చేరుకున్నారు. వారు నాగరాజు ఇంటిలోకి దౌర్జన్యంగా చొరబడి, ఎమ్మెల్యే సమక్షంలోనే ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. ఈ దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాగరాజు భార్య సుచిత్రపై చేయిచేసుకుని ఆమె నైటీని చింపేశారు. అలాగే వారిని వారించబోయిన రాజశేఖర్, నాగరాజు అన్నపై కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ విషయం తెలుసుకుని పరామర్శించడానికి వచ్చిన స్థానిక నాయకుడు కొండా పురుషోత్తం కారును ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను చికిత్స నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. జరిగింది ఇది కాగా అక్రమంగా పోలీసులు అరెస్టు చేసినట్లు ప్రచారం చేయడం సబబు కాదు" అని ఏపీ ఫ్యాక్ట్ చెక్ వివరించింది.కాగా, ఈ అరెస్టులతో ఆలూరు నియోజకవర్గంలో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

## ప్రజలు ఎన్నుకున్న విరూపాక్షి ఏమైనా ఉగ్రవాదా?: జగన్



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని, 'నారాసుర పాలన'లో అరాచకం పరాకాష్ఠకు చేరిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి చేసిన అధికార పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ, బాధితులైన ప్రతిపక్ష నేతలపైనే హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా, పోలీస్ రాజ్యమా లేక జంగిల్ రాజ్యమా అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు.

## శబరి కొత్తగూడెం గ్రామం గోదావరి ముంపు బాధితులను పరామర్శించిన తెలుగుదేశం పార్టీ బృందం




**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 2.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కొశీద్రరాజుపేట పంచాయతీ శబరి కొత్తగూడెం గ్రామం గోదారి వరదలకు ముంపు అవడం జరిగింది ఆ గ్రామాన్ని ఈరోజు కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో ఈరోజు శబరి కొత్తగూడెం వెళ్లి ముంపు బాధితులను పరామర్శించడం జరిగింది ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ ముంపు అయినా వారికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటది పై అధికారులతో మాట్లాడి నీకు న్యాయం చేసే విధంగా చూస్తామని మీరు ఎవరు అధర్య పడవద్దు చెప్పటం జరిగింది అలాగే హెల్త్ క్యాంపు నిర్వహింసు దగ్గరికి వెళ్లి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడి అందరికీ వైద్యం అందేలా చూడాలని చెప్పటం జరిగింది అలాగే ముంపు బాధితులకు భోజనాలు ఏర్పాట్లు లేకపోవడం వల్ల పై అధికారులతో మాట్లాడి వెంటనే అప్పటి కప్పుడు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు బూతు ఇన్చార్జి బోడ వెంకటేశ్వర్లు కుంజ వెంకటేశ్వర్లు కారం కన్నారావు మొట్టెం శ్రీరామ్మూర్తి నవీన్ గ్రామస్తులు నాయకులు పాల్గొనడం జరిగింది

## గర్భిణీ స్త్రీలకు హాస్పటల్లో అరుణాచలస్వామి ద్వారా అన్నదానం




**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 2.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్, కూనవరం మండలం, జగ్గవరం కాలనీ, సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రం, నందు, గోదావరి వరదలకు 68గ్రామాలకు రహదారి సేవలు కట్ అవిన సందర్భంగా, గర్భిణీ స్త్రీలను వారి ఆరోగ్య సంరక్షణ కు హాస్పటలకు 150మంది గర్భిణీ స్త్రీలను తీసుకురావటం జరిగింది. వారికి ఈరోజు, రేపు,అన్నదానం ,అరుణాచలస్వామి ద్వారా ఏర్పాటు చేయటం. జరిగింది. హాస్పటల్ సూపర్ నెంట్, మహర్షి, తేజ డాక్టర్, జోగారావు, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నోముల రామారావు, బిజెపి సామాజిక కార్య కర్త గేద శ్రీనివాసరావు, పాల్గొని అన్నదానవితరణ చేయటం జరిగింది.

## రాంగోపాల్ పురం తండా నుండి ఎన్ హెచ్ రోడ్డుకి తారు రోడ్డు వేయాలి రామ్ గోపాలపురం తండా గ్రామస్తులు




**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం ఆగస్టు 1.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం రాంగోపాల్ పురం పంచాయతీ రాంగోపాల్ పురం తండా గ్రామస్తులు మా గ్రామానికి 75 సంవత్సరాలు నుండి తారురోడ్డు లేదు ఎన్ హెచ్ రోడ్డు కి రావాలంటే ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు ప్రతి సంవత్సరం గోదావరి వరదలు వస్తే తోటపల్లి గొమ్ముకొత్తగూడెం కాపవరం గోగుబాక సీతాపురం ఫాండవారిగూడెం కుసుమన్ పల్లి బోర్డకుంట నర్సంపేట గ్రామస్తులు అందరూ గోదారి వచ్చినప్పుడు మా గ్రామం రాంగోపాల్ పురం తండా నుండి ఎన్ హెచ్ రోడ్డు వస్తారు కావున మా గ్రామం నుండి ఎన్ హెచ్ రోడ్డు కి తారు రోడ్డు వేయాలని రాంగోపాల్ తండా ప్రజలు అధికారులను ప్రజాప్రతినిధులను కోరుస్తున్నారు

## ఖమ్మంలో లంజా కు వెంకటేశ్వర్లు స్మారక గ్రంథాలయం ప్రారంభించిన మాజీ హైకోర్టు జడ్జి బి చంద్రకుమార్




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** ఖమ్మం నగరం 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ వద్ద అమరజీవి వంజాకు వెంకటేశ్వర్లు స్మారక గ్రంథాలయం లా పర్మ్ ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి చంద్రకుమార్ ఆదివారం ప్రారంభించారు. వారు ప్రసంగిస్తూ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులు కొరకు న్యాయవాదులు పోరాడాలని కోరారు. పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై న్యాయపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులకు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు విఠల్ ప్రసంగిస్తూ వంజాకు వారి కుటుంబం ఈ ప్రాంతంలో 3తరాల వారు నిస్వార్థంగా పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్నారని కొనియాడారు. లా ఫర్మ్ నిర్వహిస్తున్న వంజాకు లక్ష్మీనారాయణ రావు, సతీష్ కుమార్ న్యాయవాదులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సి.పి.ఎం 25వ డివిజన్ రిక్కా బజార్ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు హాజరైనారు కార్యక్రమాన్ని సి.పి.ఎం 25వ డివిజన్ రిక్కా బజార్ కార్యదర్శులు నాగిశెట్టి యాదగిరి, గట్టు గిరి, చల్ల భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా రైసుమిల్లు లు ప్రభుత్వానికి వేలకోట్ల నష్టం



**ప్రజావాణి గరిడేపల్లి 2ఆగస్టు 2026:**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుంచి సేకరించిన ధాన్యం పక్కదారి పట్టించి వేల కోట్లు ప్రభుత్వానికి నష్టం చేకూరుతుంది అని మరియు నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో రైస్ మిల్లులు పుట్టగొడుగుల్లో పుట్టుకొస్తు,అక్రమాలకు పాల్పడుతున్నా అక్రమార్కులకు శిక్ష పడడం లేదని పోనుగోడు గ్రామ ఉప సర్పంచ్ జోగు అరవింద్ రెడీ అన్నారు..ఆదివారం ఆయన మండల కేంద్రం లో విలేకరులతో మాట్లాడుతూ. నేడు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పుట్టగొడుగుల్లా రైస్ మిల్లులు పుట్టకొస్తు వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధాన్యాన్ని పక్కదారి పట్టి స్తున్నాయన్నారు.విజిలెన్స్ దాడుల్లో విలువైన ధాన్యం మాయమవుతున్నట్లు ప్రతిరోజు పత్రికల్లో చూస్తున్నాము, అయినా కానీ నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లులు మాత్రం గెలుస్తూనే ఉన్నాయి ప్రభుత్వం అధికారులు మిల్లులకు పర్మిషన్ నుంచి సమయంలో కచ్చితంగా నిబంధనలు పాటించి అనుమతులు ఇస్తే ప్రభుత్వం ఆ మిల్లులకు ధాన్యాన్ని పంపించే సమయంలో వాటి పూర్వపరాలను పరిశీలించి పంపిస్తే అక్రమాలకు సగం అడ్డుకట్ట చేసిన వారవుతారు కానీ నేడు అది జరగడం లేదు అందువలన ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుంది అక్రమార్కుల తీరు ధాన్యం పక్కదారి : కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ప్రభుత్వం ధాన్యాన్ని మిల్లులకు తరలించి సీఎంఆర్ ఇవ్వకుండా బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నారు. బస్తాల మార్పిడి : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన దాన్యం 40 కిలోల ప్రభుత్వ ధాన్యం బస్తాలను 70 కిలోల బస్తాలకు మారుస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఏదైనా సందర్భంలో లారీలు పట్టు పడితే తాము ట్రేడింగ్ చేసుకునేందుకు రైతులతో కొనుగోలు చేశామని చెబుతూ బయటపడుతున్నారు. నిఘా లోపం :అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కొన్ని మిల్లులు అధికారకంగా వెలుస్తున్నాయి .

# గ్యాస్ సిలిండర్ పై అదనపు వసూళ్ళు

● డెలివరీ చార్జి రూ. 50కి పెంపు



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 2, ప్రజావాణి:** వంట గ్యాస్ వినియోగదారులు పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతుండగా సిలిండర్లు సరఫరా చేసే డెలివరీ బాయ్స్ అదనపు దోపిడీతో మరింత ఆందోళన చెందుతున్నారు. మార్కెట్ లో వంట గ్యాస్ సాధారణ స్థాయిలో ఉన్న సమయంలో ఒక్కో సిలిండర్ డెలివరీ చేసేందుకు రూ. 25 వసూలు చేసేవారు. ప్రస్తుతం దాన్ని 50 కి పెంచారు గ్యాస్ బుకింగ్ ఆలస్యం కావడంతో వినియోగదారులు డెలివరీ బాయ్ లు అడిగినంత ముట్ట చెబుతున్నారు.

ఐదు కిలోమీటర్ల వరకు ఉచితం

సాధారణంగా ఏజెన్సీ నుంచి 5 కిలోమీటర్ల పరిధిలో ఉన్న నివాస గృహాలకు సిలిండర్ ధరపైనే ఉచితంగా అందించాలి. మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులు ఏజెన్సీకి ఐదు కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నాయి. ఏజెన్సీకి సమీపంలో ఉన్న నివాసాలకు కూడా ఒక్కో సిలిండర్ పై రూ. 50 వసూలు చేస్తున్నారు. అదనంగా రూ. 50 చెల్లిస్తేనే ఇంటి వద్దకు తెస్తున్నారు ఐదు కిలోమీటర్ల వరకు ఉచితంగా సర్కులర్ చేసేందుకు ఏజెన్సీలకు కంపెనీలు రవాణా చార్జీలు చెల్లిస్తాయి. డెలివరీ బాయిలు ప్రతి సిలిండర్ పై రవాణా చేసినందుకు అదనంగా వసూలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం వంటగ్యాస్ ఏజెన్సీలన్నీ పట్టణ పరిధిలోనే ఉన్నాయి దూరప్రాంతాలకు సరఫరా చేసేవి చాలా తక్కువ. పెద్దపెల్లి జిల్లాలో ఇండియన్ హెచ్పి భారత్ కంపెనీలకు చెందిన 2, 50,117 కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో సింగిల్ గ్యాస్ కనెక్షన్లు 88,673, డబుల్ గ్యాస్ కనెక్షన్లు 75,167, దీపం గ్యాస్ కనెక్షన్లు 37,427, సి ఎస్ ఆర్ సామాజిక భద్రత కనెక్షన్లు 23,482, ఉజ్వల సామాజిక భద్రత కనెక్షన్లు 24,918 ఉన్నాయి.

# అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా

● కట్ట నరేంద్ర చారి, తాడూరు శ్రీమన్‌లకు ఘన సన్మానం




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 2:**అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని శివాలయం కమాన్ ఎదురుగా మిత్రబృందం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ మిత్రులు కట్ట నరేంద్ర చారి మరియు తాడూరు శ్రీమన్లను శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచి స్నేహం జీవితంలో లభించే గొప్ప వరమని అన్నారు. నిజమైన స్నేహంలో ఎలాంటి భేదాభిప్రాయాలు, స్వార్థం ఉండవని, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలుస్తూ మానసిక ప్రశాంతతను, ధైర్యాన్ని అందించుకోవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని పేర్కొన్నారు. స్నేహానికి వయస్సుతో సంబంధం లేదని, పరస్పర నమ్మకం, గౌరవం, "నేనున్నాను" అనే భరోసా స్నేహబంధాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భూతగడ్డ సంపత్, నూనె పరమేశ్వర్, భీమోజు సురేందర్, దేవరకొండ రాజు, భూతగడ్డ అజయ్, నక్క సంతోష్, ముక్కెర రాజేశం, గుడికందుల శ్రీనివాస్ (మాజీ ఎంపీటీసీ), కటుకూరి సుధాకర్ రెడ్డి, డీలర్ లక్ష్మణ్, చంద్రగిరి శ్రీనివాస్, పోతన పురుషోత్తం, చంద్రగిరి రవి, శరత్ బాబు తదితరులు పాల్గొని సన్మానితులకు శుభాకాంక్షలు తెలిపారు.

# గులాబి గూటికి.... యువత..!

● జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో చేరికలు

● పార్టీ కండువా కప్పి పార్టీలోకి...ఆహ్వానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**మేడిపల్లి ఆగస్టు 02( మన ప్రజావాణి)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లకు చెందిన సుమారు 40 మంది యువకులు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. మాజీ కో-ఆప్షన్ సభ్యులు నాజియా జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో యువత బిఆర్ఎస్ పార్టీ లోనికి పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి యువతకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతలోనే ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు ఉపాధి, ఆవిష్కరణలు,స్టార్టప్‌లకు ప్రాధాన్యత కల్పిస్తూ టీ-హబ్ వంటి అంతర్జాతీయ స్థాయి వేదికలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యువత తమ ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించిన ఆయన రైతులు,యువత, నిరుద్యోగులు,విద్యార్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా యువత మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతోందని పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న పోరాటానికి యువత మద్దతు తెలుపుతోందని, అందుకే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జక్క వెంకట్ రెడ్డి అన్నారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతు తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,మధుసూదన్ రెడ్డి,కాడేపోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటి అధ్యక్షులు జిలాని పాషా,సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,ఆకుల మధుకర్,శ్యామల శ్రీనివాస్,యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్,పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్,ప్రవీణ్ రెడ్డి, వెంకట్,చిర్ర సంతోష్, సుభాన్,గోపాల్ రెడ్డి, పన్నాభాయ్,అమర్ పటేల్,అజ్జర్ అహ్మద్, సయ్యద్ అబ్రార్, సమీఉద్దీన్,అజ్జర్ ఖాన్, సయ్యద్ అర్బాజ్, సయ్యద్ ఇల్యాస్, మహ్మద్ పర్వేజ్ ఆలం, సొహైర్ హుస్సేన్,రహీమ్ ఖాన్,మహ్మద్ పాషా, సమీర్ ఖాన్,రేహాన్, షేక్సమీర్ హుస్సేన్, రియ్యాన్ హుస్సేన్,షఫీ హుస్సేన్,ఒగ్గు మధు, ఖలీక్ హుస్సేన్,షాకిర్ ఖాన్,సుఫియాన్ హుస్సేన్,తయ్యబ్ అన్సారీ,ఎం.డి.మూసా, జీషాన్,షహ్నవాజ్, సల్మాన్,ఫైజాన్,గణేష్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశ్రీ' డా. ఆశావాది ప్రకాశరావు 83వ జయంతి వేడుకలు,





**అనంత పురం ఆగస్టు 02 ప్రజా వాణి :**ప్రముఖ సాహితీవేత్త, అవధానాచార్య 'పద్మశ్రీ' డా. ఆశావాది ప్రకాశరావు 83వ జయంతి వేడుకలు ఆశావాది సాహితీ కుటుంబ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం ఆదివారం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల డ్రామా హాల్ నందు 'ఆశావాది సాహితీ కుటుంబం, పెనుకొండ' సౌజన్యంతో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హిందీ ఉపన్యాసకులు ఆశావాది శశాంక మౌళి అధ్యక్షత వహించగ తిరుపతికి చెందిన శతావధాని 'కళారత్న' శ్రీ అముదాల మురళి సభా సమన్వయం చేశారు. ముఖ్య అతిథిగా అనంతపురానికి చెందిన 'జనప్రియ కవి' శ్రీ ఏలూరు యంగన్న గారు, విశిష్ట అతిథిగా వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కార గ్రహీత డా. శాంతి నారాయణ , ఆత్మీయ అతిథిగా కడపకు చెందిన ప్రముఖ గాయకులు ముండ్లపాటి వెంకట సుబ్బయ్య విచ్చేశారు. గౌరవ అతిథిగా హైదరాబాద్‌కు చెందిన శిల్పి 'కళారత్న' డా. గొల్లపల్లి జయన్న పాల్గొన్నారు కార్యక్రమంలో పురస్కార గ్రహీతల పరిచయాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంస్కృతోపన్యాసకులు డా. ఆశావాది సుధామ వంశీ నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు ప్రముఖులకు 'ఆశావాది సాహితీ కుటుంబ పురస్కారాలను' అందజేశారు. 1. సాహిత్య పురస్కారం: అన్నమరాజు ప్రభాకర్ రావు (పద్యబంధ కవి, హైదరాబాద్)2. అవధాన పురస్కారం: శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల సాహిత్ (అవధాన కళాకౌముది, హైదరాబాద్). 03: . సామాజిక సేవా పురస్కారం: డా. వై.కె. విశ్వనాథ్ మాదిగ (మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, తిరుపతి). ఈ సాహిత్య వేడుకకు సాహితీప్రియులు, కళాకారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేశారు నిర్వాహకులు ఆశావాది శిరీష వాణి, ఆశావాది వసంత గౌరి, ఆశావాది నవీన, ఆశావాది శ్రీవల్లి మరియు ఆశావాది సాహితీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 వ తేదీన 'జైల్ భరో'

- ఉద్యమాన్ని జయప్రదం చేయండి
- కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపు





**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 2:** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 10న నిర్వహించనున్న దేశవ్యాప్త 'జైల్ భరో' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సదస్సు అనంతరం జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ), అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్), అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) సంయుక్త పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను నోటిఫై చేసి, కార్మికులు దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రోజువారీ పని గంటలను 8 నుంచి 12 గంటలకు పెంచే ప్రతిపాదనలు, 'హైర్ అండ్ ఫైర్' విధానాలు, కనీస వేతనాలు, సామాజిక భద్రత వంటి అంశాలను బలహీనపరిచే చర్యలను తీవ్రంగా ఖండించారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల కారణంగా దేశీయ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని చెప్పారు. రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటల ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం రుణ విమోచన చట్టాన్ని తీసుకురావాలని కేంద్రాన్ని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే ప్రయత్నాలను విరమించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి పాత విధానాన్నే కొనసాగించాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు--2025ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ పథకాలను రద్దు చేసే చర్యలను నిలిపివేయాలని కోరారు. ఆహార భద్రతా చట్టం కింద పేదలకు అందిస్తున్న నాణ్యమైన బియ్యంపై కోత విధించే ప్రయత్నాలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.దేశ స్వాతంత్ర్య సమరంలో కీలకమైన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ ఏకమై ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో ఉద్యమంలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల కనకయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు రవీందర్, హమాలీ సంఘం నంగునూరు మండల అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు బాలరాజు, లక్ష్మణ్, సుధాకర్, అనిల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంపల్లి లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి బోనాల ఉత్సవాలు

- పాల్గొన్న మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్




**మేడిపల్లి ఆగస్టు 02 ( మన ప్రజావాణి) :**ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా రాంపల్లి శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని సందర్శించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఉత్సవాల్లో భక్తులతో కలిసి పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోన్నత ఆధ్యాత్మిక వేడుక అని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం భక్తి శ్రద్ధలతో బోనాలను నిర్వహించి అమ్మవారి అనుగ్రహం పొందాలని ఆకాంక్షించారు.జగజ్జనని శ్రీ మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు భూమయ్య యాదవ్,ఆలయ చైర్మన్ ఓం ప్రకాష్ గౌడ్,జీవన్ రెడ్డి, పర్వత్ రెడ్డి,స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళా భక్తులు,యువకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి బోనాల జాతర వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..





**ప్రజావాణి శాయంపేట:**మండలంలోని గట్లకనిపర్తి గ్రామంలో నిర్వహించిన శ్రీ మహంకాళమ్మ బోనాల జాతర వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం ఎత్తుకొని భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. జాతరలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గట్లకనిపర్తి గ్రామ ప్రజలందరిపై శ్రీ మహంకాళమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు,పాడి పంటల సమృద్ధిగా నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ గ్రామాభివృద్ధికిసహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- రాయికల్ విశ్వశాంతి 2000 బ్యాచ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.



**రాయికల్; ఆగస్టు 02(ప్రజావాణి)**స్నేహితుల దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ విశ్వశాంతి ఉన్నత పాఠశాల 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం ఆర్.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో అత్యంత ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఉద్వేగానికి లోనయ్యారు. ఒకరినొకరు కౌగిలించుకుని, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. క్లాస్‌రూమ్‌లో చేసిన అల్లరి, టీచర్ దెబ్బలు, స్కూల్ లంచ్ బాక్స్‌లు, వార్షికోత్సవాల జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందభాష్పాలు రాల్చారు. "25 ఏళ్ల తర్వాత కూడా మా బంధం ఏ మాత్రం తగ్గలేదు" అంటూ స్నేహానికి సజీవ సాక్ష్యంగా నిలిచారు.వేడుకలో ముఖ్య ఆకర్షణగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను వేదికపైకి ఆహ్వానించి శాలువాలు, జ్ఞాపికలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. గురువుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. "మీరు చూపిన దారిలోనే నేడు మేము ఉన్నతంగా ఉన్నాము" అంటూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు మచ్చ గంగాధర్ మాట్లాడుతూ "25 ఏళ్ల క్రితం చిన్నారులుగా మా వద్దకు వచ్చిన విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించడం చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని, ఇన్నేళ్లు గడిచినా పాఠశాలపై, గురువులపై, మిత్రులపై ఉన్న అనుబంధాన్ని మరచిపోకుండా ఇలా సిల్వర్ జూబ్లీ నిర్వహించుకోవడం నిజంగా అభినందనీయమని, మీకు మేము నేర్పిన క్రమశిక్షణ, విలువలు, సంస్కారం జీవితాంతం మీకు తోడుగా ఉంటాయి" అని ఆకాంక్షించారు.అనంతరం పూర్వ విద్యార్థులు, వారి పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు నిర్వహించారు. పాత పాటలకు డ్యాన్సులు చేస్తూ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. గ్రూప్ ఫోటోలు దిగి ఆ జ్ఞాపకాలను కెమెరాలో బంధించారు. చివరగా అందరూ కలిసి భోజనాలు చేస్తూ ఈ వేడుకలను ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ రెడ్డి,వేణుగోపాల్,శేఖర్, సురేష్, భూమేశ్వర్,రవీందర్ రావు,భూమయ్య తో పాటు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెగిపడ్డ విద్యుత్ వైర్లను సరిచేయండి





**చిన్నశంకరంపేట,ఆగస్టు 02, మన ప్రజావాణి:** మిర్జాపల్లి తండాలో 15 రోజుల క్రితం కురిసిన వర్షానికి లకావత్ ప్రేమ్ కుమార్ ఇంటి ముందు ఎల్ టి విద్యుత్ వైరు తెగిపడింది. ఇట్టి విషయాన్ని లైన్మెన్ దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని ఏదైనా ప్రమాదం జరుగుతే ఎవరిది బాధ్యత అని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు జయరాం నాయక్ అన్నారు. గత 15 రోజుల నుండి వ్యవసాయ మోటార్లు నడవక వ్యవసాయ పనులు చేయడం లేదని సర్పంచ్ కిషన్ నాయక్ తెలిపారు.ప్రమాదం జరగకముందే అధికారులు వైర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా విద్యుత్ ఏఈ,డిఈ స్పందించి నిర్లక్ష్యంగా ఉన్న లైన్మెన్ పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తారా విట్టల్ నాయక్, రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ పరిరక్షణకు శ్రీరామ హృదయ కలశ యాత్ర



**రాయికల్;ఆగస్టు 02(ప్రజావాణి) :**లోకకళ్యాణం,ధర్మ సంస్థాపన, సనాతన ధర్మ పరిరక్షణ లక్ష్యంగా వికాసతరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామ హృదయ కలశ యాత్ర రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి ఆదివారం చేరుకుంది.గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వీడీసీ చైర్మన్, భజన మండలి అధ్యక్షుడు అనుపురం లింబాద్రి గౌడ్, మాజీ సర్పంచులు సామల్ల వేణులావణ్య, మరిపెల్లి నారాయణ గౌడ్, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాలుక లావణ్య తో పాటు వార్డు సభ్యులు,మహిళలు,భక్తులు భారీ సంఖ్యలో కలశానికి స్వాగతం పలికారు. జై శ్రీరామ్", "శ్రీరామ జయరామ జయ జయ రామ్" నామస్మరణలతో కలశాన్ని గ్రామంలో ఊరేగించి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి చేర్చారు.ఆలయ అర్చకులు మరింగంటి రామకృష్ణమాచార్యులు శ్రీరామ అష్టోత్తర శతనామావళితో కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు,భక్తులచే "శ్రీరామ" నామస్మరణ చేయిస్తూ బియ్యం గింజలను కలశంలో సమర్పించారు.ప్రత్యక్ష శ్రీరామ ప్రభువుకు ప్రతీకగా భావించే ఆ కలశాన్ని భక్తులు స్పృశించి నమస్కరించి శ్రీరాముని అనుగ్రహాన్ని పొందారు. కలశ ఆగమనంతో గ్రామమంతా భక్తి పారవశ్యంతో కళకళలాడింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ జీయర్ స్వామివారి సప్తతి 70వ తిరునక్షత్రం సందర్భంగా ఈ యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు.లోకకళ్యాణం,వర్షాలు సమృద్ధిగా కురవడం, భారతదేశం విశ్వగురువుగా ఎదగడం,ధర్మపాలకులకు రక్షణ కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.రాయికల్ మండలంలోని అన్ని గ్రామాల దేవాలయాల్లో రోజుకో గ్రామంలో శ్రీరామ హృదయ కలశానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం అన్ని కలశాలను హైదరాబాద్ ఆశ్రమానికి తీసుకెళ్లి, జీయర్ స్వామివారి తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా దివ్యసాకేతంలో 1008 శ్రీరామ హృదయ కలశాలతో శ్రీరామచంద్రమూర్తికి మహాభిషేకం నిర్వహిస్తారని వివరించారు.ఈ మహోన్నత కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కొల్లూరి వేణు, గన్నవరం గంగాధర్, బయ్యని అంజి,రొట్టె శ్రీధర్,సంతోష్, అనంతస్వామి,చంద రాధ,సృజన,శైలజ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీర్ పేట లో జి ఎస్ ఫిటినెస్ జిమ్ ప్రారంభం

- ప్రారంభించిన ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఎన్ఎఫ్‌సీ మెయిన్ రోడ్డులో, వసంత రెడ్డి స్వీట్ షాప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జీఎస్ ఫిట్‌నెస్ జిమ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఆదివారం నాడు మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని హెచ్‌బీ కాలనీ ఎన్ఎఫ్‌సీ మెయిన్ రోడ్డులో, వసంత రెడ్డి స్వీట్ షాప్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జీఎస్ ఫిట్‌నెస్ జిమ్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం జిమ్ యజమాని గౌతమ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపారం విజయవంతంగా సాగి మంచి లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన జీవనానికి నిత్య వ్యాయామం ఎంతో అవసరమని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, మనశ్శాంతి కూడా లభిస్తాయని తెలిపారు. హెచ్‌బీ కాలనీ మెయిన్ రోడ్డులో ఆధునిక సౌకర్యాలతో జిమ్ ప్రారంభించడం ఆనందదాయకమని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు, రామకృష్ణ, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్, బాలయ్య గౌడ్, పూస రమేష్, కుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా ఆషాడ గోరింటాకు వేడుకలు



**రాయికల్;ఆగస్టు 02 (ప్రజావాణి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.పచ్చని గోరింటాకుతో చేతులు అలంకరించుకుని,సంప్రదాయ పాటలతో, చిరునవ్వులతో మహిళలు ఈ వేడుకను కన్నులపండుగగా నిర్వహించారు. ఆషాడ సంబరాలు గ్రామమంతా సందడిగా కనిపించాయి.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ "ఆషాడంలో గోరింటాకు పెట్టుకోవడం మన తెలుగు ఆడబిడ్డల సంప్రదాయమని,ఇలాంటి వేడుకలు అక్కాచెల్లెళ్ల మధ్య అనుబంధాన్ని,ఐక్యతను మరింత బలపరుస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు భోగ అనూష, ఉపాధ్యక్షురాలు మచ్చ లలిత, కోశాధికారి సాంబారి పవిత్ర,కార్యవర్గ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**టేక్మాల్ ఆగస్టు 2: మన ప్రజావాణి** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి సహకారంతో టేక్మాల్ మండలానికి మంజూరైన 7,55,500/రూపాయల విలువగల 22 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్,టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ సుధాకర్ సార్ ,మాజీ మండల అధ్యక్షులు మానికిషన్, ఏఎంసీ జోగిపేట మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు,కుసంగి గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, డిసిసి, ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి యాద గౌడ్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఆకులపల్లి పాపయ్య, మైనారిటీ అధ్యక్షుడు షేక్ మజర్ ,టేక్మాల్ టౌన్ అధ్యక్షులు భక్తుల కిషోర్,నర్సింహా రెడ్డి,నాగరాజు,వివిధ గ్రామాల సర్పంచులు సాయ గౌడ్,సుబ్బా రావు,లక్ష్మణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్,సాయి శేషు గౌడ్,ప్రవీణ్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీహెచ్ఈఎల్‌లో బెస్త గంగపుత్ర సంఘం బోనాల వైభవం

● అమ్మవారి సేవలో మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి




**రామచంద్రపురం,ఆగస్టు 2 (ప్రజావాణి):** ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా బీహెచ్ఈఎల్ బెస్త గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులతో కలిసి బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు సంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్లు, భక్తి గీతాల నడుమ బోనాల ఊరేగింపును నిర్వహిస్తూ బీహెచ్ఈఎల్ పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బెస్త గంగపుత్ర సంఘం సభ్యులు రాజ్‌కుమార్, కిరణ్‌కుమార్, కృష్ణారావు, మదన్, ప్రవీణ్, శ్రీధర్‌తో పాటు మహిళలు,భక్తులు,స్థానిక ప్రజలు,యువకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా జనగామ మల్లారెడ్డి నియామకం



**చిన్నశంకరంపేట,ఆగస్టు 02, మన ప్రజావాణి:** మెదక్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన జనగామ మల్లారెడ్డి నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాదులో మెదక్ ఎంపీ రఘునందన్ రావు నియామక పత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ బిజెపి గ్రామ అధ్యక్షుడిగా మండల బీజేవైఎం ఉపాధ్యక్షుడిగా మండల బిజెపి అధ్యక్షునిగా మూడుసార్లు పనిచేయడం జరిగిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మెదక్ జిల్లా తన బాధ్యతల నిర్వహించానని తెలిపారు. నమ్మిన సిద్ధాంతం కోసం పట్టిన జెండాను వదలకుండా భరతమాత సేవలో నిరంతరం పనిచేస్తూ బిజెపి పార్టీలో చురుగ్గా పాల్గొంటూ తనకు ఇచ్చిన పనిని నిర్వహించుకుంటూ పోవడం జరిగిందని పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేసినందుకు గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశాడు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు మరియు మెదక్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావుకు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్కు మెదక్ జిల్లా బిజెపి ఇన్చార్జి బొక్క నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# శేషాద్రి నగర్ బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్.. ప్రజలకు సుఖశాంతులు కలగాలని అమ్మవారిని ప్రార్థన



**కొండాపూర్, ఆగస్టు 2 (ప్రజావాణి):** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని శేషాద్రి నగర్ కాలనీలో ఘనంగా నిర్వహిస్తున్న బోనాల మహోత్సవాలకు చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శేషాద్రి నగర్ కాలనీ అధ్యక్షుడు నాగభూషణం ఎమ్మెల్యేకు స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం బోనాల ఉత్సవాల విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విట్టల్, మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, దేవేందర్, పీఏసీఎస్ చైర్మన్ పవన్ కుమార్, ప్రశాంత్ మైపాల్‌తో పాటు కాలనీ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల వేడుకలు భక్తిప్రపత్తులతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగాయి.

# కాప్రా డివిజన్ గాంధీ నగర్ లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బండారి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాఆగస్టు 2 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో బోనాల మహోత్సవాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాప్రా డివిజన్ పరిధిలోని గాంధీ నగర్‌లో నిర్వహించిన ఆషాఢ బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలపై అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. బోనాల పండుగ మన సంస్కృతిని భావితరాలకు చేరవేసే గొప్ప ఆధ్యాత్మిక ఉత్సవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతల ఉత్సవాలకు చేయూత..

● లక్ష రూపాయల విరాళం అందించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల, ఆగస్టు 2 (ప్రజావాణి):** గుమ్మడిదలలో నిర్వహించనున్న ఆషాఢ మాస బోనాల పండుగ ఉత్సవాల సందర్భంగా సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గ్రామదేవతల ఉత్సవాల నిర్వహణకు రూ.1 లక్ష విరాళం దేవాలయ కమిటీ అధ్యక్షుడు మద్దుల బాల్‌రెడ్డికి విరాళాన్ని అందజేశారు. బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ సీహెచ్. కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ సంధ్యారెడ్డి, కౌన్సిలర్లు కత్తుల రమేష్, సరెడ్డిగారి పద్మ, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ పెద్దలు పడమటి లక్ష్మారెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సదానంద రెడ్డి, నరేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, ఆంజనేయులు, జయపాల్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలను పణంగా పెట్టే బతుకులు.. హక్కుల కోసం కదంతొక్కిన గీతన్నలు

● మహబూబాబాద్‌లో ఉప్పెనలా ఎగిసిపడ్డ 'గీతన్నల చైతన్య యాత్ర'.. రేపు కేసముద్రంలో 'మహా' ప్రదర్శన!






**కేసముద్రం ఆగష్టు 2,ప్రజావాణి.** తమ చెమటను, రక్తాన్ని ధారపోసి సమాజానికి ప్రకృతి ప్రసాదించిన అమృతాన్ని అందిస్తూ.. ప్రాణాలను సైతం పణంగా పెట్టి వృత్తిని నమ్ముకున్న గీత కార్మికుల ఆత్మగౌరవ పోరాటం మహబూబాబాద్ గడ్డపై ఉప్పెనలా ఎగిసిపడింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు రోడ్డులో గల ఆర్తి గార్డెన్స్ వేదికగా "అమరుల యాదిలో .. గీతన్నల చైతన్య యాత్ర" బస్సు యాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ సారథ్యంలో జరిగిన ఈ సభకు గౌడ సంఘాల నాయకులు, యువకులు, కార్మికులు వేలాదిగా తరలివచ్చారు. చుట్టుపక్కల గ్రామాలన్నీ నీలి రంగు జెండాలతో, గౌడన్నల జైత్రయాత్రతో జేజేధ్వానాలు చేశాయి.

రేపు కేసముద్రంలో 'ఐక్యతా' ప్రదర్శన!

ఈ చైతన్య రథం రేపు (సోమవారం) ఉదయం 8:00 గంటలకు కేసముద్రం మండలంలో అడుగుపెట్టనుంది. కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఈ భారీ ర్యాలీ ప్రారంభం కానుంది. మండలంలోని ప్రతి గ్రామం నుండి ఒక్కరూ తగ్గకుండా, నీలి రంగు జెండాలు చేతబూని, ఆత్మగౌరవ నినాదాలతో తరలివచ్చి ఈ ర్యాలీని ఒక చరిత్రగా మార్చాలని సమ్మయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

గీతన్నల న్యాయమైన కోరికలు:

ఈ యాత్ర రాజకీయాల కోసం కాదు.. కేవలం బతుకుదెరువు కోసం, ప్రాణ రక్షణ కోసం చేస్తున్న ఒక పవిత్రమైన పోరాటం. సమాజంలో ప్రతి ఒక్కరూ, ఉన్నతాధికారులు కూడా ఇవి నిజంగా న్యాయమైన కోరికలే అని ఒప్పుకునేలా ఉన్న వారి డిమాండ్లు ఇవే

ప్రమాద రహిత వృత్తి – ప్రభుత్వ భద్రత:

తాటి, ఈత చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు పడి ప్రాణాలు కోల్పోయిన లేదా అంగవైకల్యం పొందిన గీత కార్మికుల కుటుంబాలకు తక్షణమే భారీ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

ఆధునిక రక్షణ పరికరాల పంపిణీ:

ప్రాణ నష్టాన్ని నివారించడానికి ప్రతి గీత కార్మికుడికి అత్యాధునిక సేఫ్టీ కిట్లను ప్రభుత్వమే వంద శాతం సబ్సిడీతో ఉచితంగా పంపిణీ చేయాలి.

వయస్సుతో సంబంధం లేని ప్రత్యేక పెన్షన్:

అత్యంత ప్రమాదకరమైన వృత్తి కాబట్టి, 50 ఏళ్లు దాటిన ప్రతి గీత కార్మికుడికి గౌరవప్రదమైన ప్రత్యేక జీవన భృతి (పెన్షన్) అందించాలి.

తాటి వనాల సంరక్షణ – హరిత హారం లో భాగం:

ప్రభుత్వ భూముల్లో, రోడ్ల పక్కన ఉన్న తాటి, ఈత చెట్లను కొట్టివేసే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ప్రభుత్వమే ప్రత్యేకంగా 'గౌడ వనాలు' ఏర్పాటు చేయాలి.

లైసెన్స్ ల ప్రక్రియ సరళీకరణ:

కల్లు డిపోలు, గీత కార్మిక సంఘాల సొసైటీల రవల్స్ మరియు కొత్త లైసెన్సుల ప్రక్రియలో అధికారుల వేధింపులు, లంచగొండితనానికి శాశ్వతంగా చెక్ పెట్టాలి.

చెట్టెక్కితేనే గాని పొయ్యి వెలగని.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బతికే గీతన్నల జీవితాల్లో వెలుగులు నింపడం కేవలం ఒక వర్గం బాధ్యత కాదు.. మొత్తం సమాజం మరియు ప్రభుత్వాల బాధ్యత. తమ న్యాయమైన హక్కుల కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం గౌడన్నలు ఎత్తిన ఈ 'చైతన్య జెండా' చుట్టూ ఇప్పుడు గౌడ సమాజమంతా ఒక్కటవుతోంది. ఇది కేవలం ఒక ర్యాలీ కాదు.. నిద్రావస్థలో ఉన్న అధికారుల కళ్ళు తెరిపించే ఒక శాంతియుతమైన ప్రజాస్వామ్య సమరం. గీతన్నల ఈ సుదీర్ఘ పోరాటానికి, వారి న్యాయమైన డిమాండ్లకు 'మన పత్రిక' సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది. రేపు కేసముద్రంలో జరిగే ఈ మహా చైతన్య యాత్రను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి, విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తోంది. న్యాయం గెలుస్తుంది.. గీతన్నల ఐక్యత వర్ధిల్లుతుంది!

# నేడు మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు విస్తృత పర్యటన

● అభివృద్ధి, విద్య, వైద్య కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3, ప్రజావాణి:** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం మంథని నియోజకవర్గంలో పలు అభివృద్ధి, విద్య, వైద్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

పర్యటన వివరాలు: ఉదయం 9:00 గంటలకు: మంథని శివకిరణ్ గార్డెన్‌లో "మన ఊరు -- మన కోచింగ్ సెంటర్" ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. ఉదయం 10:00 గంటలకు: మంథని ఎస్ఎల్‌బీ గార్డెన్‌లో టీ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల విద్యార్థుల క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:30 గంటలకు: మంథని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, కోకా-కోలా ఫ్యాక్టరీ ప్రతినిధులు, ఇతర కంపెనీల ప్రతినిధులు మరియు అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 11:00 గంటలకు: బొక్కల వాగు అభివృద్ధి ప్రణాళికపై కంపెనీ ప్రతినిధులతో కలిసి ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:30 గంటలకు: మంథని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో నూతన డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12:00 గంటలకు: రత్నాపూర్ గ్రామంలో ప్రతిపాదిత కోకా-కోలా ఫ్యాక్టరీ స్థలాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు మరియు సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తారు.

# బోనాల వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే...

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి.




**ఆగస్టు 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** :యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం నెమరుగోముల , జమిలా పేట , రాయరావుపేట గ్రామాల్లో ఆదివారం రోజున నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని అమ్మవారి ఆలయాలను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గ్రామ ప్రజలు , భక్తులు సంప్రదాయ బద్ధంగా బోనాలను సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆషాడ మాసం బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి , సంప్ర దాయాలకు ప్రతీకగా నిలుస్తుందని , ప్రజల మధ్య ఐక్యతను , ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయు రారోగ్యాలతో , శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. రైతులు , కార్మికులు , యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని , గ్రామాలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నెమరు గోముల , జమిలాపేట , రాయరావుపేట గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామాల్లో బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేని స్థానిక ప్రజలు , భక్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్య కర్తలను ఆప్యాయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్టోళ్ళ శ్యామ్ గౌడ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ , బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర కంటి సత్తిరెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజ నేయులు గౌడ్ , మెట్టు శ్రీనివాస్ రెడ్డి , గడ్డం బాల్‌రెడ్డి , నెమరు గోముల , జమిలాపేట సర్పంచులు ఎర్రబోతు స్వర్ణలత--కృష్ణ , బండారి మహేందర్ , రాయరావు పేట సర్పంచ్ బొర్ర రమేష్ , మండల ప్రజా ప్రతి నిధులు , సింగిల్ విండో డైరెక్టర్లు రంగోళ్ళ శ్రీనివాస్ , శివకుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , గ్రామ పెద్దలు , పలు ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# 700 సర్వే ప్రభుత్వ భూమిలో సిపిఎం వంటవార్పు...

● అర్హులందరికీ వారికి ఇండ్ల స్థలాలు ల ఇవ్వాలి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ.




**ఆగస్టు 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** 700 సర్వే నెంబర్లు గల ప్రభుత్వ భూమిలో అందరికీ ఇళ్ల స్థలాల తోపాటు ఇల్లు కట్టించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని వారందరికీ ఇల్లు కట్టిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది. 700 సర్వే నెంబర్లు 2005 లో పట్టాలి ఇచ్చి 21 సంవత్సరం అవుతున్న ఇళ్ల స్థలాలు చూపించకుండా ప్రభుత్వ అధికారులు కాలయాపన చేస్తున్నారు. అనేకసార్లు అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చరవాణిలో ఎమ్మార్వోతో మాట్లాడి ప్రభుత్వ స్థలాన్ని మొత్తం ఎంత ఉందో చూసి ఫినిషింగ్ చేయాలని , వాటికి అయ్యే ఖర్చులు ఎమ్మెల్యే కోటా కింద ఇస్తానని అధికారులతో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది. అయినా , సర్వే చేసి హద్దులు మాత్రమే చూపారు. ఆ భూమిని చదును చేసి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. పది రోజులలో అర్హులైన వారందరికీ భూమిని చదును చేసి ప్లాట్లు ఇవ్వాలని లేని పక్షంలో మరొకసారి గుడిసెలు వేస్తామని 700 సర్వే నెంబర్ దగ్గర్నే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వంట వార్పు చేయడం జరిగింది. వచ్చిన వారందరూ భోజనాలు చేసి ఇక్కడనే స్థలాలు ఇచ్చిన కట్టించాలని ప్రజలు కోరారు. ఇప్పటికైనా అధికారులు గానీ, స్థానిక ఎమ్మెల్యే గాని, ప్రభుత్వం గానీ స్పందించి వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , పట్టణ నాయకులు గంధమల మాతయ్య , వోల్దాస్ అంజయ్య , బర్ల వెంకటేష్ , కొత్త లక్ష్మయ్య , నరాల నరసింహ , దొడ్డి శంకర్ , సత్తిబాబు , కొత్త లలిత , నార కళమ్మ , వరమ్మ , ఇక్కుర్తి కళావతి , రంగాపురం రేణుక , వసుంధర సుమతి , గౌసియా బేగం , అరిఫా బేగం , ఆడెపు మౌనిక , తులసి తదితరులు వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేనలో చేరిన

● సిరవేన స్వప్న ముదిరాజ్





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 02కల్వకుంట్ల కవిత సమక్షంలో సభ్యత్వ స్వీకారం -- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమని వెల్లడి పెద్దపల్లి జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు, బీసీల హక్కుల పరిరక్షణ ఉద్యమాలు, మహిళా సాధికారత కోసం విశేషంగా కృషి చేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సిరవేన స్వప్న ముదిరాజ్ తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు.తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సలేందర్ కొమురయ్య యాదవ్ ఆధ్వర్యంలో, పార్టీ అధ్యక్షురాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వాన్ని స్వీకరించారు. ఆమెతో పాటు ఆర్నకొండ సరిత, ఎండి గౌస్య బేగం కూడా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకులు పార్టీకి బలమని, సిరవేన స్వప్న ముదిరాజ్ వంటి నాయకురాలు పార్టీలో చేరడం ద్వారా మహిళలు, బీసీలు, యువతకు పార్టీ మరింత చేరువ అవుతుందని పేర్కొన్నారు. సిరవేన స్వప్న ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తన జీవిత లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, బీసీల అభ్యున్నతి, మహిళల సాధికారత, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాలపై మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు వెల్లడించారు. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తానని చెప్పారు.సేవా కార్యక్రమాల్లో విశేష గుర్తింపు సిరవేన స్వప్న ముదిరాజ్ స్థాపించిన మీనా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేద విద్యార్థులకు విద్యా సహాయం, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఆర్థిక చేయూత, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య సహాయం, మహిళలకు అవగాహన కార్యక్రమాలు, విపత్తుల సమయంలో అత్యవసర సహాయక చర్యలు చేపడుతూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించారు.రాజకీయ, సామాజిక రంగాల్లో అనుభవం సామాజిక సేవతో పాటు రాజకీయ రంగంలోనూ సిరవేన స్వప్న ముదిరాజ్‌కు విశేష అనుభవం ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీలో పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా, అనంతరం టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, యువతను రాజకీయంగా చైతన్యవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా సేవలందిస్తూ బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో వివిధ బీసీ కుల సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి బీసీ జేఏసీ ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ సంఘం జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా విద్య, ఉపాధి, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. ప్రజాసేవకు మరింత విస్తృత వేదిక తెలంగాణ రక్షణ సేనలో చేరడం ద్వారా ప్రజాసేవకు మరింత విస్తృత వేదిక లభించిందని స్వప్న ముదిరాజ్ పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.బీసీలు,మహిళలు,యువత హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తానని స్పష్టం చేశారు.

# యాకాంతంగౌడ్ గారూ.! పాపన్న వేడుకకు రండి

● ఆహ్వానించిన జై గౌడ్ జాతీయ అధ్యక్షులు రామారావు



ప్రజావాణి,నెల్లికుదురు: నియంతృత్వ మతతత్వ మొగల్ లైన ముస్లిం నవాబులను ఎదిరించి తెలంగాణలోని గోలకొండ రాజ్యాన్ని పరిపాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376 వ,జయంతి ఉత్సవాలను ఈనెల 10న జై గౌడ్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరగనున్నాయి.ఈ మేరకు నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి సర్పంచి,జై గౌడ్ మహబూబాబాద్ జిల్లా గౌరవాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తో పాటు జిల్లా అధ్యక్షులు గుదే వీరన్న గౌడ్, నెల్లికుదురు మండల అధ్యక్షులు తండ నర్సయ్య గౌడ్ లకు జై గౌడ్ సంఘం జాతీయ అధ్యక్షులు డా.వట్టికూటి రామారావు గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ లు పాపన్న జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రాలను అందజేశారు.సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహోన్నతుడైన సర్వాయి పాపన్న గౌడ్ ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ స్వశక్తితో తెలంగాణలో స్వపరిపాలనకు ఎంతో బలవంతులైన మొగల్ లన అంతముందించడానికి నడుంబిగించిన గొప్ప ధైర్యశాలి పాపన్న జయంతి ఉత్సవాలు నిర్వహించడం తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అన్నారు. సామాజిక న్యాయ పోరాటయోధుడు దొరలను భూస్వాములను తాబేదారులను నవాబుల తొత్తులను ఎక్కడికక్కడ మట్టి కరిపించి అందరివాడైన పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఈనెల 18 న,అన్ని గ్రామాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# స్నేహితుల దినోత్సవాన స్నేహానికి నిదర్శనం



రాయికల్, ఆగస్టు 2:స్నేహితుల దినోత్సవం సందర్భంగా రాయికల్ ప్రగతి ఉన్నత పాఠశాల 2002 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు ఆదర్శంగా నిలిచారు.తమ తోటి మిత్రుడు మోసరపు శ్రీనివాస్ అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని,ఆయన కుమార్తె మోసరపు శ్రీనిధి (పదవ తరగతి, 569 మార్కులు) చదువు ఆపే పరిస్థితి వచ్చిందని తెలుసుకొని వెంటనే స్పందించిన మిత్రులు సంయుక్త నిర్ణయం తీసుకుని మొత్తం రూ.75,000 ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ కుటుంబానికి ఆదివారం అందజేశారు.విదేశాల్లో ఉన్న స్నేహితులు,స్థానిక మిత్రులు అందరూ కలిసి కేవలం 4 రోజుల్లోనే ఈ మొత్తాన్ని సమకూర్చారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ,మిత్రుల ఔదార్యాన్ని అభినందించారు. శ్రీనిధి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి ఇదే విధంగా నలుగురికి సహాయం చేయాలని ఆకాంక్షించారు.రక్తసంబంధం లేకపోయినా 25 ఏళ్ల తర్వాత కూడా స్నేహ బంధాన్ని నిలబెట్టుకున్న 2002 బ్యాచ్ మిత్రుల చర్య అందరికీ ఆదర్శంగా నిలిచింది

# వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల దీక్ష

● సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు చేయాలి:
● ఎమ్మెల్సీ యాదవ రెడ్డి.









సిద్దిపేట్ ఆగస్టు 02(ప్రజావాణి) ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం రిలే నిరహార దీక్ష చేపట్టారు.ఈ నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన హక్కులను పరిరక్షిస్తూ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పాలన సాగాలని అన్నారు. మాల, అనుబంధ కులాల హక్కులకు భంగం కలిగేలా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. ఆందోళనకారుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిగణనలోకి తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోలు, చట్టాలను పునఃసమీక్షించి అవసరమైన సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. యుమాల, అనుబంధ కులాల అవకాశాలను దెబ్బతీస్తున్న రోస్టర్ విధానాన్ని పునఃసమీక్షించి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ గాలెంక నర్సింలు, బండారు దేవేందర్, చిప్పల యాదగిరి, నీరుడి స్వామి, బైరం శివకుమార్, మన్నే కృపానందం, కప్ప భాస్కర్, పుట్ట రాజు, గాజులపల్లి ప్రేమ్, కాసమొల్ల శ్రీనివాస్, దేవి నర్సింలు, శివలింగం, రాజు, చందు, నానం గిరి, స్వామి, మల్లేశం, యాదగిరి, రమేష్, ఎడ్ల బాబు, బండి నరేష్, సొక్కం శ్రీనివాస్, సంబగ యాదగిరి, కప్ప యాదగిరి, చిప్పల మల్లేశం, పోస్టుమెన్ మల్లేశం, మంతుర్తి స్వామి, పరశురాములు తీగుల్, సొక్కం సురేష్ తదితరులు. నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంటరీ రాజు జన్మదిన వేడుకలు



మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 3, ప్రజావాణి:మంథని మున్సిపల్ కౌన్సిలర్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ పెంటరీ రాజు జన్మదిన వేడుకలు సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అడ్వకేట్ రమణ కుమార్ రెడ్డి, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, మంథని మున్సిపల్ కౌన్సిలర్ ఎల్లంకి వంశీ, మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగోల్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెంటరీ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# బేతవోలు యువ అధ్యాపకుడికి గౌరవ డాక్టరేట్ పట్టా

● ప్రపంచ ప్రఖ్యాత దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా డిగ్రీ అందుకున్న డా. యన్నం భరత్ భూషణ్



చిలుకూరు ఆగస్టు02(ప్రజావాణి):చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన యువ అధ్యాపకుడు డా:యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ పట్టా అందుకున్నారుబేతవోలు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త వాసవి కిరాణం ప్రొప్రైటర్ యన్నం సింహయ్య, వరలక్ష్మి దంపతుల కుమారుడు డా: యన్నం భరత్ భూషణ్ నేడు గీతం విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో (కన్వకేషన్) పీహెచ్.డి లో ఒరిజినల్ డిగ్రీని అందుకున్నారు.కాన్వకేషన్ ముఖ్య అతిథి ప్రఖ్యాత సినీ దర్శకులు ఎస్.ఎస్. రాజమౌళి చేతుల మీదుగా గీతం విశ్వవిద్యాలయ అధ్యక్షులు ఎం. శ్రీభరత్ సమక్షంలో డాక్టరేట్ పట్టా అందుకోవడం జరిగింది.చిన్న గ్రామం నుంచి తన విద్యా ప్రస్థానాన్ని ప్రారంభించిన డా:భరత్ భూషణ్ ఎన్నో కష్టనష్టాలను అధిగమిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పట్టా సాధించడం ద్వారా గ్రామీణ యువతకు ఆదర్శంగా నిలిచారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఎంత కష్టమైన విజయం సాధించవచ్చు అని మరోసారి నిరూపించింది.ఈ సందర్భంగా డా. భరత్ భూషణ్ మాట్లాడుతూ ఈ విజయం నా తల్లిదండ్రులు, గురువులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు, నన్ను నమ్మి ప్రతి అడుగులో ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నానని అన్నారు.ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఈ స్థాయికి చేర్చింది వారి ఆశీస్సులు, ప్రోత్సాహమే. భవిష్యత్తులో విద్య, పరిశోధన, ఆవిష్కరణల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తాను అని తెలిపారు.డా. భరత్ భూషణ్ డాక్టరేట్ పట్టా సాధించిన సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు,మండల విలేఖరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లాకు, రాష్ట్రానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్





సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి :ఆషాఢ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ బోనాల ఉత్సవాల విశిష్టతను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండు సత్యనారాయణ, బాబురావు, రాజు, జీవీ శ్రీనివాస్, విఠల్, చింత గోపాల్, చింత సాయినాథ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారుద

# ఋతువు-ప్రకృతి మార్పుల్లో దాగిన దైవ నియమం...

■ కాలగణంలో ఋతువుకు ప్రత్యేక స్థానం.
■ ఋతువు అంటే వాతా వరణంలోని మార్పులు.
■ ప్రతి ఋతువులో రెండు మాసాలు.
■ ఆరు ఋతువులు కలిపి ఒక సంవత్సరం.
■ ప్రకృతిని గౌరవించడం అంటే భగవంతుని సృష్టిని గౌరవించడమే.
■ స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు.



ఆగస్టు 02 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజుమన భారతీయ కాల గణనలో ఋతువుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఋతువు అంటే కాల వాతావరణంలోని మార్పు. ప్రకృతి తన స్వభావాన్ని , రంగును , గాలిని , వర్షాన్ని , వేడిని , చలిని మారుస్తూ ఉండే కాల భాగమే ఋతువు.మన సంప్రదాయంలో ఆరు ఋతువులు ఉన్నాయి. అవి వసంత ఋతువు , గ్రీష్మ ఋతువు , వర్ష ఋతువు , శరద్ ఋతువు , హేమంత ఋతువు , శిశిర ఋతువు. ప్రతి ఋతువులో రెండు మాసాలు ఉంటాయి. ఈ ఆరు ఋతువులు కలిపి ఒక సంవత్సర చక్రాన్ని పూర్తి చేస్తాయి. వసంత ఋతువు పుష్ప వికాసా నికి , ఆనందానికి , సౌందర్యానికి ప్రతీక. ఈ కాలంలో ప్రకృతి కొత్త శోభను పొందుతుంది. చెట్లు చిగురిస్తాయి. మనసులో ఉత్సాహం పెరుగుతుంది. అందుకే వసంతాన్ని ఋతువుల రాజుగా కూడా కీర్తిస్తారు.గ్రీష్మ ఋతువు వేడి , శ్రమ , సహనానికి సూచకం. ఈ కాలం మనకు శరీర సంరక్షణ , నీటి విలువ , సహనం , నియమం నేర్పుతుంది. వర్ష ఋతువు వర్ష ధారల తో భూమికి జీవం ఇస్తుంది. రైతుకు ఆశ , పంటకు ప్రాణం , భూమికి శాంతి ఈ కాలం ద్వారా లభిస్తాయి. శరద్ ఋతువు స్పష్టత , ప్రకాశం , పండుగల ఆరంభానికి సూచకం. ఆకాశం నిర్మలంగా ఉంటుంది. దేవీ నవ రాత్రులు , విజయదశమి వంటి పర్వాలు ఈ కాలానికి మహిమను ఇస్తాయి. హేమంత ఋతువు శక్తి , పోషణ , ఆరోగ్యకరమైన జీవనానికి అనుకూలమైనది. శిశిర ఋతువు చలి , నిశ్శబ్దం , అంతర్ముఖతలను ఇది సూచిస్తుంది. ఋతువులు మనకు ప్రకృతితో కలిసి జీవించడం నేర్పుతాయి. ఏ కాలంలో ఏ ఆహారం తినాలి , ఏ విధంగా శరీరాన్ని సంరక్షించాలి , ఏ పూజలు చేయాలి , ఏ పండుగలు జరుపుకోవాలి అనే విషయాల్లో మన సంప్రదాయం ఋతు ధర్మాన్ని పాటించింది.మన పూర్వీకులు ప్రకృతి ని జయించాల్సిన వస్తువుగా చూడలేదు. ప్రకృతితో సమన్వయంగా జీవించాల్సిన తల్లిగా చూశారు. అందుకే ఋతువులకు అను గుణంగా ఆహారం , ఆచారం , పండుగ , వ్రతం , జీవన విధానం ఏర్పాటయ్యాయి.పంచాంగంలో ఋతువు చూసుకోవడం వల్ల ఆ కాలపు వాతావరణ ధర్మం తెలుస్తుంది. శరీరానికి , మనస్సుకు , ఆధ్యాత్మిక సాధనకు ఏ విధమైన జీవన విధానం అను కూలమో అర్థమవుతుంది.ఋతువు మనకు ఒక గొప్ప సత్యాన్ని గుర్తు చేస్తుంది. మార్పు అనేది ప్రకృతి ధర్మం. చిగురు టాకుల కాలం కూడా వస్తుంది , వేడి కాలం కూడా వస్తుంది , వర్షం కూడా వస్తుంది , చలి కూడా వస్తుంది. కానీ ప్రతి మార్పులోనూ దైవ సంకల్పం , జీవన పరి పక్వత దాగి ఉంటుంది.అందువల్ల ఋతువులను గౌరవించడం అంటే ప్రకృతిని గౌరవించడం. ప్రకృతిని గౌరవించడం అంటే భగవంతుని సృష్టిని గౌరవించడం. ఇదే భారతీయ పంచాంగ దృష్టి అని స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు.

# దాచారం,గాగిల్లాపూర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుల నియామకం



బెజ్జంకి, ఆగస్టు 2 (ప్రజావాణి):సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నూతన కమిటీల ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా దాచారం గ్రామశాఖ అధ్యక్షుడిగా మాతంగి భాస్కర్,గాగిల్లాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడిగా బొమ్మరవేణి సంతోష్‌లను నియమించినట్లు బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లింగాల శ్రీనివాస్ ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా సేవలందించాలని సూచించారు.అనంతరం నూతన అధ్యక్షులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాచారం గ్రామ సర్పంచ్ బైర మానస సంతోష్, గాగిల్లాపూర్ సర్పంచ్ ఎర్రల జానకి రాజు, సీనియర్ నాయకులు బోడిగే రామచంద్రం, గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్, పైడిపల్లి శంకర్, రాములు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గోరికొత్తపల్లి మండలం, సుల్తానుపూర్ గ్రామంలో రైతుకు భారీ నష్టం



రేగొండ మండల రిపోర్టర్ ఆగస్టు 02 (మన ప్రజావాణి ):-భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం సుల్తానుపూర్ గ్రామానికి చెందిన రైతు కొండా చందర్ తనకు ఉన్న 3 ఎకరాల వ్యవసాయ భూమిలో సుమారు 8 సంవత్సరాల క్రితం రూ.15 లక్షల వ్యయంతో స్వంతంగా ఓడల బావిని తవ్వించుకున్నారు. ఈ బావి ద్వారా తన వ్యవసాయ అవసరాలను తీర్చుకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే ఆదివారం తెల్లవారుజామున పొలంలో దున్నే పనుల కోసం మోటార్ ఏర్పాటు చేయడానికి వెళ్లిన సమయంలో, ఓడల బావి ఉన్న ప్రదేశం ఒక్కసారిగా భూమిలోకి కుంగిపోవడంతో బావి పూర్తిగా కనిపించకుండా పోయింది. ఈ ఘటనతో రైతు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టి నిర్మించుకున్న బావి క్షణాల్లో భూమిలో కలిసిపోవడంతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని రైతు కొండా చందర్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ఎల్లంపల్లి, నంది, గాయత్రి పంప్‌హౌస్‌లను సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో పర్యటన.. పాల్గొన్న
- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 2:**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఎల్లంపల్లి, నంది పంప్‌హౌస్, గాయత్రి పంప్‌హౌస్ సందర్శన కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ తదితరులతో కలిసి పంప్‌హౌస్‌లను సందర్శించి సంబంధిత అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మార్కు లక్ష్మణ్, ఉప్పు రాజకుమార్, సందీప్ రావు, రాజమల్లు, వెన్నం రవీందర్, బోయిన్ శ్రీనివాస్, శైలేంద్ర రాములు, పూదరి చంద్రశేఖర్, సురేష్ బాబు, బాలసాని శీను, వైద్య శీను, వివేక్ పటేల్, పల్లె మధు, శంకర్, నటరాజ్, పాల అంజన్న, సర్వేష్, లక్ష్మణ్, పెద్దాపూర్ లక్ష్మణ్తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనిగండ్లపాడులో వైభవంగా ముత్యాలమ్మ బోనాలు...

- వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు...





**అనిగండ్లపాడు ఆగష్టు 2 మన ప్రజావాణి :** అనిగండ్లపాడు గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామస్థులు ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు, గ్రామంలోని మహిళలు తలపై బోనాలతో సాంప్రదాయ వస్త్రధారణలో డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు,ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, వైభవంగా పూజలు నిర్వహించారు, గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గొర్రెలు--మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి: లింగయ్య షెఫర్డ్



**నడి కూడా ప్రజావాణి ఆగస్టు1:**ఆగస్టు 22--24 రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు న్యూస్ వరికోలు, నడికూడ గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ఈ నెల 22, 23, 24 తేదీలలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా చెంగిచెర్లలో జరగనున్న గొర్రెలు--మేకల పెంపకందారుల సంఘం 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య షెఫర్డ్ పిలుపునిచ్చారు. ఆదివారం నడికూడ మండలం వరికోలు గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సంఘం విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గొర్రెలు, మేకల పెంపకందారులు మేత, తాగునీరు, పశువైద్య సేవలు వంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గొర్రెలు, మేకలకు బీమా సౌకర్యం కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి గొర్రెల కాపరికి నెలకు రూ.5,000 పెన్షన్ ఇవ్వాలని, గొర్రెలు మేపే సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కాపరుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. సొసైటీలు ఉన్న ప్రతి గ్రామంలో ప్రభుత్వ మేత భూములు కేటాయించాలని, భూములు లేని ప్రాంతాల్లో ప్రభుత్వం కొనుగోలు చేసి అందించాలని కోరారు. చదువుకున్న యువతకు 75 శాతం సబ్సిడీతో గొర్రెల ఫారాల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వ పశువైద్యశాలల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయడంతో పాటు గొర్రెలు, మేకలకు వచ్చే వివిధ రోగాలకు ఉచితంగా మందులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు,జిల్లా డైరెక్టర్ బండారి నారాయణ, సంఘం జిల్లా కమిటీ సభ్యులు, పరకాల మండల కార్యదర్శి కుమార్, కురుమ కుల సంఘం వరికోలు గ్రామ పెద్ద బాలుగు రఘుపతి, కుల సంఘ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్‌నగర్ ఇంటి చోరీ కేసు ఛేదించిన పెద్దపల్లి టౌన్ పోలీసులు --

- నిందితుడు అరెస్ట్



**ఎస్ ఐ నరేష్ ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 2:** హనుమాన్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఇంటి చోరీ కేసును పెద్దపల్లి టౌన్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మే 27న హనుమాన్‌నగర్‌కు చెందిన రాయిని రమాదేవి, అర్జున్ దంపతులు ఉదయం 8 గంటలకు తమ ఇంటికి తాళం వేసి పని నిమిత్తం సుల్తానాబాద్‌కు వెళ్లారు. సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని బీరువాలో భద్రపరిచిన 5 గ్రాముల బంగారు చెవి కమ్మల జత, 10 గ్రాముల బరువున్న రెండు బంగారు ఉంగరాలు, ఒక జత వెండి కాళ్ల పట్టీలు గుర్తుతెలియని దుండగులు అపహరించినట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితులు మే 30న పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఆగస్టు 2న ఉదయం 11:30 గంటల సమయంలో పెద్దపల్లి భూమ్‌నగర్ ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మిర్యాల రంజిత్ రెడ్డి (25), తండ్రి: కొండల్ రెడ్డి, నివాసం: శాంతినగర్ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో హనుమాన్‌నగర్‌లో జరిగిన ఇంటి చోరీకి పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. నిందితుడిని అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పెద్దపల్లి టౌన్ పోలీసులు తెలిపారు.

## కష్టసుఖాల్లో పాలుపంచుకున్నోడే నిజమైన స్నేహితుడు.

- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్.

**రాయపోల్ ఆగస్టు 02 (ప్రజావాణి)**స్నేహానికి కులమతాలు, ప్రాంతాలు, వయోభేదాలు అడ్డుకావని, కష్టసుఖాల్లో ఒకరికొకరు అండగా నిలిచేవాడే నిజమైన స్నేహితుడని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రాయపోల్‌లో తన స్నేహితులతో కలిసి ఆయన స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ జీవితంలో ఎన్నో కష్టసుఖాలు ఎదురవుతాయని, వాటిని స్నేహితులతో పంచుకోవడం ద్వారా మనసుకు ఎంతో ధైర్యం లభిస్తుందని అన్నారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఎలాంటి కులమత భేదాలు లేకుండా ఏర్పడే ఆత్మీయ బంధమే స్నేహమని పేర్కొన్నారు. నిజమైన స్నేహం జీవితాంతం కొనసాగుతుందని, కష్టకాలంలో



అండగా నిలిచి, సంతోష సమయంలో ఆనందాన్ని పంచుకునే వ్యక్తే నిజమైన స్నేహితుడని తెలిపారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా స్నేహితులు సికిందర్, గంప మహేందర్, శ్రీనివాసు, బుచ్చన్న, చింతకింది మంజూర్, రమేష్, వెంకట్‌రెడ్డిలతో కలిసి ఫారూఖ్ హుస్సేన్ ఆత్మీయంగా గడిపారు. సుమారు గంటపాటు ఒకరినొకరు పలకరించుకుంటూ, గత జ్ఞాపకాలను



నెమరువేసుకున్నారు. స్నేహితుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే అందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. స్నేహం జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల లాంటిదని, ఎన్ని సంవత్సరాలు గడిచినా స్నేహితుల మధ్య ఆత్మీయత, అనురాగం చెక్కుచెదరకుండా ఉండాలని ఫారూఖ్ హుస్సేన్ ఆకాంక్షించారు.

## డాక్టర్ నిర్లక్ష్యమా... లేక సిబ్బంది బాధ్యతారాహిత్యమా...?

- పసర ఆసుపత్రికి రోగులు రావడమే మానేశారు.
- 110 నుండి 50 కి పడిపోయిన ఓపి.
- ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పోతోంది.

**గోవిందరావుపేట/ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి) పసర:** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు రావడం పూర్తిగా మానేస్తున్నారు. దీనికి సజీవ ఉదాహరణ పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. గత ఆరు నెలల క్రితం సుమారుగా పసర ఆసుపత్రికి రోజుకు 110 ఓపి కేసులు వచ్చేవి. కానీ ఇప్పుడు రోజుకు 50 మంది రోగులు కూడా రావడం లేదు. అంటే సగానికి పైగా రోగుల సంఖ్య పడిపోయింది. ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు కాగితాలపైనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసుపత్రి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, తప్పనిసరిగా పనిచేయాలి. కానీ వాస్తవంలో వైద్యులు, సిబ్బంది సకాలంలో





రాకపోవడంతో రోగులు గంటల తరబడి ఎదురుచూసి, చివరికి నిరాశతో, వెనుతిరుగుతున్నారు. డాక్టర్ ఎప్పుడు వస్తారో తెలియదు. వచ్చినా త్వరగా వెళ్లిపోతారు అని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రశ్న – బాధ్యత ఎవరిది? ఇది డాక్టర్ నిర్లక్ష్యమా..? లేక మొత్తం వైద్య సిబ్బంది బాధ్యతారాహిత్యమా?" అని గ్రామస్తులు నిలదీస్తున్నారు. జ్వరం, దగ్గు వంటి చిన్న సమస్యలకు కూడా ప్రజలు వందలు ఖర్చు చేసి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.

వెంటనే చర్యలు తీసుకోవాలి – గ్రామస్తుల డిమాండ్

ఈ పరిస్థితిపై గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి వచ్చేలా కఠిన చర్యలు తీసుకోవాలి. బయోమెట్రిక్ విధానం అమలు చేయాలి. ప్రతిరోజు హాజరైన సిబ్బంది వివరాలు నోటీసు బోర్డుపై ఉంచాలి. అని డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు ఉన్న చివరి నమ్మకం కూడా పోతుందని హెచ్చరిస్తున్నారు.. వర్షాకాలంలో అంటువ్యాధులు పెరుగుతున్న ఈ సమయంలోనైనా జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి, పసర ఆసుపత్రిలో సమయపాలన అమలు చేసి ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## హాలో రజక చలో సిద్దిపేట

- రజక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పని చేద్దాం.
- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

**సిద్దిపేట ఆగస్టు 02 (ప్రజావాణి)**తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నవంబర్ మాసంలో జరిగే 4వ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ప్రవేట్ పంక్షన్ హాల్ జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గోపి రజక, రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో అన్ని రంగాలలో ముందుకు పోతున్న రజకుల జీవితాలు మారడం



లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రజకులు చైతన్యవంతం కావడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో రజక బాంధవులందరు వారి పిల్లలను విద్యావంతులను చేయాలనీ పేర్కొన్నారు.. ఇప్పుడున్న ఈ తరుణంలో రజకుల కుటుంబాలలో విద్యా పెరిగితేనే చైతన్యం పెరుగుతుందన్నారు. అలాంటి సందర్భంలో చైతన్యం పెరిగితేనే మన హక్కులను సాధించుకుంటామని చెప్పారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆవిర్భావం నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ నవంబర్ మాసం చివరి వారంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాష్ట్ర రజక కులబందావులతో కలిసి నాలుగో మహాసభను విజయవంతం చేయాలన్నారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షుడు సంగెం ఎల్లన్న, రాష్ట్ర ఉప అధ్యక్షుడు సంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నరసింగరావు, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, నార్లగిరి కుమార స్వామి, సి హెచ్. యాదగిరి, జూపల్లి నర్సింలు, దుర్గయ్య , గణపతి చందూ, గణపతి నర్సింలు, రిటైర్డ్ ఎవీ ఎం ప్రభాకర్, చెన్నయ్య, లక్ష్మయ్య, సిద్దయ్య, మహేష్, సోమయ్య, భిక్షపతి, మల్లయ్య, తదితరులుపాల్గొన్నారు.

## సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న బొడ్డపాడు హాస్టల్

- ఉద్యమాలు చేస్తే వచ్చిన హాస్టల్లో అన్ని అవస్తలు
- హాస్టల్లో సరిపడ స్టాఫ్ కొరత ఉంది
- ఇక్కడ వార్డెన్ ను పాత టెక్కలి హాస్టల్ కు ఇన్ ఛార్జ్ గా వేసారు.
- కుక్ పోస్టు రెండేళ్లుగా ఖాళీగా ఉంది. అటెండర్ కూడా ఖాళీ గా ఉంది

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మండలము బొడ్డపాడు గ్రామము లో నీ బిసి హాస్టళ్ళ కు ఉద్యమ చరిత్ర





ఉంది.. నిరహార దీక్షలు తో వచ్చినా బొడ్డపాడు హాస్టల్ లో సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న హాస్టల్ పరిస్థితి. అధునాతన భవనము లో నడుస్తున్న బీవీ హాస్టల్ ప్రస్తుతము విబ్బంది లేకు ఇబ్బంది పడుతున్నారు .ముక్యంగా వంట మనిషి లేక పోవడము వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వార్డెన్ జేబు మనీ తో ప్రైవేటు గా వంట మనిషిని ఏర్పాటు చేసి విద్యార్థులకు బోజనాలు ఇస్తున్నామని వార్డెన్ చెప్పారు. ఇబ్బందుల్లో ఉన్నా హాస్టల్ వార్డెన్ ను పాత టెక్కలి కు ఇన్ ఛార్జ్ గా వేసారు.. దీంతో ఇక్కడ విద్యార్లో అలజడి ఉంది. ఇప్పటి కైన ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ బిసి హాస్టల్ కు అవసరమైన ఉద్యోగుల ను వేసి ఇక్కడ విద్యార్థులను ఆదు కోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

## ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు

- వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి
- రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి
- అనంతపురం నగరంలో రెడ్డి సంఘం ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

**అనంత పురం బ్యూరో ఆగస్టు 02 ప్రజా వాణి :**ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని , రెడ్ల సంక్షేమం కోసం,వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగుల కుంట నరేష్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం అనంతపురం నగరంలోని రెడ్డి సంఘం ప్రాంతీయ కార్యాలయాన్ని గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం రాజకీయ పార్టీకి సంబంధించినది కాదని, రెడ్ల హక్కుల కోసం, రెడ్ల ఐక్యత కోసం, సమస్యల నమస్కారం కోసం గత దశాబ్ద కాలంగా నిరంతరం పోరాటం చేస్తానని పేర్కొన్నారు. రెడ్లు తమకు ఎదురయ్యే ఏవైనా సమస్యల



నుఈ నూతన కార్యాలయానికి వచ్చి తెలియజేయొచ్చని ఆ సమస్యలను పరిష్కరించడానికి సంఘం నాయకులు సా య శక్తుల కృషి చేస్తా మని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో రెడ్డి కులస్తులు ఉన్నప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ ఇంతవరకు రెడ్డి కార్పొరేషన్ కు పాలకవర్గాన్ని ఎంపిక చేయలేదని, వెంటనే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుచేసి పాలకవర్గాన్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయానికి ఉపాధి పథకాన్ని అనుసంధానం చేయాలని, రెడ్డి కాంట్రాక్టుల పట్ల , ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని అన్నారు. జిల్లా అధ్యక్షులు పాటిల్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లాలో రెడ్లకు ఏ సమస్య వచ్చినా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఎల్లప్పుడూ తోడుగా ఉండడానికే ఇక్కడ నూతన కార్యాలయం ప్రారంభించామని



తెలిపారు. రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి రెడ్ల కోసం రాజకీయాలకు హోదాలకు అతీతంగా నిజాయితీగా పనిచేస్తున్న ఏకైక సంఘం ఆంధ్రప్రదేశ్ రెడ్డిసంగం పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర సలహాదారులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి ఉద్యోగులను ప్రజాప్రతినిధులను అధికారులను కాంట్రాక్టుల ను,వ్యాపారవేత్తలను ప్రభుత్వం ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఈ ప్రభుత్వం ఇదేవిధంగా రెడ్లను ఇబ్బంది పెడితే పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా సంఘం నాయకుల ఆధ్వర్యంలో పలువురు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నితిన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి అరవింద్ రెడ్డి, నగర అధ్యక్షులు హనుమంత రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ప్రజావాణి వార్త కథనాలకు స్పందన...!

- మధిర రైల్వే స్టేషన్ ను పరిశీలించిన దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్...?
- రెండు రోజుల్లో మంచినీళ్లు ఇస్తారట..!
- అసంపూర్తిగా అమృత్ భారత్ పనులు...?
- కాంట్రాక్టర్లకు మద్దతుగా నిలుస్తున్న రైల్వే అధికారులు...?
- దక్షిణ కోస్తా డివిజన్లో మదనపడుతున్న మధిర రైల్వే స్టేషన్...?
- విశాఖపట్నం... విజయవాడ కేంద్రంగా మధిర పరిశీలన..?
- 100 గ్రామాలకు కూడలికి కష్టాలు తీరేది ఎన్నాళ్లకు ఎన్నేళ్ళకు..?
- అభివృద్ధి పనులు నత్తనడకన చిత్తశుద్ధి లేని రైల్వే అధికారులు...?
- మన ప్రజావాణి సమగ్ర కథనం..5


మధిర రైల్వే స్టేషన్ నీటి సమస్యకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమా...?

- అమృత్ భారత్ నిధుల తో అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం...?
- సంవత్సరంకు పైగా నీటి సమస్యతో ప్రయాణికులు ఉద్యోగులు సతమతం
- పట్టించుకోని ఐ ఓ డబ్ల్యు అధికారులు...?
- మా పరిధిలో ఉండదు అంటున్న స్టేషన్ మాస్టర్లు...?
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...2

మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?


మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?

- గత మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- డివిజనల్ స్థాయి అధికారులు స్పందించాలంటున్న ప్రయాణికులు


మధిరలో దారి తప్పిన అమృత్ భారత్...?

మధిర రైల్వే స్టేషన్ నీటి సమస్యకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమా...?

మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?


బుధవారం, జూలై 22, 2026 | జనరల్ న్యూస్

రైల్వే లో మూడు ప్రధాన శాఖ ల మధ్య సమన్వయ లోపం నిర్లక్ష్యం..?

మధిర రైల్వే స్టేషన్ లో త్రాగునీరు కరువు...?

మధిర రైల్వే స్టేషన్ నీటి సమస్యకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమా...?

మధిరలో దారి తప్పిన అమృత్ భారత్...?







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని మధిర రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పథకం కింద ఎంపికై రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోగా దక్షిణ మధ్య రైల్వే అధికారుల పనితీరు వలన ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుందని మధిర రైల్వే స్టేషన్ ప్రయాణికులు పరిసర గ్రామాల ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు మధిర రైల్వే స్టేషన్ లో మౌలిక సదుపాయాల కల్పన ప్రభుత్వ ప్రకటనకు విరుద్ధంగా ఉండదని పనులు దక్కించుకున్న కొందరు కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రయాణికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక గత కొన్ని రోజులుగా ప్రత్యేక వార్తా కథనాలు అందిస్తున్న సంగతి తెలిసిందే. దక్షిణ కోస్తా డివిజన్లో గత రెండు నెలల క్రితం మధిర వరకు విలీనం చేయటంతో మధిర దక్షిణ మధ్య రైల్వే నుంచి విడిపోవడంతో ప్రయాణికులకు స్థానికులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ప్రధానంగా గత సంవత్సర కాలం నుండి రైల్వే స్టేషన్లో కనీసం మంచినీళ్లు దొరకని పరిస్థితి నెలకొన్నదని సమాచారం. అభివృద్ధి పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. విశాఖపట్నం వయా విజయవాడ కేంద్రంగా రైల్వే శాఖ అధికారులు రాకపోకలు సాగిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉండటంతో మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు నత్త నడకన సాగుతున్నట్లు స్థానిక ప్రజలు ప్రయాణికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. దీంట్లో ప్రధానంగా ఐ ఓ డబ్ల్యు ఇంజనీరింగ్ విభాగం అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదని ఆరోపణలు విమర్శలు ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే లో ఉన్న మధిర రైల్వే స్టేషన్ అభివృద్ధి పట్ల రైల్వే అధికారులు సరిగా స్పందించడం లేదని ఆరోపణలు విమర్శలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. మధిర రైల్వే స్టేషన్ పరిధిలో సుమారు 100 గ్రామాలు కూడలిగా ఉన్నట్లు స్థానికులు అంగీకరిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు వారధిగా ఉన్నప్పటికీ ఆశించిన మేర అభివృద్ధి పనులు జరగడంలేదని రైల్వే అధికారులు పనిచేయటం లేదని పలువురు ప్రయాణికులు సిబ్బంది ఉద్యోగులు అంగీకరిస్తున్నారు. ఈ రైల్వేస్టేషన్లో ప్రధానంగా మంచినీటి సమస్యతో పాటు రెండో ప్లాట్ఫారంలో చెట్ల నిర్మాణం ఇండికేటర్ డిస్ప్లే బోర్డులు కొత్త రైల్ల నిలుపుదల లాంటి డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తున్నట్లు సమాచారం. మన ప్రజావాణి వార్త కథనాలకు స్పందనగా దక్షిణ కోస్తా జనరల్ మేనేజర్ సందీప్ మాధుర్ శనివారం పరిశీలించినట్లు తెలిసింది. ఈ మేరకు మధిర పట్నంకు చెందిన ఓ పార్టీ నాయకులు మధిర రైల్వే స్టేషన్ లో ఉన్న సమస్యలపై మెమోరాణం అందించారు. ఈ సందర్భంగా జిఎం సందీప్ మాదూర్ ఆదేశిస్తూ వేగవంతంగా పనులు జరగాలని మంచినీటి సమస్యపై కొంత అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంపై ఐఓడబ్ల్యూ ఏఈ ని మన ప్రజావాణి ఖమ్మం బ్యూరో ప్రతినిధి మంచినీటి సమస్య తీరిపోయిందని కలెక్షన్ ఇచ్చామంటూ వాస్తవాలకు విరుద్ధంగా ప్రకటించడం విశేషం. క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రజావాణి ప్రతినిధి ఐఓడబ్ల్యు ఏ ఈ వివరణ వాస్తవాలకు దూరంగా ఉందని మంచినీటి సమస్య యధావిధిగా ఉన్నట్లు తేలింది. పైగా ఓ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి స్పందిస్తూ జిఎం ప్రోగ్రాం ఉండడం వలన మోటర్లు సామర్థ్యం తనిఖీ చేయలేదని అంగీకరించారు. సంబంధిత అధికారుల వివరాలు అడిగితే మౌనం వహించటం అధికారుల పనితీరుకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిందని పలువురు స్థానికులు ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. కాగా ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డి ఇటీవల ఢిల్లీలో రైల్వే ఉన్నతాధికారులకు రైల్వే మంత్రికి వినతి పత్రం అందించినట్లు సమాచారం.

ఇంతకీ... అమృత్ భారత్ అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారు కాలేదా లేక అధికారులే బినామీలుగా పనులు చేస్తున్నారా...? సమాచారం అందించడంలో మతలబు ఏంటో... ఇలాంటి కొన్ని సమగ్ర అంశాలపై రేపటి కథనం... 6లో వేచి చూడండి....!

# వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని అక్కమ్మ దేవత ఆశీస్సులు కూటమి ప్రభుత్వం పై ఎల్లప్పుడూ ఉండాలని....

- మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు సేవలు అందించాలని...
- అభివృద్ధిలో పుట్టపర్తి నియోజవర్గం అగ్రస్థానంలో నిలవాలని అమ్మవారిని కోరుకున్నా.
- పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా అక్కమ్మ దేవాలయాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- పుట్టపర్తి మండలం సుబ్బరాయనిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో ఉన్న అక్కమ్మ గారి పరష కు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- ఉరుములు,మేళాలతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె కు ఘన స్వాగతం పలికిన అక్కమ్మ దేవత పూజారులు
- ఎద్దుల బండ్ల పై ఆలయం చుట్టూ ప్రదక్షణ





**అనంత పురం ఆగస్టు 02 మన ప్రజా వాణి** రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని,మరో 20 ఏళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజలకు సేవలు అందించాలని అక్కమ్మ దేవతలను కోరుకున్నట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం సుబ్బరాయనిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలోని ప్రసిద్ధ అక్కమ్మ దేవత ఆలయంలో నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి జన్మదినం సందర్భంగా అక్కమ్మ దేవాలయాల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించిన ఆయన, రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అలాగే కూటమి ప్రభుత్వంపై అక్కమ్మ దేవత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్ర అభివృద్ధి మరింత వేగంగా కొనసాగాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరో 20 సంవత్సరాలు ప్రజలకు ముఖ్యమంత్రిగా సేవలందించేలా అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నాయకత్వంలో అన్ని విధాలుగా అభివృద్ధి చెంది అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవాలని ప్రత్యేకంగా మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి అక్కమ్మ దేవత ఆలయ పూజారులు, భక్తులు ఉరుములు, మేళతాళాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం సంప్రదాయబద్ధంగా ఎద్దుల బండిపై ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, టీడీపీ ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్ సహకార సొసైటీ అధ్యక్షులు విజయ కుమార్ ,మాజీ జెడ్పీటీసీ శ్రీరామ్ నాయక్ ,మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, నాగరాజు,పుల్లప్ప ,మహేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అయ్యప్ప శ్రీనివాస్



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 02(మన సమగ్ర ప్రజావాణి):** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ఆయన జన్మదినం సందర్భంగా ఆర్మూర్ అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజా సేవలో విశేష అనుభవం కలిగిన సీనియర్ నాయకుడిగా సుదర్శన్ రెడ్డి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలకు అవసరమైన సమయంలో మార్గనిర్దేశం చేసే నాయకుడిగా ఆయన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. సుదర్శన్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎం ఎస్ పి జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ విశ్వనాథ కు సన్మానం





**అనంత పురం ఆగస్టు 02 ప్రజా వాణి** పద్మ మంద కృష్ణ మాదిగలి నాయకత్వంలో అనంతపురం జిల్లా తాడిపత్రి వాసి గత 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి మాటే శాసనంగా పనిచేస్తూ అనేక ఉద్యమాల్లో చురుకుగా పనిచేస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించి ప్రస్తుతం పద్మశ్రీ మందకృష్ణ మాదిగలి జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీలు రద్దు పరిచిన అనంతరం మా జిల్లా వాసి పెద్దలు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగలి జాతీయ పొలిట్ బ్యూరో చైర్మన్ ఎం ఎస్ పి జాతీయ అధికార ప్రతినిధి గా అత్యున్నత బాధ్యతలు అప్పగించి నియమించినందుకు త్యాగాలకు నిలయమైన అనంతపురం జిల్లాకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించినందుకు మాదిగల మహాత్ముడు వర్గీకరణ విజయసారథి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగలి గారికి ఉమ్మడి అనంతపురం జిల్లా తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు అనంతపురం పట్టణంలో ఆర్ట్ కళాశాల డ్రామా హాల్ లో డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగలి కి ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఈ ఎఫ్‌తరఫున ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ సీనియర్ నాయకులు సాకే అమర్నాథ్ మాదిగ వై గంగాధర్ మాదిగ పీకే గంగరాజు మాదిగ మధుసూదన్ మాదిగ శివ మాదిగ నాగరాజు మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగ సీనియర్ నాయకులు గుంటకల్లు నరసింహులు మాదిగ కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు మండలపల్లి రాయుడు శ్రీకాంత్ రాము రాయదుర్గం నియోజకవర్గ నాయకులు గలగల శ్రీను సవారప్ప మాదిగ సతీష్ మాదిగ రాజు మాదిగ నందీష్ మాదిగ ధనంజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుల దినోత్సవ సందర్భంగా... పేద మహిళకు అర్థిక సాయం చేసిన గ్రీన్ ఆర్మీ సస్థ..



**పలాస ప్రజావాణి ప్రతినిధి :** స్నేహితుల దినోత్సవ సందర్భంగా పేద మహిళలకు ఆర్థిక సహాయం చేసినగ్రీన్ ఆర్మీ సభ్యులు.. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనే లు గోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం తో పాటు పేదలకు సేవ చేయాలన్నా మంచి ఉద్దేశ్యంతో ఒక స్నేహితుని సూచన మేరకు.. ఒక కాలు కోల్పోయి.. ఎవరికి చేయి చాపకుండా... ఆత్మ అభిమానంతో గాజులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న మార్పు సరోజినీ ను గ్రీన్ ఆర్మీ వారు కలసి తోచిన సహాయం చేసి... యోగక్షేమాలు కనుక్కోవడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ కార్యదర్శి బందాపు తిరుమల సిఐటియు గణపతి ఇరిగేషన్ అధికారి పొట్నూరు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు దాస శ్రీనివాసరావు గేదెల జగదీశ్వర్ రావు కిషోర్ పాత్రో గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకలయాం సుందర్ ఇషా ప్రకృతి తదితరులు పాల్గొన్నారు.

# బి ఎల్ ఓ లకు ఘన సన్మానం



**మునగాల, ఆగస్టు 2,మన ప్రజావాణి** .మునగాల మండల కేంద్రం లో గల ఏడు పోలింగ్ బూత్ లలో సంబంధించిన ఓటర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను ఎంతగానో శ్రమించి విజయవంతంగా నూటికి నూరు శాతం పూర్తి చేసిన బి ఎల్ ఓ లను కాంగ్రెస్ పార్టీ మునగాల మండల సీనియర్ నాయకులు ఉప్పల జానకి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వారిని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి తెలుగు వారి సాంప్రదాయం ప్రకారం ఆడపడుచులకి చీరలు కానుకగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప్పుల జానకి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటుని కోల్పోవద్దు అన్న నినాదంతో గ్రామంలో ఎంతగానో శ్రమించి వారికి ఓటు హక్కును కల్పించినందుకుగాను వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్ , ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, సన్మాన గ్రహీత బిఎల్ఓ లు రూప,సంధ్యా రాణి, మణెమ్మ, అనిత, మాణిక్యం,ఎల్లమ్మ ,శ్రీను,గ్రామ శాఖ అధ్యక్షులు ఈదారావు,వార్డు మెంబర్ మనుపాటి నాగరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ పాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగి వేణుగోపాల్ ఆత్మహత్య యత్నం పై రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి స్పందించాలి

- మాజీ బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ ముదిగొండ మండల ప్రబారి



**ముదిగొండ ఆగస్టు 2 ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్రశీలో కాంగ్రెస్ పార్టీ హామీల వల్ల ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.. ఈ ఆత్మహత్య యత్నం కు రాష్ట్ర ప్రభుత్వంమే బాధ్యత వహించాలనీ, ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వేణుగోపాల్ ఆత్మహత్య యత్నం చేసుకోవడం విషయం అత్యంత బాధాకరం అని మాజీ బిజెవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్ పేర్కొన్నారు, ఆయన ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను. వేణుగోపాల్ ఆత్మహత్య యత్నం పరిస్థితులపై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. ఒకవేళ నిరుద్యోగ సమస్యలు, ఉద్యోగాలపై నిరాశ లేదా ఇతర కారణాలు ఈ ఘటనకు దారితీసి ఉంటే, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. ముఖ్యంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ విడుదల వంటి అంశాలపై ఆలస్యం లేకుండా నిర్ణయాలు తీసుకుని, నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి. యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఉపాధి అవకాశాలు పెంచే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# కొత్తపల్లి గోరి మండల వార్డు సభ్యుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

● మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరాల రాజేందర్ ఏకగ్రీవం



**రేగొండ, ఆగస్టు 02 (మన ప్రజావాణి):-** తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో వార్డు సభ్యుల సమావేశం ఆదివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని చర్చించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గోరి మండల వార్డు సభ్యుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరాల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ సమస్యల పరిష్కారానికి, వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్క వార్డు సభ్యుడు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో వార్డు సభ్యుల హక్కుల సాధనకు, ఎదురవుతున్న సవాళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీనివాస్ కాలనీ నూతన అధ్యక్షుడిగా తోటకూర చందర్ యాదవ్



**మేడిపల్లి ఆగస్టు 02( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షునిగా తోటకూర చందర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వార్షిక సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీకి తీర్మానం చేసి ఎన్నికల నిర్వహణకు ముగ్గురితో కమిటీ వేయడం జరిగింది. ప్రొఫెసర్ ఆంజనేయులు, డాక్టర్ బి.రాంచంద్రం, గంగాధర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గా నియమించడమైనది. వారు కాలనీ వాసులు అందరి అభిప్రాయాలు తీసుకుని నూతన అధ్యక్షుడిగా తోటకూర చందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వేమునూరి మురళీధర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో పనిచేస్తానని, రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి సమస్యలను పరిష్క రించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ కాలనీ వెల్ఫేర్ అసోసి యేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసు నాగయ్య.




**మునగాల ,అక్టోబర్ 2 ,మన ప్రజావాణి.** మునగాల మండల నూతన ఎస్ ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన మల్లు సంజీవరెడ్డిని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన మునగాల మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసు నాగయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను కాపాడడానికి తన వంతుగా కృషి చేస్తానని ప్రజలందరీ సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుల్లెద్దు వెంకటేశ్వర్లు , జిల్లే పెల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్-- 2026లో జోగిపేట విద్యార్థుల సత్తా









**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 02 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ --2026 కోబుడో కరాటే టోర్నమెంట్ జరిగింది. సంగారెడ్డి జిల్లా అందోల్ మండల్ జోగిపేటకు చెందినటువంటి క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. సంగారెడ్డికి చెందిన గ్రాండ్ మాస్టర్ ఎం.డి. సాజిద్ ఆధ్వర్యంలో, జోగిపేటకు చెందిన కోచింగ్ మాస్టర్ అశోక్ శిక్షణలో మొత్తం 10 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని పలు పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. గోల్డ్ మెడల్ విజేతలు:బైండ్ల జోష్ణ జమీల్ విఖ్యాత్ జస్వంత్ సిల్వర్ మెడల్ విజేతలు:ప్రణయ్ రితీష్ కుశ్వంత్ సాయి విఅన్ష్ అభిరామ్ విజేతలను గ్రాండ్ మాస్టర్ ఎం.డి. సాజిద్, కోచ్ అశోక్ మాస్టర్, తల్లిదండ్రులు అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో జోగిపేట, సంగారెడ్డి జిల్లాకు చెందిన మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు.

# తల్లి పాలే శిశువుకు తొలి టీకా

- ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి.
- పుట్టిన గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలి.
- తొలి ఆరు నెలలు తల్లి పాలే ఇవ్వాలి.
- అంగన్వాడీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలి.
- మంత్రి సీతక్క



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** ప్రపంచ తల్లి పాల వారోత్సవాల (ఆగస్టు 1--7) సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి తల్లి, ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యతను చేరవేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. తల్లి పాలు ప్రతి శిశువుకు తొలి హక్కు, ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ పోషకాహారమని మంత్రి పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి రోగనిరోధక టీకాలా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని మంత్రి చెప్పారు. తల్లి పాల వారోత్సవాలను కేవలం అధికారిక కార్యక్రమాలుగా కాకుండా ప్రజల్లో చైతన్యం కలిగించే ఉద్యమంగా నిర్వహించాలని మంత్రి సీతక్క సూచించారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, గ్రామాలు, వార్డుల్లో అవగాహన సమావేశాలు, ఇంటింటి సందర్శనలు, కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి తల్లిపాలపై విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సూపర్వైజర్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించి గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల లోపు శిశువుల తల్లులు, రెండేళ్ల లోపు పిల్లల తల్లులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వాలని మంత్రి సూచించారు. తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ శాస్త్రీయ అవగాహన కల్పించాలని, కుటుంబ సభ్యులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని కోరారు. ప్రసవం జరిగిన ప్రతి ఆసుపత్రిలో పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. తల్లి పాల ప్రోత్సాహంలో అంగన్వాడీ వ్యవస్థ కీలక పాత్ర పోషించాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రం తల్లి శిశు ఆరోగ్యానికి మార్గదర్శక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. పోషకాహార లోపం లేని తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి శిశువుకు ఆరోగ్యవంతమైన జీవితానికి తల్లి పాలే బలమైన పునాది అని అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, వైద్యులు, మహిళా సంఘాలు, అంగన్వాడీ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించేలా సమాజమంతా బాధ్యతతో ముందుకు రావాలని కోరారు.

# ఉక్కు సంకల్పానికి ప్రతిరూపం -- డాక్టర్ పూజిత (IRS)



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):-** జన్మస్థలం మనిషిని నిర్ణయించదు. వారి సంకల్పమే శిఖరాలను నిర్ణయిస్తుంది. ఈ వాక్యానికి సజీవ నిదర్శనం డాక్టర్ పూజిత (IRS). సవాళ్లకు, సంఘర్షణలకు ప్రతీకగా నిలిచిన కడప నేలపై జన్మించిన ఆమె... ఉప్పెనను ఛేదిస్తూ తీరం చేరిన అలలా, ప్రతి అడ్డంకిని అధిగమిస్తూ దేశ అత్యున్నత సేవా శిఖరాలను అధిరోహించిన ఉక్కు మహిళ. వినయం ఆమెకు ఆభరణం... ఆత్మవిశ్వాసం ఆమెకు ఆయుధం... సేవాభావం ఆమెకు జీవన తత్వం. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా ఒదిగి ఉండటం, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించడం, సమస్యలను సహనంతో, చాకచక్యం తో పరిష్కరించడం ఆమె వ్యక్తిత్వానికి ప్రతిబింబం. సమ్మక్క--సారలమ్మల పోరాట స్ఫూర్తి, చాకలి ఐలమ్మ ధైర్యం, రాణి రుద్రమదేవి వీరత్వం, సావిత్రిబాయి ఫూలే విద్యా స్ఫూర్తి---ఈ నాలుగు మహనీయుల స్ఫూర్తి ఆమెలో ప్రతిధ్వనించినట్లు ఆమె జీవితం చెబుతోంది. దేవుడిని నమ్ముతాను... కానీ నా విజయాన్ని దేవుడిపై వదిలేయను. నా కృషినే నా అదృష్టంగా మలుచుకుంటాను" అనే భావజాలంతో ఆమె ప్రతి అడుగు ముందుకు వేసింది. విద్యార్థి దశలో ఎన్నో అవమానాలు, బంధువుల నిరుత్సాహపరిచే మాటలు, సామాజిక ఒత్తిళ్లు ఎదురైనా వెనుకడుగు వేయలేదు. వైద్య విద్య కోసం చేసిన పోరాటంలో NEET పరీక్షలో విజయం సాధించింది. మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, ధైర్యంగా వాటిని అధిగమించి వైద్య విద్యను విజయవంతంగా పూర్తిచేసింది. డాక్టర్‌గా అనేకమంది ప్రాణాలను కాపాడుతూ సేవలందించినా, ఆమె మనసులో ఒక ప్రశ్న ఎప్పుడూ మిగిలింది. ఇంకా విస్తృతంగా దేశానికి సేవ చేయలేనా?" ఆ ప్రశ్నే ఆమె జీవితాన్ని కొత్త దిశగా మలిచింది. తండ్రి ప్రోత్సాహం, తల్లి ప్రేమ, తనపై తనకున్న అపార విశ్వాసం---ఈ మూడు శక్తులను బలంగా చేసుకుని UPSC అనే మహాయజ్ఞంలో పాల్గొని, అచంచల దీక్షతో చదివి ఆల్ ఇండియా 282వ ర్యాంకు సాధించి భారత రెవెన్యూ సేవ (IRS)లో స్థానం సంపాదించింది. శిక్షణ అనంతరం ఆమె ప్రతిభను, అంకితభావాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆమెకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖలో అడిషనల్ ప్రైవేట్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించింది. దేశ భద్రత, పరిపాలన, ప్రజా సేవల రంగాల్లో ఆమె తన విశిష్ట సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆమె భర్త కూడా భారత సాయుధ దళాల్లో ఉన్నతాధికారిగా దేశసేవలో కొనసాగుతుం డటం విశేషం. దేశ రక్షణ, దేశ పరిపాలన---ఈ రెండు రంగాల్లోనూ తమ కుటుంబాన్ని దేశానికి అంకితం చేసిన అరుదైన దంపతులుగా వారు నిలిచారు. డాక్టర్ పూజిత జీవితం ప్రతి యువతికి, ప్రతి యువకుడికి ఒక సందేశం---పరిస్థితులు మనల్ని పరీక్షిస్తాయి... కానీ పట్టుదల మనల్ని చరిత్రలో నిలబెడుతుంది. కష్టాలు శాశ్వతం కావు... సంకల్పమే విజయానికి చిరునామా."ఆమె ప్రయాణం ఒక వ్యక్తి విజయగాథ మాత్రమే కాదు... లక్షలాది కలలకు వెలుగునిచ్చే ప్రేరణ. ఆకాశమే హద్దు కాదని, ఆత్మవిశ్వాసం ఉంటే అసాధ్యం కూడా సుసాధ్యమవుతుందని నిరూపించిన స్ఫూర్తిదాయక మహిళ డాక్టర్ పూజిత అని నాగరాజు అన్నారు.

# రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు గొప్పవి...

- జిల్లా జనరల్ ఆసుపత్రిని...ప్రభుత్వం రిఫరల్ సెంటర్‌గా మార్చింది..!
- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ వైఖరి పై వ్యక్తమైన ఆగ్రహం...
- రోగులకు శాపంగా పెద్దాసుపత్రి.
- ఉన్న రోగం పోతదని వస్తే.. కొత్త రోగాలు వచ్చేలా ఆసుపత్రి తీరు.
- ఇటీవలే ప్రారంభించిన ఎమ్మారై స్కాన్, నిత్యం మూతబడి ఉండటమేంటి...?
- అధ్వానంగా మరుగుదొడ్ల పరిశుభ్రత.
- ఆక్సిజన్ ప్లాంట్ సమస్య వెంటనే పరిష్కరించాలి.
- త్రాగునీరు లేక అల్లాడిపోతున్న రోగులు.
- జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కండోమ్స్ దర్శనం.
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి..







**భూపాలపల్లి నియోజకవర్గం.** భూపాలపల్లి జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన జిల్లా జనరల్ ఆసుపత్రి నేడు సమస్యల నిలయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని సమస్యలపై నిత్యం పేపర్లో ప్రచురితమవుతున్న కథనాలు, ప్రజల నుండి వ్యక్తమవుతున్న సమస్యలను తెలుసుకోవడం కొరకు ఈ రోజు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా ఆసుపత్రిలో తాగునీటి సమస్య, అపరిశుభ్రమైన వాతావరణం, రోగులకు కనీస సౌకర్యాల లేమి, వైద్య సేవలపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలకి రెండు సార్లు విజిట్ చేశాము, ఆసుపత్రికి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులతో మాజీ మంత్రులు హరీష్ రావు కానీ, ఈటెల రాజేందర్ కానీ నిత్యం సమీక్షలు నిర్వహించి జిల్లా ఆసుపత్రి అంటే ప్రజలకు భరోసా, నాణ్యమైన వైద్యం అందించి వారికి నమ్మకాన్ని కల్పించాము. కరోనా కష్ట సమయంలో ఈ ఆసుపత్రి ఎంతో మందికి ఈ ఆసుపత్రిలో చికిత్స అందించాము. కానీ ప్రస్తుతం చిన్న సమస్య వచ్చినా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది జిల్లా జనరల్ ఆసుపత్రా లేక రిఫరల్ సెంటరా అని ప్రశ్నించారు. ఆదివారం వస్తే ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండవా? అత్యవసర పరిస్థితుల్లో వచ్చే పేద ప్రజలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు..ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం బయట నుంచి బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ నిరుపయోగంగా పడివుండడం గండ్ర దృష్టికి వచ్చింది. నిరుపయోగంగా మారిన ట్రాన్ఫార్మర్ ను పరిశీలించారు, అలాగే టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు కొన్ని టాయిలెట్ గదులకు తాళాలు వేసి ఉండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు తరచూ వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం, సంబంధిత అధికారులు కానీ, పక్కనే కూత వేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కానీ, స్థానిక ప్రజాప్రతినిధులే కానీ, మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు స్పందించడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో కూర్చోని MRI స్కాన్ ప్రారంభిస్తివి, ప్రారంభించి నెల రోజులు పైనే అవుతున్న సంబంధిత డాక్టర్స్ లేరు, ఇంకా MRI స్కాన్ సేవలు పనే కాలేదు. ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా చూడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రిలో తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా, ఒక్కసారి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసి ఇక్కడి పరిస్థితులను వెంటనే పరిష్కారం చూపి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు గొప్పవి..జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయండి, ప్రజల ప్రాణాలను కాపాడండి అని ఈ సందర్భంగా కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు



**చెన్నారావుపేట ఆగస్టు 02 ప్రజావాణి** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మూడవ రోజు స్మారక కార్యక్రమాన్ని ఆదివారం రోజు నల్లబెల్లి లోని అయన ఇంటి దగ్గర నిర్వహించారు ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ది చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతకింది వంశీ, అమ్మ రాజేష్, ములుక సాంబయ్య, బోడ సమూ నాయక్, బాదవతు వీరన్న, కేశవరెడ్డి, అంగోత్ వీరసింగ్, బోడ మురళి నాయక్, మల్లాడి వీరారెడ్డి, బానోత్ గణేష్, మెడి సతీష్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు: మొక్కలకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టిన రాక్‌స్టార్ యూత్..



**కోదాడ టౌన్, ఆగస్టు 02/ప్రజావాణి:** పట్టణంలోని 22వ వార్డులో స్నేహితుల దినోత్సవ (ఫ్రెండ్‌షిప్ డే) వేడుకలను రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు ఆదివారం వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులందరూ కలిసి వార్డు ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తాము నాటిన మొక్కలను స్నేహితులుగా భావిస్తూ వాటికి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు కట్టడం విశేషం.ఈ సందర్భంగా రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని, కేవలం మనుషులకే కాకుండా ప్రకృతికి కూడా మనం స్నేహితులుగా మారాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తామని వారు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు రాక్‌స్టార్ యూత్ టీమ్ సభ్యులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శాయంపేట మండల గ్రామాలలో భూ సర్వే గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్





**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని కొత్తగట్టు సింగారం, ప్రగతి సింగారం, నేరేడుపల్లి, వసంతాపూర్ గ్రామాలలో నిర్వహించిన భూ సర్వే గ్రామసభలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,భూ సర్వే ప్రక్రియ ద్వారా గ్రామాల సరిహద్దులు, రైతుల భూముల హద్దులు శాశ్వతంగా నిర్ధారణ అవుతాయని,నిజమైన భూ యజమానులకు ఖచ్చితమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.గతంలో ఉన్న భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా భూ సర్వే కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.రైతుల పట్టా పాస్‌బుక్‌ల ఆధారంగానే రైతు భరోసా, ఇతర వ్యవసాయ సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని, అలాగే వరి,మొక్కజొన్న తదితర పంటల కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటలను విక్రయించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని వివరించారు. రైతుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా భూ సర్వే కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం మహిళలు, రైతులు,యువత,వృద్ధులు,పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.భూ సర్వే గ్రామసభలు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, అందుకే ప్రతి గ్రామసభకు స్వయంగా హాజరై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం 12 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 12,01,392/- విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అలాగే ప్రగతి సింగారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బత్తిని మనితేజ గౌడ్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు బత్తిని విశాల కుమారస్వామి జాతిపిత మహాత్మా గాంధీ బోనపెల్లి రామిరెడ్డి - కనకమ్మ జ్ఞాపకార్థం వారి మనవడు బోనపల్లి రఘుపతి రెడ్డి ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ మెతుకు సమ్మక్క లింగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు మెతుకు చిన్న సమ్మిరెడ్డి ఏర్పాటు చేసిన విగ్రహాలను ఘనంగా ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహానుభావుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సమాజానికి ఆదర్శప్రాయమైన, శుభపరిణామమని అన్నారు.దేశ నిర్మాణం, సామాజిక చైతన్యం, జాతీయ సమైక్యతకు విశేష సేవలందించిన మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన కుటుంబ సభ్యులను అభినందిస్తూ,వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మండల తహసీల్దార్ (ఎమ్మార్వో), ఎంపీడీవో, సర్వే శాఖ అధికారులు,మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమృత్‌సర్ లోని శ్రీ రామ్ తీర్థ్ మందిర్‌లో ప్రత్యేక ప్రార్థనలు...



**అనంత పురం ఆగస్టు 02** నేటి శుభోదయ అమృత్‌సర్‌లోని పవిత్ర శ్రీ రామ్ తీర్థ్ మందిర్ ను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఆయన సతీమణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయంలోని బంగారు తాపడంతో అలంకరించిన మహర్షి వాల్మీకి వారి దివ్య విగ్రహాన్ని దర్శించుకోవడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. మహర్షి వాల్మీకి మహిమాన్విత స్మృతులను చిరస్థాయిగా చాటిచెప్పే ఈ పవిత్ర క్షేత్రం భక్తులకు విశేష ఆధ్యాత్మిక ప్రశాంతతను అందిస్తుంది.ఈ పవిత్ర క్షేత్రంలో, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల వాల్మీకి సమాజం ఎన్నో సంవత్సరాలుగా కోరుకుంటున్న వాల్మీకీలకు ఎస్టీ హోదా కల్పించే అంశంపై సానుకూల పరిణామాలు చోటుచేసుకుని, మనందరి ఆకాంక్ష నెరవేరాలని భగవంతుడిని హృదయపూర్వకంగా ప్రార్థించాను.ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని శ్రీరాముని, మహర్షి వాల్మీకి ఆశీస్సులు కోరుకుంటున్నాను.

# ఎన్నికల్లో కూటమి సర్కారు ఇచ్చిన సంక్షేమం హామీలు అమలులో అలసత్వమా ?

- ఆడబిడ్డలకు నెలకు 15 వందలు పథకము ఎప్పుడూ ఇస్తారు
- కొత్త ఫించన్లు ఎప్పుడూ అమలు చేస్తారు..
- రేషన్ షాపుల్లో నిత్యవసర సరుకులు ఎప్పుడు ఇస్తారో
- రేషన్ బియ్యం, చీనీ తప్ప మరే సరుకులు ఎప్పుడు ఇస్తారో?
- రెండేళ్లు దాటుతున్నా హామీలు అమలు ఎప్పుడు చేస్తారో ?








**పలాస ప్రజావాణి ప్రతినిధి** ఎన్నికల్లో కూటమి సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు జరగడం లేదనీ ఇక్కడ చర్చ జరుగుతుంది.ఎన్నికల్లో తమకు అధికారం ఇస్తే తాము ఇచ్చిన హామీలు అమలు చేస్తామని కూటమి సర్కారు హామీ ఇచ్చారు.. అయితే కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్ల కావస్తున్నా ఇక్కడ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఇక్కడ చర్చ జరుగుతుంది.ముక్యంగా తమను గెలిపిస్తే ఆడబిడ్డలకు నెలకు 15 వందలు పథకము ఎప్పుడూ ఇస్తారు అని మహిళలు గుర్తు చేస్తున్నారు.అలాగే వాహోవృద్దులకు అవసరమైన వృద్ధాప్యపు ఫెన్సన్ కోసము ఎదురు చూస్తున్న బాధితులకు ఎప్పుడూ న్యాయం చేస్తారో అని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. అంతే కాకుండా రేషన్ షాపుల్లో అన్ని రకాల నిత్యవసర సరుకులు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని వినియోగ దారులు ఆగ్రహము వ్యక్తము చేస్తున్నారు. కూటమి సర్కారు అధికారము లోకి వచ్చి రెండేళ్ల దాటుతున్న రేషన్ దుకాణాల్లో బియ్యం, చీనీ తప్ప మరే ఇతర నిత్యవసర సరుకులు ఇవ్వడం లేదని పలువురు పేర్కొంటున్నారు. అప్పటి కైన కూటమి సర్కారు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు..

# బీర్కూర్‌లో వైభవంగా బోనాల సంబరాలు మున్నూరు కాపు సంఘం భారీ ఊరేగింపు

- డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో మారుమోగిన గ్రామ వీధుల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ అరిగే ధర్మతేజ





**బీర్కూర్:** మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆషాఢ/శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా మున్నూరు కాపు సంఘం భవనం నుంచి అమ్మవారికి సమర్పించే బోనాలతో మహిళలు, భక్తులు భారీ ఊరేగింపుగా బయలుదేరారు.సాంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు మోసిన మహిళలు మంగళహారతులు ఇస్తూ గ్రామ ప్రధాన వీధుల గుండా సాగిన ఊరేగింపు ఆకట్టుకుంది. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో బీర్కూర్ వీధులన్నీ భక్తి పారవశ్యంతో మారుమోగాయి.కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు గాయత్రి, మున్నూరు కాపు సంఘం పెద్దలు, సంఘ ప్రతినిధులు, సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సంఘ సభ్యుల ఐక్యతతో బోనాల వేడుకలను విజయవంతంగా నిర్వహించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# బీరప్ప ఆలయ నిర్మాణం వివాదం.. ప్లింత్ బీముల తొలగింపుపై పోలీసులకు ఫిర్యాదు





**షాద్ నగర్ ప్రజావాణి, ఆగస్టు 2:** ఫరూక్‌నగర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 364లో ఉన్న బీరప్ప ఆలయ నూతన నిర్మాణానికి ఏర్పాటు చేసిన ప్లింత్ బీములు, కాలమ్‌లను ధ్వంసం చేయడంపై కురుమ సంఘాల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన తమ కుల దైవాల పట్ల ఉన్న భక్తి, సంప్రదాయాలను దెబ్బతీసేలా ఉందని ఆరోపిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ నెం. 656/2026గా కేసు నమోదు చేసినట్లు ఫరూక్‌నగర్ కురుమ సంఘం అధ్యక్షుడు బిక్షపతి తెలిపారు.ఘటన వివరాలు సంఘపురం లింగమయ్య తెలిపిన వివరాల ప్రకారం, 1983లో సర్వే నంబర్ 364లోని 1 ఎకరం 37 గుంటల భూమిని కొనుగోలు చేశారని, అప్పటికే ఆ భూమిలో బీరప్ప, మహంకాళమ్మ, ఎల్లమ్మ ఆలయాలు ఉన్నాయని చెప్పారు. అనంతరం 2009లో ఆ భూమిని హైదరాబాద్‌కు చెందిన సురేష్ కుమార్ అగర్వాల్‌కు విక్రయించే సమయంలో ఆలయాలకు ఎలాంటి ఇబ్బంది కలిగించబోనని, వాటి పునర్నిర్మాణానికి సహకరిస్తానని ఆయన గ్రామ పెద్దల సమక్షంలో హామీ ఇచ్చినట్లు తెలిపారు.దాదాపు ఏడాది క్రితం కుల పెద్దల సమక్షంలో ఆలయాల పునర్నిర్మాణానికి పిల్లర్లు ఏర్పాటు చేసి పనులు ప్రారంభించగా, సీఎస్కే సంస్థ ప్రతినిధులు రోణక్ తదితరులు పనులను అడ్డుకున్నారని ఆరోపించారు. అనంతరం సమస్య పరిష్కరిస్తామని చెప్పి కాలయాపన చేశారని పేర్కొన్నారు.ఇటీవల బీరప్ప, ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ముగిసిన అనంతరం అర్ధరాత్రి సమయంలో నంబర్ ప్లేట్ లేని జేసీబీతో వచ్చి ప్లింత్ బీములు, కాలమ్‌లను తొలగించడమే కాకుండా నిర్మాణానికి ఉంచిన ఇనుప సామగ్రిని కూడా తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే బీరప్ప ఆలయం ముందు ఉన్న చిన్న గుడి పైకప్పును కూడా ధ్వంసం చేశారని ఆరోపించారు.స్థానికుల సమాచారం మేరకు జేసీబీ డ్రైవర్ ఇబ్రాహీం (చొక్కంపేట్), యజమాని గణేష్ (చించోడ్) అని గుర్తించామని, ఈ పనులను మిన్నయ్య, రోణక్ సూచనలతో నిర్వహించినట్లు డ్రైవర్ చెప్పాడని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ ఘటనతో కురుమ కులస్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఆలయ నిర్మాణాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయ నిర్మాణాన్ని యథావిధిగా కొనసాగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కురుమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# టిడిపి ఆధ్వర్యంలో ప్రజా పోరు పాదయాత్ర





**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 2 :**ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరు పాదయాత్ర చేపట్టడం జరిగిందని టిడిపి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సంజయ్ తెలిపారు.ప్రజా పోరు పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16 వార్డుల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు టీడీపీ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సంజయ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీపతినగర్ ప్రాంతంలో పార్టీ మహిళలు సంజయ్ కు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం 15, 16 వార్డుల్లోని శ్రీపతినగర్, దీపక్ నగర్ తదితర కాలనీల్లో గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని, రోడ్లు, విద్యుత్, డ్రైనేజ్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్న, క్షేత్రస్థాయిలో తూతూ మంత్రంగా పనులు ఉన్నాయని విమర్శించారు. శ్రీపతినగర్, దీపక్ నగర్ ప్రాంతంలో పేరుకే ప్రధాన రోడ్ల వేస, చేతులు దులుపుకున్నారని, చిన్న చిన్న గల్లీల్లో రోడ్లు బీటలు వారి, డ్రైనేజీలు కూలిపోయి అధ్వాన్నంగా ఉన్నాయని ఆరోపించారు. ఇదేనా కాంగ్రెస్ పాలన అని, ఇక్కడి జనాలు ఓట్లు వేయలేదని మండిపడ్డారు. పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం మభ్యపెడుతోందని ఆరోపించారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో పాదయాత్రను నిర్వహించి, పోరాటాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎండి షరీఫా, పట్టణ ప్రధాన కార్యదర్శి కారం రాజు,పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య,ఉపాధ్యక్షులు వడ్డనాల సత్యనారాయణ, మండల అధ్యక్షురాలు భూనేని సుగుణ, మున్సిపల్ ఇంచార్జ్ కోడివారి కవిత, బబ్బెర భాగ్య, సువర్ణ, స్వప్న, జ్యోతి, విశాలాక్షి, ఉమ, అహల్య, రమ, రాజేష్, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల ఉత్సవాలు: రవీందర్ యాదవ్



**షాద్‌నగర్ ప్రజావాణి, ఆగస్టు 2:** షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ, సాయి బాలాజీ టౌన్‌షిప్‌లో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం భక్తులను, కాలనీ వాసులను కలిసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆచారాలు, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్న ఆయన, అమ్మవారి కటాక్షంతో ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, లంకాల రాఘవేందర్ రెడ్డి, భిక్షపతి, ప్రేమ్ కుమార్ గౌడ్, భువనేశ్వర్ రెడ్డి, ఆవుల వేణు, విష్ణు, రవీందర్ గౌడ్, వెంకటేష్ గుప్తా, శివరంజన్ రెడ్డి, తిరుమలేష్, రాజేష్, ప్రవీణ్, రాజేష్ గుప్తా, విజయ్, అనుదీప్, శ్రీకాంత్, జగన్, మహేందర్, గిరి, సతీష్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జోగిపేట హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా బోనాల పండుగ

- పాల్గొన్న బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 02 (జోగిపేట )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** ఈ రోజు జోగిపేట పట్టణంలో ఘనంగా బోనాల పండుగ జరిగింది జోగిపేట పట్టణంలోని 9 వ వార్డు హౌజింగ్ బోర్డు కాలనీ లో వెలిసిన శ్రీ మహంకాళి అమ్మవారికి కౌన్సిలర్ శ్రీమతి శోబా నారాయణ గౌడ్ అధ్వర్యంలో శ్రీ గంగమ్మ తల్లికి మరియు 13 వ వార్డులో వెలసిన శ్రీ గడి మైసమ్మ తల్లి కౌన్సిలర్ పట్లూరీ శివ శేఖర్ అధ్వర్యంలో జోగిపేట పట్టణంను కాపాడుతున్న శ్రీ పోచమ్మ తల్లికీ ఘనంగా భక్తులు భారీ ఎత్తున బోనాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పండుగ లో మాజీ ఏఎంసి చైర్మన్లు పి నారాయణ ముదిరాజ్ డి బి నాగభూషణం, మాజీ ఎంపిపి రామగౌడ్,మున్సిపల్ ఛైర్మెన్ కృష్ణారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, బిర్ల శంకర్, వుసా నాగరాజు, ఆకుల శంకర్, డాకురీ అశోక్ మీడియా ప్రతినిధులు రాజశేఖర్ కులకర్ణి,ప్రదీప్ గౌడ్ గాజుల అనీల్ కుమార్, అయ్యప్ప నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ప్రజావాణి మిర్యాలగూడ ఆగస్టు 2:** మిర్యాలగూడ మండలం వాటర్ ట్యాంక్ తండాకు చెందిన ధనావత్ సేవ్య, తన భార్య ధనావత్ కమల ,తో కలిసి యాక్టివా స్కూటీ నంబర్ TS 05 FF 9349పై మిర్యాలగూడ పట్టణానికి బయలుదేరి మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్రనగర్ బైపాస్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో, నల్గొండ వైపు నుండి వాడపల్లి వైపు వెళ్తున్న కంటైనర్ వాహనం నంబర్ RJ 11 GC 8385 డ్రైవర్ అట్టి వాహనాన్ని అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ యాక్టివా స్కూటీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యాక్టివా స్కూటీపై వెనుక కూర్చున్న ధనావత్ కమల తీవ్ర గాయాలపాలై సంఘటనా స్థలంలోనే మృతి చెందినది. స్కూటీ నడుపుతున్న ధనావత్ సేవ్యకు ముఖం ఎడమ వైపు మరియు ఎడమ కాలి మడమ వద్ద గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన అనంతరం కంటైనర్ వాహనం డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా అక్కడి నుండి పరారయ్యాడు. ఫిర్యాదుదారుడి ఫిర్యాదు మేరకు మిర్యాలగూడ ×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. ప్రమాదానికి కారణమైన కంటైనర్ వాహనం డ్రైవర్‌ను గుర్తించి, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

# శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 376 వ జయంతి జాతీయ ఉత్సవాలు



**విశ్వసేన వాయిస్ , ఆగస్టు 02, ఖమ్మం : D - 10 - 08 - 26 :**ఉదయం పదకొండు గంటలకు హైదరాబాద్ రవీంద్రభారతి లో జై గౌడ ఉద్యమం ఆధ్వరంలో నిర్వస్తున్న సందర్భగా జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షులు ఐతీ.వట్టి కూటి రామారావు గౌడ్ ఖమ్మం పట్టణం లో అమరగాని గోపయ్య నిలయంలో అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్ (పోలీస్ వెంకన్న) దంపతులను, శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అవార్డు గ్రహీత ఐ= తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్ గోపా ఉపాధ్యక్షులు, గడ్డం శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌడ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించిన అనంతరం పట్టణం లో ట్యాంక్ బండ్ వద్ద వున్నా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పోస్టర్ ను ఆవిష్కారించడం జరిగినది. అనంతరం గౌడుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు ఇచ్చారు. జై గౌడ ఉద్యమం ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనరుగా కొప్పుల సునీల్ గౌడ్ ను నియమించారు. ఈ నెల పదోవ తేదీన జరుగు సర్దార్ సర్వాయి పాపన్న 376 వ జయంతిని గౌడ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపినిచ్చారు. పట్టణంలో పలువురు గౌడలకు ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు. ఈ కార్యక్రములో జై గౌడ ఉద్యమం తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రా తి నారాయణ గౌడ్, నాగేశ్వరరావు గౌడ్, జై గౌడ ఉద్యమం రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు కొండా రాజేష్ గౌడ్, మక్కా నరసింహారావు గౌడ్ జై గౌడ్ ఉద్యమం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,జై గౌడ ఉద్యమం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పోలంపల్లి నాగరాజు గౌడ్ , జై గౌడ్ ఉద్యమం జిల్లా ప్రధాన కార్యదర్శి మక్కా రవీందర్ గౌడ్ , జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర కార్యదర్శి వట్టికూటి వీర ప్రసాద్ గౌడ్, జై గౌడ్ ఉద్యమం ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి గౌడ్ , జై గౌడ్ ఉద్యమం ఖమ్మం టౌన్ కార్యదర్శి ఐతీ బంధం హనుమంతురావు గౌడ్,, సునీత వెంకట్ గౌడ్ , జై గౌడ్ ఉద్యమం ముదిగొండ మండలం మహిళా అధ్యక్షురాలు పొట్లపల్లి సుజాత గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కళా వైభవానికి ప్రతీక బళ్లారి రాఘవ

**ఎన్టీఆర్ జిల్లా--విజయవాడ తేదీ: ఆగస్టు 02, 2026**
తెలుగు నాటక రంగానికి విశిష్ట సేవలందించిన మహానటుడు బళ్లారి రాఘవ కళా వైభవానికి ప్రతీక అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు.బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు నాటక రంగ అభివృద్ధికి బళ్లారి రాఘవ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి... ఏఐటియుసి నేతలు

- ఘనంగా ఏఐటియుసి జిల్లా 4వ మహాసభలు

**మన ప్రజావాణి మందమర్రి/మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 2**
కార్మికుల హక్కుల పరిరక్షణ సాధనకు అందరు కలిసికట్టుగా పోరాడాలని ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముందు పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సంఘటిత సింగరేణి కార్మికులు, అసంఘటిత కాంట్రాక్ట్ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, హమాలి కార్మికులు, ఆర్టీసీ కార్మికులు తదితర వేలాది మంది కార్మికులు పాల్గొని, కార్మిక ఐక్యతను చాటేలా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కేఎఫ్ కన్వెన్షన్ హాల్ లో డెలిగేట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎండి అక్బర్ లీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ




సభ్యులు కలవేని శంకర్, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్ లు హాజరై, కార్మిక సమస్యలపై వివరిస్తూ ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ప్రైవేటీకరణ నిలిపివేయాలని తదితర పలు తీర్మానాలను ఆమోదించారు. దేశంలో సుమారు 54 కోట్ల మంది కార్మికులు ఉన్నప్పటికీ కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను విస్మరించిందని ఆరోపించారు. శతాబ్దాకాల పోరాటాలు, త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మికుల చట్టాలను పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని విమర్శించారు. కార్మిక వర్గ ప్రయోజనాలు, సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు, సాధనకై అందరూ కలిసి ఐక్యమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు మాట్లాడుతూ కార్మికుల ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు మందమర్రి నుండి ఎస్సిడబ్ల్యూయు(ఏఐటియుసి) బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కెమెరా దుర్గారాజు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, ఏరియా నాయకులు ఈ రాజేశ్వరరావు, సాధనవేణి ప్రభాకర్, కాంట్రాక్ట్ కార్మికులు జెట్టి మల్లయ్య, హమాలి కార్మికులు ఆర్ వెంకన్న, ఆంటోని దినేష్, బ్యాండు వర్కర్స్ ఎండి రసూల్ లు పాల్గొన్నారు.

# తెలుగు వారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్

- పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోజ్ బంగార్రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి గార్లు



**నెల్లిమర్ల, ఆగస్టు 2**
తెలుగువారి సత్తా దశ దిశలా చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నెల్లిమర్ల నియోజకవర్గం పారసాం గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఒక చిన్న గ్రామంలో ఎన్టీఆర్, గౌతమ బుద్ధుని విగ్రహాలు పెట్టుకోవడం చాలా ఆదర్శనీయమన్నారు. మహనీయుల విగ్రహాలు గ్రామాలలో ఉన్నప్పుడు, ఆ విగ్రహాలను చూసినప్పుడు మనిషిలో చైతన్యంతో పాటు ఆశయ సాధన గుర్తుకు వస్తుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం చేపట్టి, ఢిల్లీ పెద్దలకు తెలుగువారి సత్తా చాటిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. ప్రతి పేదవాడు రెండు పూటలా కడుపు నింపుకోవాలనే ఆశయంతో కిలో రెండు రూపాయలకే బియ్యం అందజేసిన ఘనత ఎన్టీఆర్ కి మాత్రమే దక్కుతుందన్నారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సారథ్యంలో శ్రీకాకుళం నుంచి కళా వెంకట్రావు, విజయనగరం నుంచి అశోక్ గజపతి రాజు, విశాఖ నుంచి అయ్యన్నపాత్రుడు గార్లను మంత్రిగా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. కొండపల్లి పైడితల్లి నాయుడు మనవడుగా రైతు బిడ్డగా మీ అందరికీ సేవ చేసే అదృష్టాన్ని తెలుగుదేశం పార్టీ అందించిందన్నారు. అనునిత్యం ప్రజల కోసం తపిస్తుందని, అభివృద్ధి సంక్షేమ పథకాలను అందిస్తుందని, అన్ని వర్గాల వారికి మంచి చేయటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల్లో చూపించిన అభిమానంతోనే తాను భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అయ్యానని.. ఇప్పుడు కూడా తనపై అదే అభిమానం చూపిస్తున్నందుకు ధన్యవాదాలు చెపుతున్నానని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో ఏపీలో కూటమి ప్రభుత్వ పాలనలో అవినీతి రహిత పాలనతో పాటు తిరుగులేని అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రు. 20 లక్షలతో రెండు రహదారుల నిర్మాణంతో పాటు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ అభివృద్ధి కోసం రు. 40 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ పేదోడు ఈ రోజు పట్టెడన్నం తింటున్నాడంటే మహనీయుడు ఎన్టీఆర్ పుణ్యమే అని.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు అందరూ ఎప్పుడు మనస్సుల్లోనే కొలుచుకునే శ్రీరాముడు, శివుడు, మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిచెప్పిన మహనీయుడి విగ్రహాన్ని మారుమూల గ్రామంలో నారయణరావు గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. సొంత లాభం కొంత మానుకుని పొరుగు వారికి తోడుపడవోయ్ అన్న గురజాడ మాటే ఆదర్శంగా ఎన్టీఆర్ సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చి కోట్లాది మంది తెలుగు ప్రజల ఉన్నతికి పాటుపడ్డారని బంగార్రాజు కొనియాడారు. తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యేడ శ్రీదేవి మాట్లాడుతూ కూడు, గుడ్డ, గూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగుజాతి, తెలుగువాడి గొప్పతనం ప్రపంచ నలుమూలలా తెలియజేసిన మహా వ్యక్తి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఈ రోజు ఈ గ్రామంలో ఆవిష్కరింపజేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎన్టీఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు కూడా పేదలు, మహిళలకు అండగా ఉండేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తున్నారని ప్రశంసించారు.

# మిద్దె తోటలతో ఆరోగ్య మహాభాగ్యం..

- మిద్దె తోటలతో పచ్చని ప్రగతి.. ఆరోగ్యకర భవిష్యత్
- హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ కృషి భేష్
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**పత్రికా ప్రకటనఎన్టీఆర్ జిల్లా/విజయవాడ**
మిద్దె తోటలతో ఆరోగ్యకర హరిత సమాజ నిర్మాణం సాధ్య పడుతుందని.. ప్రతి కుటుంబం తమ ఇంటి మిద్దెపై కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను పెంచే అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. మిద్దె తోటలు కుటుంబానికి తాజా, సురక్షితమైన పోషకాహారం అందించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ (సీటీజీ)–విజయవాడ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం




విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో

ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 450 మందికి పైగా సభ్యులు, గార్డెనింగ్ ఔత్సాహికులు, పర్యావరణ ప్రేమికులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ చేపడుతున్న హరిత కార్యక్రమాలను అభినందించారు. ప్రతి ఇంట్లో మిద్దె తోటలు ఏర్పాటు చేసుకుని సేంద్రీయ కూరగాయలను పండించడం ద్వారా కుటుంబాలకు ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని, పిల్లల్లో చిన్నప్పటి నుంచే మొక్కల పెంపకంపై ఆసక్తి పెంపొందించడం ద్వారా ప్రకృతి పట్ల బాధ్యతతో కూడిన భావనతో పాటు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని పేర్కొన్నారు. హరిత సమాజ నిర్మాణానికి సీటీజీ చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదని పేర్కొన్నారు.వేదికపై వ్యర్థ వస్తువులతో రూపొందించిన ఆకర్షణీయమైన కళాకృతులను పరిశీలించిన కలెక్టర్ వాటిని రూపొందించిన హసీనాను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఇటువంటి రీసైక్లింగ్ ఆధారిత సృజనాత్మక పోటీలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, పర్యావరణ స్పృహ, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా వయోవృద్ధ గార్డెనర్లు, సీటీజీ సభ్యులు బలిజేపల్లి వేణుగోపాలరావు, వరలక్ష్మి దంపతులు, పగడాల సుభాష్ బాబు, ముత్యాల ఈశ్వరి దంపతులు, అబ్బూరి వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి దంపతులు, యువ గార్డెనర్ కె. శ్రీనివాస్ తదితరులను సత్కరించారు.కార్యక్రమంలో సీటీజీ అడ్మిన్లు పీవీడీ నాగేశ్వరరావు, షేక్ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



# ముంబయి సిద్ధివినాయక ఆలయంలో ఏటా రూ.18కోట్ల విరాళాల చోరీ!

**మహారాష్ట్ర** :నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే చేసిన ఆరోపణలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. ముంబయి లోని ప్రసిద్ధ సిద్ధివినాయక ఆలయంలో ఏటా దాదాపు రూ.18 కోట్ల విరాళాల సొమ్ము చోరీకి గురవుతోందని రాజ్ ఠాక్రే ఆరోపణలు చేశారు. శనివారం ఎంఎన్ఎస్ విద్యార్థి విభాగం మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల 'నీట్' పరీక్షల్లో జరిగిన అక్రమాలకు నిరసనగా ముంబయిలో జరిగిన విద్యార్థి ఆందోళనలో పాల్గొని ధైర్యసాహసాలు ప్రదర్శించిన యువ తను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ఠాక్రే చేసిన కామెంట్స్ సంచలనంగా మారా యి. దేశంలోని ప్రముఖ దేవాలయాల్లో జరుగ ుతున్న అక్రమాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అయోధ్యా రాముని ఆలయం చోరీ కేసుపై కూడా రాజ్ ఠాక్రే స్పందించారు. అయోధ్య రామ్ మందిరంలోనూ రూ.1,400 కోట్లు చోరీకి గురయ్యాయని ఆరోపించారు. పవిత్రమైన దేవాలయాలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముంబయిలోని సిద్ధి వినాయక ఆలయంలో కూడా భారీ ఎత్తున విరాళాల చోరీ జరిగినట్లు చెప్పారు. ఈ అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని ఆయన డిమాండ్



చేశారు.'జన్ జీ'పై ప్రశంసలు- ఆ నటులపై విమర్శకులు'జన్ జీ' తరం చైతన్యాన్ని రాజ్ ఠాక్రే ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అలాగే, ప్రముఖ నటులు వివేక్ ఒబెరాయ్, ఆర్. మాధవన్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు. దేశంలో గొప్ప అభివృద్ధి జరుగుతోందని, ప్రధాని నాయకత్వంపై పూర్తి నమ్మకం ఉందని ప్రకటనలు ఇచ్చే వారు విదేశాల్లో ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. కొందరు కళాకాంులు తమ కుటుంబాలతో దుబాయ్‌లో ఉంటూ, కేవలం సినిమాల షూటింగ్‌ల కోసం ఇండియాకు వచ్చి, సంపాదించిన డబ్బుతో మళ్లీ దుబా య్ వెళ్లిపోతున్నారని ఎద్దేవా చేశారు."వేలాది మంది పారిశ్రామి ుకవేత్తలు శాశ్వతంగా విదేశాలకు వెళ్లిపోయారు. చాలామంది అక్కడి నుంచే దేశ అభివృద్ధి గురించి మాట్లాడుతుంటారు. భారత్‌పై, ఇక్కడి నాయకత్వంపై వారికి అంత నమ్మకం ఉంటే, వారు విదేశాల్లో ఎందుకు స్థిరపడ్డారు? కొందరు కళాకారులు కుటుంబంతో కలిసి దుబాయ్‌లో నివసిస్తున్నారు, పని కోసం భారతదేశానికి వచ్చి సినిమాలు చేసి, డబ్బు సంపాదించి మళ్లీ దుబాయ్ తిరిగి వెళ్తున్నారు. పైగా దేశంలో అంతా బాగుందని చెబుతున్నా రు."- రాజ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత'నీట్' పరీక్ష వివాదం అనేది విద్యార్థులు రోడ్లపైకి రావడానికి ఒక కారణం మాత్రమే అని అన్నారు. ప్రస్తుతం వాతావరణం పట్ల యువత తీవ్ర నిరాశ, ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద న్యాయమైన డిమాండ్లతో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించిన అధికారులు, నాయకులు ఎప్పుడు క్షమాపణలు చెబుతారని నిలదీశారు.ట్రస్టీల లేఖతో బయటపడ్డ దొంగతనంరాజ్ ఠాక్రే తన ఆరోపణలకు మద్దతుగా ఒక లేఖను బహిరంగంగా చదివి వినిపించారు. సిద్ధివినాయక ఆలయానికి చెందిన ఎనిమిది మంది ట్రస్టీలు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే రాసిన లేఖను చదివి వినిపించారు. సిద్ధవినాయక ఆలయంలో పనిచేసే కొందరు ఉద్యోగులు హుండీ నుంచి క్రమం తప్పకుండా డబ్బులు దొంగిలిస్తుండగా ఆలయ ట్రస్టీల అప్రమత్తతో పట్టుబడ్డారని తెలిపారు. ఈ చోరీ వ్యవహారం బయటపడకముందు ఆలయానికి వారానికి రూ.50 లక్షల కంటే తక్కువ విరాళాలు వచ్చేవని ఆయన పేర్కొన్నారు. దొంగతనాన్ని కనిపెట్టి అడ్డుకున్న తర్వాత వారానికి విరాళాలు ఏకంగా రూ.1.5 కోట్లకు పెరిగినట్లు చెప్పారు. ట్రస్టీల లేఖ ఆధారంగా ఏటా రూ.18 కోట్ల భారీ మొత్తం పక్కదారి పట్టిందని ఠాక్రే (శిందే స్పందించారు. వ్యవహరించిన తొమ్మిది మంది ఉద్యోగులను అరెస్టు చేశామని తెలిపారు. చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఆలయ ట్రస్ట్ తీసుకున్న పారదర్శక చర్యల వల్లే ఆదాయం పెరిగిందని ఆయన చెప్పారు. రెండేళ్ల క్రితం రూ.114 కోట్లుగా ఉన్న ఆలయ వార్షిక ఆదాయం ప్రస్తుతం రూ.182 కోట్లకు పెరిగిందని వివరించారు.

## బీజేపీలో ఎక్కువ మంది చందా దొంగలే



**అయోధ్య:** అయోధ్యలోని రామమందిరానికి సంబంధించిన విరాళాల చోరీ ఆరోపణల వ్యవహారంలో బీజేపీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది కాంగ్రెస్. ఆ పార్టీలో ఉన్నవారందరూ చందా దొంగలు కాకపోవచ్చు కానీ, ఎక్కువ మంది కచ్చితంగా అధికార పార్టీలోనే ఉన్నారని పేర్కొంది. రామమందిరంలో జరిగిన ఆ చోరీ కేవలం విరాళాలకు మాత్రమే పరిమితం కాలేదని, ఇది శిలా పూజ సమయం నుంచే మొదలైందని ఆరోపించింది. ఈ మేరకు సీనియర్ కాంగ్రెస్ నేత ప్రమోద్ తివారీ ఆదివారం పలు వ్యాఖ్యలు చేశారు."నేను స్వయంగా అవధ్ ప్రాంతానికి చెందినవాడిని. 1985 - 1990 మధ్య కాలంలో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వంలో పర్యటక శాఖ మంత్రిగా పనిచేశాను. రామజన్మభూమి ఉద్యమాన్ని నేను చాలా దగ్గరుండి చూశాను. బీజేపీలో ఉన్నవారందరూ చందా దొంగలు అని నేను అనడం లేదు, కానీ ఎక్కువ చందా దొంగలు మాత్రం బీజేపీలోనే ఉన్నారు."- ప్రమోద్ తివారీ, కాంగ్రెస్ నేత"రామమందిర నిర్మాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు రామ్ లల్లా హమ్ ఆయేంగే; మందిర్ వహీం బనాయేంగే' (రామలల్లా, మేము వస్తాం- అక్కడే మందిరాన్ని నిర్మిస్తాం) అనేది నినాదంగా ఉండేది. ఆ తర్వాత ఉత్తర్‌ప్రదేశ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, మందిరం ఎప్పుడు నిర్మిస్తారని నేను అడిగాను. దానికి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడని సమా ధానం వచ్చింది" అని ఆయన చెప్పారు.'ఆలయం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకో లేదు'"కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు, నేను మళ్లీ అదే ప్రశ్న అడిగా ను. అప్పుడు 'ప్రస్తుతానికి వేచి చూడండి' అని సమాధానం వచ్చింది. అసలు నిజం ఏమిటంటే - అయోధ్యలో రామమందిరం నిర్మించాలని బీజేపీ ఎప్పుడూ కోరుకోలేదు. కేవలం రామమందిర సమస్యను సజీవంగా ఉంచాలని మాత్రమే భావించింది" అని ఆరోపించారు. మరో నిజమేమిటంటే బీజేపీ రామమందిరాన్ని నిర్మించలేదని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నిర్మాణం జరిగిందని అన్నా రు. అయితే రామమందిర నిర్మాణ సమయంలోనే లోక్‌సభ ఎన్నికలు జరిగాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మందిరం కంటే ఎన్నికలే ముఖ్యమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా, ఆయన అసంపూర్తిగా ఉన్న మందిరానికి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారని, ఇది అశుభకరమైన చర్య అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. అసలు పూజా కార్యక్రమాలను శంకరాచార్యులే నిర్వ హించి ఉండాల్సింది, వారిని ఆ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆహ్వానించలేదని ఆయన అన్నారు.

## మాజీ ఎంపీని పార్టీ నుంచి బహిష్కరించిన బీఎస్పీ చీఫ్ మాయావతి




**న్యూ ఢిల్లీ :** రాజ్యసభ మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్‌ను బీఎస్పీ అధినేత్రి మాయవతి పార్టీ నుంచి ఆదివారం బహిష్కరించారు. పార్టీ కోఆర్డినేటర్ రణధీర్ సింగ్ బేనీవాల్‌పై కూడా బహిష్కరణ వేటు వేశారు. పార్టీ మార్గదర్శకాలను పలుమార్లు ఉల్లంఘించడం, క్రమశిక్షణారాహిత్యం కారణాలతో వారిని తొలగించారు. ఎక్స్ వేదికగా బీఎస్పీ అధినేత్రి ఈ విషయాలను వెల్లడించారు.సిద్ధార్థ్‌ను గతంలో ఒకసారి బహిష్కరించిన విషయాన్ని బీఎస్పీ చీఫ్ మాయావతి ఎక్స్ వేదికగా వెల్లడించారు. మహారాష్ట్ర అసెంబ్లీలో టికెట్ పంపిణీ విషయంలో రాష్ట్ర పార్టీ ప్రెసిడెంట్‌తో సమన్వయం చేసుకోనందుకు బహిష్కరించామని చెప్పారు. మరోసారి ఇలాంటివి జరగవని సిద్ధార్థ్ హామీ ఇవ్వడంతో పార్టీలోకి మళ్లీ అనుమతించామని అన్నారు. ఆ తరువాత పార్టీకి సంబంధించి పలు బాధ్యతలను అప్పగించామని చెప్పారు. కానీ కర్ణాటక, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో బీఎస్పీ మార్గదర్శకాలను సిద్ధార్థ్ మళ్లీ ఉల్లంఘిచారని మాయావతి చెప్పారు. దీంతో, శనివారం ఆయనను పార్టీకి చెందిన అన్ని బాధ్యతల నుంచి తప్పించామని తెలిపారు.అయితే, సిద్ధార్థ్ మళ్లీ యూపీకి తిరిగొస్తున్నారన్న వార్తలు వ్యాపించాయని, పార్టీలో కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించేందుకు కుట్ర జరిగిందని ఆరోపించారు. కాబట్టి పార్టీ ప్రయోజనాల దృష్ట్యా తక్షణం ఆయనను పార్టీ నుంచి బహిష్కరించామని చెప్పారు. మమత మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌కు సిద్ధార్థ్ మామ అన్న విషయం తెలిసిందే.పార్టీ కోఆర్డినేటర్ బేనీవాల్‌కు కూడా క్రమశిక్షణ లేని కారణంగా పార్టీ నుంచి బహిష్కరించామని బీఎస్పీ చీఫ్ మాయావతి చెప్పారు. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ బాధ్యతలను గతంలో ఆయనకు అప్పగించామని అన్నారు. కానీ ఆయన పార్టీ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ క్రమశిక్షణారాహిత్యం ప్రదర్శిస్తున్నట్టు తరచూ ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. కాబట్టి, పార్టీ ప్రయోజనాలను కాపాడుకునేందుకు బేనీవాల్‌ను కూడా బహిష్కరించామని తెలిపారు.

# భారత్ ఇక ప్రజాస్వామ్యం కాదు- ఇది రెండు గుర్రాల వ్యవస్థగా మారింది

**న్యూ ఢిల్లీ :** భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, పార్ల మెంట్ పని తీరు, న్యాయవ్యవస్థలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో స్పందించారు. భారత్ ఇక ఎంతమాత్రం ప్రజా స్వామ్య దేశం కాదని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమై పోయాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం మన దేశం కేవలం రెండు గుర్రాల వ్యవస్థగా మారిపోయిందని ధ్వజమెత్తారు. ఈమేరకు ఎక్స్‌లో ట్వీట్ చేశారు."నేడు భారత్ ప్రజాస్వామ్ దేశంగా లేదు. ప్రజాభిప్రాయాన్ని సూచించే వ్యవస్థలన్నీ నిరుపయోగంగా మారాయి. దేశం ఇప్పుడు రెండు గుర్రాల వ్యవస్థగా తయారైంది. అందులో ఒకటి స్వేచ్ఛావిహారంతో వ్యవహరించే నిరంకుశ కార్యనిర్వాహక వర్గం కాగా, రెండోది మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్‌తో సంబంధం లేకుండా తమ న్యాయమూర్తులను తామే నియమించుకునే న్యాయ వ్యవస్థ."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపాలక వర్గం స్వేచ్ఛాధికారాలతో ప్రజల హక్కులను నియంత్రిస్తుంటే, మరోవైపు న్యాయ వ్యవస్థ కార్యనిర్వాహక వర్గానికి అతీతంగా స్వతంత్ర నియమకాలతో తన స్వంత పరిధిని కాపాడుకునే ప్రయత్నం చేస్తోందని మనీశ్? తివారీ అన్నారు. పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు మాత్రం పూర్తిగా మూలనపడిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టసభలు తమ రాజ్యాంగబద్ధమైన బాధ్యతలైన ప్రజా సమస్యల చర్చ, చట్టాల సమగ్ర పరిశీలన వంటి



విషయాలను పక్కనబెట్టాయన్నారు. కేవలం రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం రాజకీయ పార్టీలు కొట్లాడుకునే యుద్ధ ప్రాంగణాలుగా చట్టసభలు మారిపోయాయని తివారీ చెప్పుకొచ్చారు. 1990ల ప్రారంభం నుంచి దేశంలో రాజకీయ, రాజ్యాంగ నైతిక పతనం ప్రారంభమైందని, ఆ దిగజారుడు ప్రక్రియ ఇప్పటికీ ఆగకుండా మరింత దిగజారుతోందని విమర్శించారు.అలాగే, పార్లమెంట్ సమావేశాల పనిదినాలపై కూడా మనీశ్? తివారీ కీలక కామెంట్స్ చేశారు. స్వతంత్ర భారతంతో మొదటి లోక్‌సభ (1952-1957) ఏడాదికి సగటున 135 రోజులు సమావేశమై అనేక బిల్లులపై కూలంకషంగా చర్చించినట్లు పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే సమావేశమైందన్నారు. అందులోనూ దాదాపు 30 నుంచి 35 రోజులు ఆందోళనలు, గందరగోళం, వాయిదాలకే సరిపోయాయినట్లు చెప్పారు. 13, 14, 15, 16వ లోక్‌సభల పనితీరు కూడా అంతకంటే మెరుగ్గా ఏమీ లేదని తివారీ గుర్తుచేశారు. ప్రస్తుతం నడుస్తున్న 18వ లోక్‌సభ సభను స్తంభింపజేసే విషయంలో, చట్టసభల పనితీరు సమయం గత లోక్‌సభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోందని తివారీ వ్యాఖ్యానించారు. పునర్నిర్మాణం అవసరంభారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ రాజ్యాంగ విధులని తిరిగి నిర్వర్తించాలంటే, మన ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా పునర్నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తివారీ పునరుద్ఘాటించారు. కేవలం పేరుకే ప్రజాస్వామ్యంగా ఉంటూ, అంతర్గతంగా ప్రతిష్టంభనలతో నడిచే వ్యవస్థ వల్ల ప్రజలకు ఎలాంటి మేలు జరగదని ఆయన స్పష్టం చేశారు."భారత పార్లమెంట్, ఇతర శాసన వ్యవస్థలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలంటే మన ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా పునర్నిర్మించాలి. పార్లమెంట్, శాసనసభలు తమ రాజ్యాంగ విధులు వదిలేసి, కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవడానికి జరిగే యుద్ధ ప్రాంగణాలుగానే మారాయి. 1990ల ప్రారంభంలో మొదలైన ఈ పతనం ఇప్పటికీ ఆగకుండా కొనసాగుతూనే ఉంది. మొదటి లోక్‌సభ ఏడాదికి 135 రోజులు సమావేశమైంది. 17వ లోక్‌సభ కేవలం 55 రోజులు మాత్రమే నడిచింది. ఇక ప్రస్తుతం ఉన్న 18వ లోక్‌సభ ఆందోళనలతో గత దిగువసభ రికార్డులను కూడా అధిగమించేలా కనిపిస్తోంది."- మనీశ్? తివారీ, కాంగ్రెస్ ఎంపీపార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నడుస్తున్న ప్రస్తుత తరుణంలో వివిధ ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల ఆందోళనలు, సభ పదే పదే వాయిదా పడటం, బిల్లులపై సరైన చర్చ లేకుండానే ఆమోదం పొందడం వంటి పరిణామాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మనీశ్ తివారీ చేసిన చర్చనీయాంశంగా మారాయి.

# జెన్-జీ ఎప్పుడూ బీజేపీతోనే ఉన్నారు- సమాజంలోని ప్రతి వర్గం మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉంది

**న్యూ ఢిల్లీ :** జెన్ జీ ఎల్లప్పుడూ బీజేపీతోనే ఉన్నారని, సమా జంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీకి అండగా నిలుస్తుందనే నమ్మకం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ ఆదివారం అన్నారు. మోదీ ప్రారంభించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?'ను గోయెల్ ప్రశంసించారు. దేశ యువత ఉత్సాహం భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మారుస్తుందని ఆయన అన్నారు.
"జెన్ జీ ఎల్లప్పుడూ మాతోనే ఉన్నారు. జెన్? జీ మద్దతు, యువత శక్తి లేకుండా ప్రధాని మూడుసార్లు గెలిచి ఉండేవారు కాదు. సమాజంలోని ప్రతి వర్గం ప్రధాని మోదీతో నిలబడుతుందనే పూర్తి విశ్వాసంతో మేము ఉన్నాం. భారతదేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చాలనే మన యువత ఉత్సాహం వికసిత్ భారత్‌కు పునాది వేస్తుంది. ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా యువతీ యువకులు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సాగే ఈ సామూహిక పోరాటంలో చేరతారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని పీయూశ్ గోయెల్? అన్నారు.రాహుల్ గాంధీ భయపడుతున్నారు! మరోవైపు ప్రధాని మోదీకి యువతలో పెరుగుతున్న ఆదరణ చూసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భయపడుతున్నారు అని గోయెల్ అన్నారు. రాహుల్ గాంధీ గతంలో



తనకు తానే యువ నాయకుడిగా చెప్పుకుంటారు. కానీ ఇప్పుడు ఆ స్థాయి ఆదరణ ఆయనకు లేదు అని ఎద్దేవా చేశారు. యువ ఓటర్ల మద్దతు ఎప్పుడూ బీజేపీకే ఉంటుందని అన్నారు. భారత్?ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు వారు జై కొడుతున్నారని పేర్కొన్నారు.డ్రగ్స్ రహిత సమాజం కోసం1997 నుంచి 2012 మధ్య జన్మించిన యువతను జెన్? జీ ఉంటారు. ప్రధాని మోదీ ఈ రోజు 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్? భారత్ సంకల్ప్? అభియాన్?' ప్రారంభించి, 28 వేలకుపైగా ప్రాంతాల్లోని కోటి మందికి పైగా యువతతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా మాట్లాడారు. తాము ప్రారంభించిన ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సుతో పాటు, కుటుంబాలు, సమాజం, యావత్ దేశ విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్? సంకల్ప్ అభియాన్ కోసం మాదకద్రవ్య రహిత సమాజం ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ముఖ్యంగా యువత శారీరకంగా ఆరోగ్యం గా, మానసికంగా దృఢంగా ఉండాలని, ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వంటి వినాశకరమైన అలవాట్లకు శాశ్వతంగా దూరంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్‌లో భాగంగా చేపట్టిన మాదక ద్రవ్య రహిత యువత కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని డ్రగ్స్ రహిత సమాజం దేశాభివృద్ధికి ఎంత అవసరమో వివరించారు. గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు 125 ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా విస్తరిస్తోందన్నారు. యువత భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తోందని చెప్పారు. ఈ ఉద్యమం కేవలం ఓ వ్యక్తి కోసమో, ఓ కుటుంబం కోసమో కాదని వాటన్నింటికి మించి దేశం కోసమని ప్రధాని మోదీ తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలంటే యువత శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండటమే కాకుండా డ్రగ్స్ లాంటి మహమ్మారులకు దూరంగా ఉండటం అత్యంత ఆవశ్యకమని ప్రధాని చెప్పారు. "ఓ యువకుడు డ్రగ్స్ మహవ్మారి బారినపడితే, అప్పుడు ఆ యువకుడే మాత్రమే కాదు ఓ కల కూడా ఓడిపోతుంది. ఓ కల అంతరించిపో తుంది. ఓ కుటుంబం ఓడిపోతుంది. కుటుంబ మంతా నాశనం అవుతుంది. సమాజం కూడా అసహ్యించు కుంటుంది. మత్తు కేవలం శరీరానికి మాత్రమే నష్టం చేయదు. మత్తు ఓ తల్లి నవ్వును కూడా లాగేసుకుంటుంది" అని మోదీ అన్నారు.

## ఇండోనేషియాలో ఘోర అగ్నిప్రమాదం.. ఐదుగురి మృతి, 41 మంది గల్లంతు..



**జకార్తా:** ఇండోనేషియాలోని మదురా ద్వీపం సమీపంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. (ఆదివారం) సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఐదుగురు మృతిచెందగా.. 41 మంది గల్లంతయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఫెర్రీలో మొత్తం 271 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతుండగా.. మరికొందరిని సురక్షితంగా కాపాడారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ఇండోనేషియాలోని రెండో అతిపెద్ద నగరమైన తూర్పు జావాలోని సురబయ నుంచి దక్షిణ సులవేసిలోని మకాస్సర్‌కు వెళ్తుండగా ఈ అగ్నిప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన ఫెర్రీని ముతియారా సంతోసా-2గా అధికారులు గుర్తించారు. సహాయక చర్యల కోసం తొమ్మిది నౌకలను ఘటనాస్థలికి పంపించారు. నౌకకు నిప్పంటుకున్న వెంటనే భారీగా పొగలు వ్యాపించాయి. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు నిమిషాల వ్యవధిలోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంటల నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు కొందరు ప్రయాణికులు ఫెర్రీ నుంచి సముద్రంలోకి దూకిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# సత్యనారాయణ వ్రతం- ఈ నియమాలు పాటిస్తే అష్టైశ్వర్యాలు ఖాయం!

సాధారణంగా కొత్తగా పెళ్లైన వధూవరులచేత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేయించడం సంప్రదాయం. అలాగే నూతన గృహప్రవేశం సమయంలో కూడా సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం ఆచారం. అలా కాకుండా ఒక నియమం ప్రకారం ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిస్తే అనేక కష్టనష్టాల నుంచి ఉపశమనం లభిస్తుందని శాస్త్రవచనం. ఈ కథనంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టతను తెలుసుకుందాం.



**అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం**

జీవితంలో ఎంత ప్రయత్నించినా ఎదుగుదల లేకపోవడం, ఆర్థిక సమస్యలు, తలపెట్టిన పనుల్లో ఆటంకాలు, వివాహ ప్రయత్నాలు కలిసి రాకపోవడం, అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆస్థి తగాదాలు, కోర్టు సమస్యలు ఇలా సమస్య ఏదైనా దానికి పరిష్కారం ఒక్కటే అని పురాణాలు చెబుతున్నాయి. అదే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వస్తుంది. 'శ్రీ సత్యనారాయణ స్వామి' వ్రతాన్ని పౌర్ణమి రోజున ఆచరించడం వల్ల విశేషమైన ఫలితాలు కలుగుతాయనేది మహర్షుల మాట. మరి ఈ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి? ఎన్ని మాసాలు ఆచరించాలి అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.

**సత్యనారాయణ స్వామి వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?**

ప్రతి మాసంలో పౌర్ణమి తిథి వచ్చినప్పటికీ ఒక నియమానుసారం ఏడాది పాటు ప్రతి పౌర్ణమికి సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించాలనుకునే వారు వైశాఖ శుద్ధ పౌర్ణమి నుంచి ప్రారంభించడం మంచిది. మే 1, శుక్రవారం వైశాఖ శుద్ధ పౌర్ణమి కాబట్టి ఈ రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడం సకల శుభప్రదమని స్కంద పురాణంలో వివరించి ఉంది.

**సత్యనారాయణ స్వామి వ్రత విశిష్టత**

శ్రీ మహావిష్ణువును సత్య స్వరూపుడిగా ఆరాధించే అత్యంత పవిత్రమైన పూజ శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం. ఈ వ్రతం ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆరోగ్య సిద్ధి కలుగుతాయని, సత్యం పలికే అలవాటు పెరుగుతుందని నమ్మకం. ముఖ్యంగా నూతన గృహప్రవేశం, వివాహం, ఇతర శుభకార్యాల సమయంలో ఈ వ్రతం చేయడం హిందూ సాంప్రదాయంలో చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వైశాఖ పౌర్ణమి, కార్తీక పౌర్ణమి, మాఘ పౌర్ణమి రోజుల్లో సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరిస్తే ఇతర మాసాల్లో పున్నమి రోజుల్లో చేసిన దానికన్నా కోటిరెట్ల అధిక ఫలం లభిస్తుందని మహర్షులు చెబుతారు.

**సత్యమే దైవం**

సత్యనారాయణ స్వామి వ్రతం సత్యం, ధర్మంయొక్క ప్రాముఖ్యతను తెలుపుతుంది. "సత్యమేవ జయతే" అన్న వేద వాక్యానికి అనుగుణంగా, సత్యాన్ని ఆశ్రయించడం ద్వారా సకల శుభాలు కలుగుతాయనే సందేశాన్ని ఈ వ్రతం అందిస్తుంది.

**అష్టైశ్వర్య సిద్ధి**

ప్రతి పౌర్ణమికి ఇంట్లో సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, శ్రేయస్సు పొందుతారని పురాణాలు చెబుతున్నాయి.

**కష్టాలు తొలగిపోవడం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఒక ఏడాది పాటు ప్రతి మాసంలో వచ్చే పున్నమి రోజు ఆచరించడం ద్వారా జీవితంలో ఎదురయ్యే అడ్డంకులు, కష్టాలు, దరిద్రం తొలగిపోతాయని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం.

**వ్రత విధానం**

సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించడానికి ముందుగా ఒక పీటపై బియ్యం పోసి దానిపై శ్రీ సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ప్రతిష్టించుకోవాలి. ముందుగా దీపారాధన చేసి పసుపు గణపతిని పూజించాలి. అనంతరం అష్టోత్తర శతనామాలతో సత్యనారాయణుని పూజించాలి.

**కథా శ్రవణం**

సత్యనారాయణ స్వామి వ్రతంలో ముఖ్యమైన అంశం కథా శ్రవణం. ఈ వ్రతంలో మొత్తం 5 కథలు ఉంటాయి. ఈ కథలన్నీ సత్యాన్ని పాటించడం ఎంత గొప్పదో వివరిస్తాయి. భగవంతునికైనా సరే ఇచ్చిన మాట తప్పకూడదన్న సత్యాన్ని చెబుతూ, మాట తప్పితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో వ్రతమాహత్యం తెలుపుతుంది. వ్రతంలో భాగంగా భక్తిశ్రద్ధలతో ఈ 5 కథలు వినాలి. సత్యం, రుజువర్తనం ద్వారా సకల శుభాలు, ఐశ్వర్యాలు ఎలా పొందవచ్చో ఈ కథలు మనకు తెలుపుతాయి.

**ప్రసాద మహత్యం**

సత్యనారాయణ స్వామి వ్రతానికి ఎంత మహత్యం ఉందో, ఈ వ్రతంలో స్వామికి నివేదించే ప్రసాదానికి కూడా అంతే మహిమ ఉంది. అసలు సత్యనారాయణ స్వామి వ్రతం మొత్తం చేసుకుని ప్రసాదం స్వీకరించక పోవడం కానీ, ప్రసాదాన్ని చులకన చేయడం కానీ చేస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో వ్రత కథలో వివరించి ఉంటుంది. రవ్వ, పంచదారాలతో చేసే శ్రీ సత్యనారాయణ స్వామి ప్రసాదం రుచి శుచిలోనే కాదు మహిమలో కూడా ఉన్నతమైనది. అందుకే సత్యనారాయణ స్వామి ప్రసాదాన్ని అడిగి మరీ తీసుకోవాలి శాస్త్రం చెబుతోంది. సత్యనారాయణ స్వామి వ్రతం కేవలం ఒక పూజ మాత్రమే కాదు, సత్యాన్ని ఆచరిస్తూ, కష్టాలను తొలగించమని భగవంతుని శరణు వేడుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందే అద్భుతమైన మార్గం. అందువలన పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకునే అవకాశాన్ని వదులుకోకూడదు. ఈ పౌర్ణమి రోజు మనం కూడా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరిద్దాం. సకల శుభాలు పొందుదాం. ఓం శ్రీ సత్యనారాయణ స్వామినే నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో – బొద్దింకలు పారిపోతాయట!

వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్?మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటున్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. వార్డ్?రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్‌రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు. తేనెతో నిగనిగలాడే చర్మం – తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయంక్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్ వినెగర్‌లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్‌మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ



మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు. బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు. అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్‌మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు. ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు. పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు- 'రంగం' విశేషాలు మీ కోసం!





తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద జాతర బోనాలు పండుగ. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆషాఢ మాస బోనాల జాతర షెడ్యూల్ ఖరారైంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బోనాలు ఉత్సవం నేపథ్యంలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆగస్టు 2న ఉదయం 4 గంటలకు ప్రధాన బోనాల ఉత్సవం నిర్వహించనున్నారు. ఆగస్టు 3న ఉదయం ఎనిమిదిన్నరకు రంగం తర్వాత పదిన్నరకు అమ్మవారి గజవాహన ఊరేగింపు జరగనుంది. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**ఆలయ విశేషాలు – స్థల పురాణం**

సికింద్రాబాద్లోని ఈ ఉజ్జయిని మహంకాళి ఆలయాన్ని 1815లో నిర్మించారు. సికింద్రాబాద్ పాత బోయిగూడ ప్రాంతానికి చెందిన సురటి అప్పయ్య బ్రిటీష్ ఆర్మీలో పనిచేసేవారు. ఆయన 1813 సంవత్సరంలో ఉద్యోగ రీత్యా మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి బదిలీ అయ్యారు. బదిలీ జరిగిన కొన్ని రోజుల్లోనే ఉజ్జయిని ప్రాంతంలో కలరా వ్యాధి వ్యాపించింది. దీంతో వేలాది మంది మరణించారు.

**అమ్మవారికి మొక్కుకున్న అప్పయ్య**

అదే సమయంలో సైనికుడిగా చేస్తున్న అప్పయ్య సహోద్యోగులతో కలిసి ఉజ్జయినిలోని మహంకాళి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ ప్రాంతంలో కలరా మహమ్మారి బారినుంచి ప్రజలను కాపాడి, పరిస్థితులు చక్కబడితే సికింద్రాబాద్లో లష్కర్లో ఆలయాన్ని నిర్మించి దానిలో అమ్మవారిని ప్రతిష్ఠిస్తానని మొక్కుకున్నారు.

**తగ్గుముఖం పట్టిన కలరా**

అమ్మవారి అనుగ్రహంతో కొన్ని రోజుల్లోనే కలరా వ్యాధి తగ్గుముఖం పట్టి ఆ ప్రాంతం సాధారణ స్థితికి చేరుకుంది. ఈ పరిస్థితులు కళ్లారా చూసిన అప్పయ్య అమ్మవారి దయవల్లే ఇదంతా జరిగిందని విశ్వసించారు. అప్పయ్య, అతడి మిత్రులు 1815లో అక్కడి నుంచి సికింద్రాబాద్కు వచ్చారు. తమ మొక్కుబడి గురించి కుటుంబ సభ్యులకు వివరించారు.

**మహంకాళికి తాత్కాలిక ఆలయం**

కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు వారితో కలిసి పాత బోయిగూడ బస్తీకి దూరంగా ఉండే ఖాళీ ప్రదేశంలో ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రాంతంలో కట్టెలతో తయారు చేసిన మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఉజ్జయిని మహంకాళిగా నామకరణం చేసి పూజలు ప్రారంభించారు.

బావిలో లభించిన మాణిక్యాల అమ్మవారి విగ్రహంఆలయ నిర్మాణం జరుగుతున్న సందర్భంగా జాతరకు తరలివచ్చే భక్తుల కోసం నీటి సౌకర్యం కల్పించేందుకు పక్కనే పాడుబడి ఉన్న బావిని పునరుద్ధరించారు. ఈ సమయంలో వారికి మాణిక్యాల అమ్మవారి ప్రతిమ లభించింది. ఆ ప్రతిమను మహంకాళి అమ్మవారి విగ్రహం పక్కనే ప్రతిష్ఠించి మాణిక్యాల అమ్మవారిగా నామకరణం చేశారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆలయం దినదిన ప్రవర్ధమానమవుతూ భాగ్యనగరానికి తలమానికంగా నిలిచింది. సంవత్సరం మొత్తం ఈ అమ్మవారి ఆలయం ఎప్పుడు భక్తులతో కళకళలాడుతూ ఉంటుంది.

**బోనాలు శోభ**

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఆగస్టు 2, ఆదివారం బోనాలు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఉదయం 4 గంటలకు తొలి బోనం సమర్పణ జరుగుతుంది. ఇక రోజంతా నిరంతరం బోనాలు సమర్పిస్తూనే ఉంటారు.

**భవిష్యవాణి**

సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో అత్యంత ముఖ్యమైన ఘట్టం 'రంగం' పేరిట జరిగే భవిష్యవాణి. బోనాల జాతరలో భాగంగా రెండో రోజు సోమవారం ఉదయం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

**రంగం అంటే ఏమిటి?**

'రంగం' అంటే భవిష్యవాణి. రానున్న కాలంలో ప్రజలకు ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయి, వర్షాలు, పంటలు, ప్రకృతి సిద్ధమైన విషయాల గురించి అమ్మవారు జోగిని లేదా మాతంగి ద్వారా భవిష్యత్తును తెలియజేసే కార్యక్రమం.

**రంగం జరిగే విధానం**

రంగం సందర్భంగా ప్రధాన ఆలయం ముందు మాతంగి ఒక పచ్చి కుండపై నిలబడి, కళ్లు మూసుకుని అమ్మవారి అనుగ్రహంతో భవిష్యత్తును చెబుతారు. ఈ సమయంలో ఆమె చెప్పే విషయాలను భక్తులు దైవవాణిగా భావిస్తారు.

**భవిష్యవాణి సారాంశం**

రంగం కార్యక్రమంలో వినిపించే భవిష్యవాణిలో అమ్మవారు ప్రజల పూజలతో సంతృప్తి చెందారా లేదా, ఏమైనా ఆగ్రహంగా ఉన్నారా, అమ్మవారిని సంతోషపెట్టే విధంగా పూజలు ఎలా చేయాలి, వర్షాలు సమృద్ధిగా పడతాయా లేదా అనే విషయాలను మాతంగి వెల్లడిస్తారు. సుమారు 200 ఏళ్ల చరిత్ర కలిగిన సికింద్రాబాద్‌లో ఆషాఢ మాసంలో జరిగే ఈ బోనాల జాతర, రంగం కార్యక్రమాన్ని మనం కూడా వీక్షించి అమ్మవారి అనుగ్రహాన్ని పొందుదాం.

**ఓం శ్రీ మాత్రే నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది గా మీ వ్యక్తిగత విషయం.

# ప్రెగ్నెన్సీలో స్వీట్స్ తినొచ్చా? – నిపుణుల సమాధానం ఇదే!

ప్రెగ్నెన్సీ టైంలో హార్మోన్లలో ఎన్నో రకాల మార్పులు వస్తుంటాయి. ఇవి శారీరకంగా, మానసికంగా పలు రకాల ప్రభావాలను చూపుతుంటాయి. అందుకే, కొన్ని ప్రత్యేకమైన ఆహార పదార్థాలను తినాలనే కోరిక విపరీతంగా పెరుగుతుంది. దీనినే సాధారణంగా "ప్రెగ్నెన్సీ క్రేవింగ్స్" అని పిలుస్తారు. ఈ క్రేవింగ్స్‌లో అన్నిటికంటే ముఖ్యంగా స్వీట్స్, ఐస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు తినాలనే కోరిక ఎక్కువగా అనిపిస్తుందట. అయితే, కొందరు మహిళలకు గర్భధారణ మధుమేహం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. అది పుట్టబోయే బిడ్డకూ సంక్రమించే ప్రమాదం కూడా ఉండొచ్చట. మరి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రెగ్నెన్సీ టైంలో స్వీట్స్ తినొచ్చా? లేదా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం!చాలా మంది గర్భిణులలో చక్కెర స్థాయిలు ఐదో నెల నుంచి పెరుగుతాయట. కొంతమందికి మొదటి నెల నుంచే మొదలైతే.. ఇంకొందరికి ఏడు, ఎనిమిది నెలల్లో పెరుగుతాయంటున్నారు ప్రముఖ పోషకాహార నిపుణురాలు డాక్టర్ జానకీ శ్రీనాథ్. ఈ చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువు ఆరోగ్యంగా పెరుగుతుందని పలు అధ్యస్వీట్స్ ప్రమాదకరమా? : మనకు రోజుకి 20 గ్రా. చక్కెర అవసరమంటున్నారు డాక్టర్ జానకీ శ్రీనాథ్. అది కూడా చక్కెర స్థాయిలు నిలకడగా ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని చెబుతున్నారు. అయితే, కొంతమంది గర్భిణులు మాత్రం రోజూ స్వీట్స్ ఎక్కువగా తింటూ ఉంటారట. చాలా స్వీట్స్ తయారీలో పాలు, పంచదార, నెయ్యి, నూనెలు, పిండి పదార్థాలు లాంటి వాడుతుంటారని వివరిస్తున్నారు. కొన్ని రకాల స్వీట్స్?ను పాకం పడతారు. వీటివల్ల శరీరంలో కేలరీలు పెరుగుతాయంటున్నారు. దీంతో బరువు పెరిగి, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా అధికమవుతాయని



చెబుతున్నారు. దీని ప్రభావం శిశువు ఎదుగుదలపైనా పడుతుందట. కాబట్టి, ఇప్పుడు ఏం తినాలి, ఎంత తినాలి అనేది వారి ఎత్తు, బరువులపై ఆధారపడి ఉంటుందని పేర్కొంటున్నారు. మోకాలి నొప్పులా? – ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు! డయాబెటిస్ వచ్చే అవకాశం ఉందా? : గర్భధారణ సమయంలో ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు వంటి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్ జానకీ శ్రీనాథ్ సూచిస్తున్నారు. తీపి తక్కువ ఉండే స్వీట్స్ అప్పుడప్పుడు తింటే పర్వాలేదని చెబుతున్నారు. కానీ, ఒకేసారి ఎక్కువ మొత్తంగా తినొద్దని సలహా ఇస్తున్నారు. అలాగే, కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా డయాబెటిస్ ఉంటే కాస్త జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. ఎందుకంటే, ఒక్కోసారి తల్లి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిల్లోని హెచ్చుతగ్గుల వల్ల ఉమ్మనీరు ఎక్కువై నెలలు నిండకుండానే డెలివరీ అయ్యే అవకాశం ఉందని తెలియజేస్తున్నారు.

అంతేకాదు, ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందట. భవిష్యత్తులో తల్లీబిడ్డలకు మధుమేహం వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో నెలల నిండే కొద్ది తీపి పదార్థాలు తగ్గించి పోషకాహారం తీసుకోవాలని తెలియజేస్తున్నారు. అలాగే, బ్రౌన్ షుగర్, రెడీ టూ యూజ్ షుగర్ సిరప్, బెల్లం వంటివి కూడా ఈ సమయంలో తీసుకోకపోవడమే మంచిదని చెబుతున్నారు. అప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని వివరిస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# రిటైర్ అయిన రహానేకు బీసీసీఐ నుంచి ప్రతి నెలా ఎంత పెన్షన్, బెనిఫిట్స్ తెలిస్తే షాకే

భారత టెస్ట్ జట్టు మాజీ వైస్ కెప్టెన్, స్టార్ బ్యాటర్ అజింక్య రహానే ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి సంన్యాసం తీసుకుంటున్నట్లు ప్రకటించాడు. ఒక ప్రత్యేక వీడియోను షేర్ చేస్తూ క్రీడాకారుడిగా తన మైదాన ప్రయాణాన్ని ముగిస్తున్నానని వెల్లడించాడు. అయితే క్రికెట్‌తో తన అనుబంధం ఇక్కడితో ముగిసిపోలేదని, తన సుదీర్ఘ అనుభవాన్ని, నేర్చుకున్న పాఠాలను యువ ఆటగాళ్లకు నేర్పిస్తూ క్రికెట్ రంగానికి సేవ చేస్తానని ఆయన పేర్కొన్నాడు. రిటైర్మెంట్ పొందిన ఆటగాళ్ల కోసం బీసీసీఐ నిర్వహిస్తున్నస్పెషల్ వెల్ఫేర్ స్కీమ్‌లో రహానే అత్యున్నత హైయెస్ట్ కేటగిరీ కిందకు వస్తాడు. ఆటగాళ్లకు పెన్షన్ నిధులు బీసీసీఐకి ఎక్కడి నుంచి వస్తాయి?క్రికెటర్లకు ఇచ్చే పెన్షన్ల కోసం బీసీసీఐ వద్ద ఒక ప్రత్యేక సంక్షేమ వ్యవస్థ ఉంది. ప్లాటినం జూబ్లీ కార్పస్ ఫండ్, ప్రత్యేక వెల్ఫేర్ ఫండ్ ద్వారా బీసీసీఐ ఈ నిధులను సేకరిస్తుంది. ముఖ్యంగా ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్‌లు, టికెట్ల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఈ ఫండ్‌కు కేటాయిస్తారు. రిటైర్ అయిన మాజీ ఆటగాళ్ల ఆర్థిక పరిస్థితి బాగుండాలని, వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలనే ఉద్దేశంతో బీసీసీఐ ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.రహానేకు ప్రతినెలా ఎంత పెన్షన్ వస్తుంది?బీసీసీఐ ప్రస్తుత పాలసీ ప్రకారం.. భారత్ తరఫున 25 లేదా అంతకంటే ఎక్కువ టెస్టు మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్లకు నెలకు రూ. 70,000 చొప్పున జీవితకాల పెన్షన్ లభిస్తుంది. రహానే తన కెరీర్‌లో ఏకంగా 85 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. దీనితో పాటు 90 వన్డేలు, 20 టీ20 మ్యాచ్‌లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అందువల్ల ఆయనకు ప్రతి నెలా రూ. 70,000 పెన్షన్ ఖాతాలో జమ అవుతుంది. కాగా రహానే




ముంబై రంజీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నందున ముంబై క్రికెట్ అసోసియేషన్ నుంచి కూడా పెన్షన్ పొందే అర్హత ఉంది. కానీ నిబంధనల ప్రకారం బీసీసీఐ లేదా స్టేట్ అసోసియేషన్ రెండింటిలో ఏదో ఒకదాని నుంచే పెన్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. రహానే బీసీసీఐ పెన్షన్‌నే ఎంచుకునే అవకాశం ఉంది.పెన్షన్‌పై ఉన్న ముఖ్యమైన నిబంధన ఏమిటి?రహానేకు లభించే ఈ జీవితకాల పెన్షన్‌పై ఒక కీలకమైన షరతు ఉంది. ఒకవేళ రహానే భవిష్యత్తులో బీసీసీఐలో లేదా జాతీయ జట్టులో జీతం లభించే ఏదైనా అధికారిక పదవిని (ఉదాహరణకు కోచ్, సెలెక్టర్ వంటివి) చేపడితే, ఆయనకు వచ్చే నెలవారీ పెన్షన్ నిలిపివేస్తారు. మళ్లీ ఆ పదవి నుంచి తప్పుకున్న వెంటనే పెన్షన్ పునరుద్ధరిస్తారు. రహానే తన రిటైర్మెంట్ పోస్ట్‌లో భవిష్యత్తులో కోచింగ్ వైపు వెళ్లే ఆలోచన ఉందనే

# అన్‌క్లెయిమ్ డబ్బును వడ్డీతో ఎలా పొందాలో తెలుసా?



షనల్ పెన్షన్ సిస్టమ్ (ఛీూాఎర్‌వఎ)లో పెట్టుబడి పెట్టిన లక్షలాది మంది ఖాతాదారులకు ఒక ముఖ్యమైన సూచన వెలువడింది. గతంలో చేసిన కానీ ఖాతాలో జమ కాని కాంట్రిబ్యూషన్లు ఉన్నా, అవి శాశ్వతంగా కోల్పోయినట్లుకాదని నిపుణులు చెబుతున్నారు. అర్హులైన వారు నిర్దిష్ట ప్రక్రియ ద్వారా వాటిని తిరిగి పొందే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ 'సబ్‌స్క్రైబర్స్ పెన్షన్ కాంట్రిబ్యూషన్ ప్రొటెక్షన్ అకౌంట్' () అనే ప్రత్యేక భద్రతా ఖాతాను నిర్వహిస్తోంది. ఇందులో సబ్‌స్క్రైబర్ చెల్లించినప్పటికీ (పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్)కు జమ కాని నిధులు నిల్వ ఉంటాయి. సృష్టించకపోవడం, సిస్టమ్ లోపాలు లేదా మధ్యవర్తుల సమస్యలు వంటి కారణాల వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది.సాధారణంగా క్లెయిమ్ చేయని నిధులు 7 సంవత్సరాల తర్వాత కు బదిలీ అవుతాయి. అయితే కొన్ని సందర్భాల్లో మధ్యవర్తి అంతరాయం వల్ల ముందుగానే కూడా బదిలీ కావచ్చు. ముఖ్యంగా లేదా అగ్రిగేటర్ ద్వారా చెల్లించిన మొత్తాలు ఖాతాలో కనిపించకపోతే, సబ్‌స్క్రైబర్లు క్లెయిమ్‌కు అర్హులవుతారు. క్లెయిమ్ ప్రక్రియలో భాగంగా, నిర్దేశిత ఫారం మరియు చెల్లింపు రుజువులను సమర్పించాలి. ఈ క్లెయిమ్‌నుకి నేరుగా లేదా సంబంధిత మధ్యవర్తి ద్వారా దాఖలు చేయవచ్చు. లోకి బదిలీ అయిన తేదీ నుంచి 25 సంవత్సరాల వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుంది. ధృవీకరణ అనంతరం, అసలు మొత్తం మాత్రమే కాకుండా వర్తించే వడ్డీతో కూడిన మొత్తం నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది.

# కేవలం రూ.50 వేలు ఖర్చు పెడితే చాలు నెలకు రూ.60 వేల సంపాదన.



వ్యాపారం అంటే లక్షలు, కోట్లతో కూడుకున్న పని అని చాలామంది పొరపాటు పడుతుంటారు. మీరు బిజినెస్ స్టార్ట్ చేయాలంటే లక్షలు, కోట్లు అవసరం లేదు. తక్కువ పెట్టుబడితో మొదలుపెట్టగలిగే వ్యాపారాలు చాలానే ఉన్నాయి. మీ దగ్గర రూ.50 వేలు ఉన్నా మంచి వ్యాపారం ప్రారంభించి అధిక ఆదాయం పొందవచ్చు. సరైన ప్లానింగ్ తెలివి, హార్డ్ వర్క్ చేసే తత్వం ఉంటే బాగా డబ్బులు సంపాదించవచ్చు. బిజినెస్ స్టార్ట్ చేసిన తక్కువ సమయంలోనే డబ్బులు మీ చేతిలోకి వస్తాయి. రూ.50 వేలలో మొదలుపెట్టగలిగే ఐదు బెస్ట్ బిజినెస్‌ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

హోమ్ ఫుడ్ బిజినెస్

ఫుడ్ బిజినెస్ చేయాలంటే రూమ్ అవసరం లేదు. కేవలం మీ వంటిట్లోనే ఆహార పదార్థాలు వండి విక్రయించవచ్చు. ఆఫీసులకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులకు మీరు విక్రయించి డబ్బులు సంపాదించవచ్చు. రోజుకు మీరు 30 నుంచి 50 మందికి అందించినా నెలకు రూ.60 వేల వరకు సంపాదించవచ్చు. ఖర్చులు పోను మీకు రూ.30 వేల వరకు మిగులుతాయి. అయితే కిరాణా సరుకులకు రూ.15 వేలు, ప్యాకింగ్ మెటీరియల్స్‌కు రూ.10 వేలు, డెలివరీ రూ.15 వేలు ఖర్చు అవుతుంది. ఇక వంట పాత్రలకు రూ.10 వేలు అవుతుంది. రూ.50 వేల ఖర్చుతో మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేయవచ్చు.

ఇక మొబైల్ యాక్సెసరీస్ విక్రయం

మొబైల్ ఛార్జర్లు, ఇయర్ ఫోన్లు, పవర్ బ్యాంక్, టెంపర్డ్ గ్లాస్ వంటివి విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చు. ఎక్కువగా విక్రయాలు జరిగితే నెలకు రూ.25 నుంచి రూ.40 వేల వరకు మీరు సంపాదించవచ్చు. స్టాక్ ఖర్చు రూ.35 వేలు, షెల్ఫ్ రూ.10 వేలు, ప్రచారానికి రూ.5 వేలు ఖర్చు అవుతుంది.

ప్రింటింగ్, జిరాక్స్

జిరాక్స్, లామినేషన్, కలర్ ప్రింట్, స్పైరల్ బైండింగ్ వంటి వాటి ద్వారా మీరు డబ్బులు సంపాదించవచ్చు. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసుల దగ్గర మీరు ఈ వ్యాపారం స్టార్ట్ చేస్తే డబ్బులు ఎక్కువగా వస్తాయి. నెలకు రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు సంపాదించవచ్చు. ప్రింటర్‌కు రూ.20 వేలు, కంప్యూటర్ రూ.20 వేలు, పేపర్, ఇంక్ రూ.10 వేలు ఖర్చు అవుతుంది.

నేచురల్ ప్రొడక్ట్స్ అమ్మకం

రాగి పిండి, కారం పొడి, సజ్జ పిండి, పసుపు, ఆర్గానిక్ బెల్లం, కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ వంటి వాటివి విక్రయించే ఆదాయ పొందవచ్చు.

# కోహ్లీ, అభిషేక్ తర్వాత ఈషాన్..

భారత స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ ఈషాన్ కిషన్ ఇటీవల ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 900 రేటింగ్ పాయింట్ల మార్కును దాటి సంచలనం సృష్టించాడు. ప్రస్తుతం ఆయన 916 రేటింగ్ పాయింట్లతో టీ20 ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానంలో కొనసాగుతున్నాడు. జింబాబ్వే పర్యటనలో అద్భుతమైన ఫామ్‌ను కనబరిచి ఆ సిరీస్‌లో రెండవ అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలవడమే అతని రేటింగ్ ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణం. ఈ ఘనతతో ఐసీసీ ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన టాప్-5 భారత బ్యాటర్ల జాబితాలో ఈషాన్ కిషన్ తన పేరును లిఖించుకున్నాడు.

అగ్రస్థానంలో నిలిచిన కింగ్ కోహ్లీ

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయన తన కెరీర్ అత్యుత్తమంగా టెస్టుల్లో 937 రేటింగ్ పాయింట్లను సాధించాడు. మూడు ఫార్మాట్లలోనూ (టెస్టులు, వన్డేలు, టీ20లు) 900 కంటే ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించిన ఏకైక భారతీయ ఆటగాడిగా విరాట్ చరిత్ర సృష్టించాడు. వన్డేలలో 911 పాయింట్లు, టీ20లలో 909 పాయింట్ల వరకు ఆయన చేరుకున్నాడు. ప్రస్తుతం టెస్టులు, టీ20లకు గుడ్ బై చెప్పిన విరాట్ కోహ్లీ, కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతూ 2027 ప్రపంచ కప్ సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు.

గవాస్కర్?ను దాటేసిన అభిషేక్ శర్మ

ఈ జాబితాలో భారత యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్‌ను దాటేసి రెండవ స్థానంలో నిలిచాడు. గవాస్కర్ తన టెస్టు కెరీర్‌లో అత్యుత్తమంగా 916 రేటింగ్ పాయింట్లు సాధించగా, అభిషేక్ శర్మ టీ20లలో ఏకంగా 931 రేటింగ్ పాయింట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కొంతకాలం పాటు టీ20 నంబర్-1 బ్యాటర్‌గా రాజ్యమేలిన అభిషేక్ శర్మ, జింబాబ్వే పర్యటనలో కాస్త తడబడటంతో ప్రస్తుతం రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.




# పాండ్యా బ్రదర్స్ మళ్లీ కలిసిపోయారా

భారత క్రికెట్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన అన్నదమ్ముల జోడీలలో హార్దిక్ పాండ్యా, కృణాల్ పాండ్యా ముందుంటారు. మైదానంలోనైనా, బయటనైనా వీరు ఎప్పుడు కలిసి కనిపించినా అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంటుంది. అయితే గత కొన్ని నెలలుగా వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని, అసలు మాట్లాడుకోవడం లేదంటూ రకరకాల రూమర్లు ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్‌లో కలిసి నవ్వుతూ మాట్లాడుకుంటున్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీంతో అన్నదమ్ములిద్దరూ తమ విభేదాలను మరచి మళ్లీ కలిసిపోయని ఫ్యాన్స్ భావించారు.వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం ఇదేఅయితే ఈ వైరల్ వీడియో వెనుకున్న అసలు నిజం వేరే ఉంది. నెట్టింట చక్కర్లు కొడుతున్న ఆ క్లిప్ ఇటీవల తీసింది కాదని, అది చాలా పాత వీడియో అని తేలింది. ఎవరో అభిమాని పాత వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది కాస్తా ఇటీవల జరిగిందేమోనని నెటిజన్లు భ్రమపడ్డారు. కాబట్టి హార్దిక్, కృణాల్ మళ్లీ కలిసిపోయారని




చెప్పడానికి ఈ వీడియో ఎలాంటి ఆధారం కాదు. వీరిద్దరి ప్రస్తుత సంబంధాల గురించి స్పష్టమైన సమాచారం ఏదీ అందుబాటులో లేదు.అసలు హార్దిక్ -- కృణాల్ మధ్య ఏం జరిగింది?కొద్ది నెలల క్రితం భారత జట్టు టి20 ప్రపంచకప్ గెలిచిన సమయంలో కృణాల్ పాండ్యా తన సోదరుడైన హార్దిక్‌కు కనీసం శుభాకాంక్షలు కూడా చెప్పకపోవడంతో వీరి మధ్య విభేదాలు ఉన్నాయనే వార్తలు బలంగా వినిపించడం మొదలైంది. హార్దిక్ పాండ్యా, నటాషా స్టాన్‌కోవిచ్ విడాకుల విషయంలో కుటుంబంలో వచ్చిన విభేదాలే దీనికి కారణమని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. మరికొన్ని నివేదికల ప్రకారం.. హార్దిక్ తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టడం వల్లే అందరికీ కొద్దిగా దూరంగా ఉంటున్నాడని తెలుస్తోంది.

# ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తే నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!

మీరు తరచుగా ఫ్లిప్‌కార్ట్‌లో షాపింగ్ చేస్తుంటే, మీకోసం ఒక శుభవార్త ఉంది. ఆ కంపెనీ నెట్‌ఫ్లిక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీని కింద ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులు ప్రతి నెలా ఒక ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు. దీని కోసం ఒక క్యాలెండర్ నెలలో రూ.299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ ఆఫర్ ఆగస్టు 1 నుండి ప్రారంభమవుతుంది. షాపింగ్‌తో పాటు వినియోగదారులకు అదనపు రివార్డులను అందించడమే దీని ఉద్దేశ్యం. ఈ ఆఫర్ కింద, వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో షాపింగ్ చేయడం ద్వారా తమ అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయవచ్చు. వినియోగదారుడు రూ.299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగవ అర్హత గల ఆర్డర్‌ను పూర్తి చేసిన వెంటనే, వారు ఎటువంటి అదనపు చెల్లింపు లేకుండా ఫ్లిప్‌కార్ట్ యాప్ ద్వారా 30 రోజుల పాటు నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందుతారు.

అంటే, నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను అన్‌లాక్ చేయడానికి ఒక సభ్యుడు నెలకు కనీసం రూ. 1,196 కొనుగోలు చేయాల్సి ఉంటుంది.



అయితే ప్రతి ఆర్డర్ విలువ కనీసం రూ. 299 ఉండాలనేది షరతు. ఇది నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్‌ను విడిగా కొనుగోలు చేయడం కాదు, నిర్దేశించిన కొనుగోలు లక్ష్యాన్ని చేరుకున్న తర్వాత మాత్రమే ఈ ప్రయోజనం లభిస్తుంది.ప్రతి నెలా లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ సౌకర్యం కేవలం ఒక్కసారి మాత్రమే అందుబాటులో ఉండదు. వినియోగదారుడు వచ్చే నెలలో ఉచిత నెట్‌ఫ్లిక్స్ మొబైల్ ప్లాన్‌ను పొందాలనుకుంటే, వారు అదే నెలలో మళ్లీ రూ. 299 లేదా అంతకంటే ఎక్కువ విలువ గల నాలుగు అర్హత గల ఆర్డర్‌లను పూర్తి చేయాల్సి ఉంటుంది. అంటే ఈ రివార్డును ప్రతి నెలా మళ్లీ సంపాదించుకోవాల్సి ఉంటుంది.

## ఒకే ఒక్క సినిమా.. 30 లిప్ లాక్స్.

కొన్ని సినిమాలతోనే చాలా మంది హీరోయిన్ ఇండియా వైడ్ గా క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాన్ ఇండియా స్టార్స్ గా మారిన హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. ఈ వయ్యారి భామ కూడా అదే కోవకు చెందింది. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ సోనాల్ చౌహాన్. చేసింది తక్కువ సినిమాలే అయినా సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఈమెకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది.1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ 'ఆప్కా సురూర్'లోని 'సంఝో నా' సాంగ్‌తో పాపులర్ అయ్యింది.అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది.1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ ' ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ క్రేజ్‌తో 2008లో ఇమ్రాన్ హాష్మీ సరసన జన్నత్ సినిమాతో బాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా, సోనాల్‌ను ఓవర్ నైట్ స్టార్ డమ్ తో పాటు కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. అయితే ఆతర్వాత అవకాశాలు అందుకోవడం లోనే సోనాల్ వెనకబడింది. ఈ క్రమంలోనే 2013లో ఆమె నీల్ నితిన్ ముఖేష్‌తో కలిసి '3+ -- ఎ కిల్లర్ కనెక్షన్' అనే హర్రర్ థ్రిల్లర్ చిత్రంలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది.



సోనాల్ చౌహాన్

## నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు..?



దక్షిణాది సినీప్రియులకు అత్యంత ఇష్టమైన హీరోయిన్లలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా సైలెంట్ అయిన ఈ కేరళ కుట్టి.. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో, అటు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. తాజాగా తన కొత్త సినిమా ప్రెస్ మీట్ లో పాల్గొంది.

అనుపమ పరమేశ్వరన్.. తెలుగులో వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్. కొన్నాళ్లుగా సైలెంట్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు తిరిగి అటు సోషల్ మీడియా, ఇటు సినిమాల్లో యాక్టివ్ అయ్యింది. తాజాగా ఆమె నటిస్తున్న లేటేస్ట్ మూవీ క్రేజీ కళ్యాణం. ఇందులో తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, వీగే నరేశ్, కిరిటీ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యారో సినిమాస్ బ్యానర్ పై బూసం జగన్మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి భద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ 1న హైదరాబాద్ లో ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ జరగ్గా.. డైరెక్టర్ నందినీ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమకు వరుస ప్రశ్నలు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఇటీవల ఆమె చేసిన ఇన్ స్టా పోస్ట్ పై ప్రశ్నించగా తనదైన స్టైల్లో రియాక్ట్ అయ్యింది.మీడియా ఇంటరాక్షన్ సందర్భంగా, రిపోర్టర్ అనుపమను ఆమె గతంలో ప్రైవేట్‌గా ఉండేవారని, అయితే గడిచిన కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా విషయాలను బయటపెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఆమె అభిమానులతో రీల్స్ ద్వారా కనెక్ట్ అయ్యేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని రిపోర్టర్ పేర్కొన్నారు.ఇందుకు అనుపమ స్పందిస్తూ.. "అది నా సోషల్ మీడియా. నేను ఏమి పోస్ట్ చేయాలో నేను నిర్ణయించుకుంటాను," అని అన్నారు. తాను దేనినీ బయటపెట్టలేదని, కేవలం ఒక మహిళ పరివర్తన గురించి మాట్లాడుతున్నానని, అలా చేసినందుకు గర్వపడుతున్నానని ఆమె తెలిపారు. రిపోర్టర్ అది అవతలి వారిని నిందించడం కాదా అని అడగగా, అనుపమ, "నా గురించి మీకు ఏమి తెలుసా? నా జీవితం గురించి మీకు ఏమి తెలుసు?" అని ఎదురు ప్రశ్నించారు. ఎవరికీ తెలియదని రిపోర్టర్ ఒప్పుకోవడంతో, అనుపమ "సో, సో పర్వాలేదు. అది మా ఇన్‌స్టాగ్రామ్. మాకు నచ్చినది మేము పోస్ట్ చేస్తాము. అంతే," అని ముగించారు. ప్రస్తుతం అనుపమ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.




## మొన్న కామాఖ్య.. నేడు చైనా పీస్.

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాధ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు. నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, తులసి, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారుటెక్నికల్ టీం:రచన, దర్శకత్వం: అక్కి విశ్వనాధ రెడ్డిబ్యానర్: మూన్ లైట్ డ్రీమ్స్‌డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ రగుతుసంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్‌పీఆర్వో: తేజస్వీ సజ్జా

## ఎల్లమ్మా తల్లీ.. దీవించమ్మా!
### బోనమెత్తిన టాలీవుడ్ హీరోయిన్..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. తరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల మధ్య భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది.హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పాటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లి బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పాటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లి బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

## ఇప్పుడు ఉన్న హీరోలలో అతడు చాలా స్పెషల్.



తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలుగా హీరోగా, సహాయ నటుడిగా రాణిస్తున్నారు శ్రీకాంత్. ఇప్పటికీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన ప్రస్తుత కెరీర్ దశను ఒక "బోనస్" గా తెలిపారు. "సెకండ్ ఇన్నింగ్స్" లో తాను టెన్షన్లు లేకుండా పనిచేయడాన్ని ఆస్వాదిస్తున్నానని, డబ్బు కంటే ఇదే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదివరకు హీరోగా ఉన్నదానికంటే ఇప్పుడు మరింత సంతృప్తిగా ఉన్నానని వెల్లడించారు. తన కుమారుడు రోషన్ కెరీర్ ను పర్యవేక్షిస్తూనే, తాను కూడా విభిన్నమైన కథాంశాలతో హీరోగా సినిమాలు చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ చరణ్ లోనూ ఉన్నాయని అన్నారు. చరణ్ చాలా మెచ్యూర్డ్, ఇంటెలిజెంట్ వ్యక్తి అని, డిగ్నిఫైడ్ గా ఉంటాడని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ వంటి భారీ విజయం సాధించి, అంతర్జాతీయ స్టార్ గా ఎదిగినా కూడా చరణ్ లో ఎలాంటి గర్వం లేదని, సెట్ లో చాలా సింపుల్ గా ఉంటాడని శ్రీకాంత్ వివరించారు. చిరంజీవి మాదిరిగానే చరణ్ కూడా అందరినీ దగ్గరకు తీసుకుని మాట్లాడుతూ, అన్నయ్య అని పిలుస్తూ ఎంతో గౌరవం ఇస్తాడని తెలిపారు. చరణ్ లోని డీసెంట్ స్వభావం, హుందాతనం తనకు బాగా నచ్చుతాయని చెప్పారు. వయసులో చిన్నవాడైనప్పటికీ, చాలా పరిణతి చెందిన వ్యక్తి అని అన్నారు.

## తెలుగులో ఆ హీరో ఫుల్ హార్డ్ వర్కర్.. కామెడీ టైమింగ్ మాత్రం వేరే లెవల్.



సౌత్ ఇండస్ట్రీలో నటుడిగా, దర్శకుడిగా, కొరియోగ్రాఫర్ గా తనదైన ముద్రవేశారు ప్రభుదేవ. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో కీలకపాత్రలు పోషించారు. అలాగే అద్భుతమైన పాటలకు కొరియోగ్రఫీ అందించారు. అంతేకాకుండా సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించి దర్శకుడిగానూ సక్సెస్ అయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తనకు తెలుగులో ఇష్టమైన హీరో గురించి.. అలాగే ఆయన యాక్టింగ్, హార్డ్ వర్కింగ్, కామెడీ టైమింగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకు మెగాస్టార్ చిరంజీవి అంటే చాలా ఇష్టమని.. ఆయన కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్ అని అన్నారు. ఆ రోజుల్లో చిరంజీవి డ్యాన్సర్లలో అగ్రస్థానంలో ఉన్నారని.. ఆయన అలుపెరుగని కృషిని మరోసారి గుర్తు చేసుకున్నారు.ప్రభుదేవా మాట్లాడుతూ, "చిరంజీవి సార్ నిజంగానే కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్. ఆయనకు అలుపే లేదు," అని ప్రభుదేవా అన్నారు. తనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ, "సాయంత్రం రిహార్సల్స్‌కి పిలిచి ఆయన డ్యాన్స్ చేస్తూ ఉండేవారు. నేను అలా కూర్చుని చూసేవాడిని. ఆయన ఇంట్లో దోశలు భయంకర ఫేమస్. ఆ దోశలు నన్ను తినపెట్టి, ఆయన మళ్ళీ డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తూ ఉండేవారు. చిరంజీవి సార్ అంతటి అంకితభావంతో పనిచేసేవారు" అని వివరించారు. చిరంజీవికి స్టార్‌డమ్

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com